



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

5-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 186, పేజీలు : 12 వెల : 6.50


## జ్ఞానవాపి మసీదు సర్వేకు సుప్రీంకోర్టు ఆదేశం

9లో

## సుప్రీం స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?



# రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

## పరువు నష్టం కేసులో ట్రయల్‌కోర్టు విధించిన శిక్షపై స్టే

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** 'మోడీ ఇంటి పేరు' కేసులో శిక్ష పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో గరిష్టశిక్ష విధించేందుకు ట్రయల్ జడ్జి ఎటువంటి కారణం చెప్పలేదు. ఈ క్రమంలో దోషిగా నిర్ధారించే తీర్పును నిలిపివేయాలి. ఈ తరహా వ్యాఖ్యలు మంచివి కావన్న విషయంలో సందేహమే లేదు. ప్రజాజీవి తంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అందరూ ఆశిస్తారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో తాను నిర్దోషినని, తనకువిధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలని రాహుల్ గాంధీ ≫2

# టిడిపి, వైఎస్సార్సీ బాహాబాహీ



శుక్రవారం చిత్తూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ధ్వంసమైన వాహనం

### చిత్తూరు జిల్లాలో బాబుపర్యటన ఉద్రిక్తం

### దాడుల్లో గాయపడిన 16మంది పోలీసులు

### పలు పోలీసు వాహనాలు ధ్వంసం

**చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శుక్రవారం జరిగిన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం 4గంటలకు పూతలపట్టు చేరుకొని అక్కడ బహిరంగసభలో పాల్గొనాల్సి వుంది. అయితే శుక్రవారం ఉదయం నుండి ప్రతినక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటనలో అటుఅధికార వైకాపా, ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం కార్యకర్తల మధ్య వాగ్వివాదాలు, నిరసన ప్రదర్శనలు చోటు చేసుకున్నాయి. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి నియోజకవర్గం నుండి పుంగనూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన తరువాత ప్రతిపక్ష నేతను వైకాపా నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడం ప్రారంభించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి రాయలసీమకు ఎలాంటి ప్రాజెక్టులు కట్టకుండా ఇప్పుడు వచ్చి ప్రాజెక్టులను పరిశీలించడం ఏమిటని ≫2

## చంద్రబాబు,లోకేష్‌లకు భద్రత కల్పించండి

### ఎపికి కేంద్ర హోంశాఖ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు మాజీమంత్రి లోకేష్‌లకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి,డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిలకు కేంద్రహోంశాఖ లేఖను రాసినట్లు సమాచారం.రాష్ట్రంలో జెడ్‌ప్లస్ భద్రత ఉన్నప్పటికి చంద్రబాబు కాన్వాయ్‌పై దాడులు జరుగుతున్నాయని టీడీపీ ఎంపీ రవీంద్రకుమార్ కనకమేడల కేంద్రహోంశాఖకు ఫిర్యాదు చేసారు. చంద్రబాబు ఏప్రాంతానికి పర్యటనకు వెళ్ళినా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నా ≫2

## సహకార వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు

### ఆప్కాబ్ వజ్రోత్సవాలు ప్రారంభించిన సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు మరింత ప్రయోజనాన్ని కల్పించే దిశలో సహకార వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్ర సహకార రంగ చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేడు ఆప్కాబ్ షష్టి పూర్తి జరుపుకుంటోందన్నారు.60ఏళ్ళ ప్రయాణంలో ఆప్కాబ్ రైతులకు అండగా నిలబడిందన్నారు.భారత రైతు అప్పుల్లోనే పుడతాడు,అప్పుల్లోనే బతుకుతాడన్నారు.అప్పుల్లోనే చనిపోతాడనే ఒక నానుడి ఉండేదన్నారు.విత్తనం నుంచి పంట కోత వరకు అన్నింటిలోన రైతులకు పెట్టు బడి అవసరమన్నారు.ఆ నానుడిని ఆప్కాబ్ చేరిపేసిందన్నారు. అప్పుడు విప్లవంలా ఒక మార్పు జరిగిందన్నారు.అదేమి ≫2







# టిడిపి, వైఎస్సార్సీ బాహాబాహీ



శుక్రవారం అంగళ్ళులో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



గాయపడిన పోలీసు

≫ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడును వైకాపా నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల అడ్డుకొన్నారు. ఈ క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలను పోలీసులు పలుచోట్ల అడ్డుకొని ప్రతిపక్షనేత పర్యటన సాఫీగా జరిగేలా ప్రయత్నించారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల ఇటు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అటు ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బాహిబాహీకి దిగడంతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో పోలీసులు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టడానికి చేసిన ప్రయత్నాలు వికటించాయి. పార్టీల కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వడం, దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఉద్రిక్తత పరిస్థితుల్లో చిత్తూరు దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రాజేంద్రప్రసాద్, చిత్తూరు క్రైం పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, పాలసముద్రం ఎస్ఐ ప్రసాద్‌లతో పాటు 14మంది పోలీసులు గాయపడ్డారు. అలాగే పార్టీల కార్యకర్తలు పోలీసుల వాహనాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులకు చెందిన రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు పర్యటనలో గాయపడ్డ పోలీసులను చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి గాయపడ్డ పోలీసులను పరామర్శించారు.

## కుప్పంకు చేరిన ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత ఆరోగ్యరథం

**కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కుప్పం నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలను మొబైల్ హెల్త్ క్లినిక్ ద్వారా అందించేలా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో వివిధ వైద్యసౌకర్యాలతో కూడిన ఎన్టీఆర్ ఉచిత ఆరోగ్య రథంను సిద్ధం చేయించారు. ఈ ఆరోగ్య రథం కుప్పంకు చేరుకుంది. ఈ వారంలోనే ఈ మొబైల్ హెల్త్ క్లినిక్ వ్యాన్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించనున్నారు.

## రణరంగంగా మారిన 'అంగళ్ళు'

### చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ళదాడి

### దాడిలో గాయపడ్డ ఇరుపార్టీల కార్యకర్తలు, పోలీసులు

**కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళుకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు వైకాపా కార్యకర్తలు అంగళ్ళు బస్టాండుకు చేరుకొన్నారు. అక్కడ చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి గోబ్యాక్, గోబ్యాక్ అంటూ రాస్తారోకో చేశారు. చంద్రబా బునాయుడు వచ్చేంతవరకు వైకాపా కార్యకర్తలు అక్కడే నినాదాలు చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు కాన్వాయ్ వస్తుం డడంతో టిడిపి కార్యకర్తలు అంగళ్ళు బస్టాండుకు చేరుకోవడంతో పరస్పరం నినాదాలు చేసుకొన్నారు. ఇరుపార్టీల కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడడంతో దీంతో ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. పోలీసులకు సాధ్యం కాలేదు వైకాపా టిడిపి కార్యకర్తలు రాళ్ళు, చెప్పులు, కర్రలతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా గాయపడ్డారు. చంద్రబాబునాయుడు రాకతో టిడిపి కార్యకర్తలు మూకుమ్మడిగా రెచ్చిపోయి వైకాపా కార్యకర్తలపై ప్రతిదాడికి పాల్పడడంతో వారిని చెదరగొట్టేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై విసిరారు. పోలీసుల తీరును చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖరెడ్డి, లోకనాథ్, అర్జున్‌రెడ్డి, కన్నెమడుగు ఎంపిటిసి మహేష్‌లతో పాటు పదిమంది గాయపడ్డారు. అదే విధంగా టిడిపికి చెందిన నరసింహులు, లక్ష్మన్న, రామాంజులు, ఆదంవలి, మరో నలుగురు గాయపడినట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రచారరథం, మరో కార్యకర్తకు చెందిన కారు, మరో ఇద్దరి కార్ల అద్దాలను ధ్వంసం చేశారు.గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసులు కూడా స్వల్పగాయాలు అయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగళ్ళులో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు ఘర్షణ పడడంతో స్థానికులు భయాందోళనలు చెందారు. వైసిపి నాయకులు చంద్రబాబు కాన్వాయ్ వెంట వచ్చిన కార్లను అడ్డుకొని రాస్తారోకో చేశారు. టిడిపి అల్లరిమూకలు దాడిచేయడంతో గాయాలు అయ్యాయని కేసులు బనాయించాలని చంద్రబాబు డౌన్, డౌన్ సీమద్రోహి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో కడప, అనంతపురం, మదనపల్లె మార్గాల్లో వాహనాలు బారులుతీరి ఆగిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా అంగళ్ళుకు చంద్రబాబునాయుడు విచ్చేయడంతో కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రసంగించాలంటూ పట్టుపడడంతో చంద్రబాబు మాట్లాడుతూ తాను ప్రాజెక్టుల సందర్శనకు వెలుతుంటే మార్గమధ్యంలో వైకాపా అల్లరిమూకలు అడ్డగించడం తగదన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే వైకాపా కార్యకర్తలు రాళ్ళదాడి చేశారని వారిపై మండిపడ్డారు. పోలీస్ యూనిఫామ్ తీసివేసి వైకాపా కండువాలు కప్పుకోవాలంటూ వారిపై విరుచు కుపడ్డారు.

వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాలకు చమరగీతం పాడుతామంటూ ఆవేశంగా వారిపై మాట్లాడారు. వైకాపా దౌర్జన్య, రాక్షస పాలనకు ప్రజలే త్వరలో తగిన బుద్ది చెబుతారన్నారు. కార్యకర్తలను కాపాడుకొంటానని బరోసా ఇచ్చారు. ఆయన వెంట పలమనేరు మాజీ ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, పులివర్తినాని, జి.శంకర్‌యాదవ్, దొమ్మలపాటి రమేష్, డిఆర్.తులసీప్రసాద్, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, గంటా నరహరి తదితరులు ఉన్నారు.

# భద్రత కల్పించండి

≫ రని ఆయన తన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు.ఆ సమయంలో పోలీసులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగాను దాడులను ప్రోత్సహిస్తున్నారని కనకమేడల తన లేఖలో కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకుని వెళ్ళారు.చంద్రబాబు, లోకేష్‌ల పర్యటన సందర్భంగా భద్రత కల్పించడంలో ప్రభుత్వం,పోలీసు విఫలమైనట్లు ఆరోపించారు.ఈ అంశంపై స్పందించిన కేంద్ర హోంశాఖ చంద్రబాబు,లోకేష్‌లకు కల్పిస్తున్న భద్రతపై నివేదిక కోరింది.గత ఏడాది నవంబరు 4న చంద్రబాబు ర్యాలీలో రాళ్ళదాడిపై నివేదికను కోరింది.

# నేటి సాయంత్రం అంతరిక్షంలో అద్భుతం

## జాబిలి కక్ష్యలోకి ప్రవేశించనున్న మన చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 4 ప్రభాతవార్త:** జాబిలిపై పరిశోధనలకు ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 శనివారం రాత్రి 7 గంటలకు అద్భుతాన్ని సృష్టించనుంది. జాబిలి కక్ష్యలో మన చంద్రయాన్-3 ప్రవేశించనుంది. ఇప్పటికే భూమి నుంచి చంద్రుని వైపు మూడింట రెండు వంతుల ప్రయాణం పూర్తి చేసుకున్న చంద్రయాన్ చంద్రకక్ష్యలో ప్రవేశించి ఐదుసార్లు చంద్రుని చుట్టనుంది. అనంతరం ఈ నెల 23న జాబిలిపై చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు సాఫ్ట్ ల్యాండింగ్ అవుతాయి. చంద్రుని దక్షిణ ధ్రువంపై మన పరికరాలు క్షేమంగా దిగితే ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించినట్లవుతుంది. బెంగళూరు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి చంద్రయాన్‌ని క్రమేణా నడిపిస్తున్నారు. ఇప్పటికి ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి విజయవంతంగా చంద్రయాన్-3 ప్రవేశించింది. జూలై 14న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఆగస్టు 1న ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చేరింది. ఇప్పుడులూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్ఓఐ) ఆగస్టు5నరాత్రి 7గంటలకు జరుగుతుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ సమయం కోసం ప్రపంచ శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:198 | DAY - KUIL SERIES Dr No:198 |
| 1st Prize Rs.100000/- 275184 | 1st Prize Rs.100000/- 154342 |
| 2nd Prize Rs.7000/- 67018 | 2nd Prize Rs.7000/- 29490 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15613 26538 33776 38636 42051 | 00552 01166 02118 08504 32566 |
| 52786 53161 79434 80311 82050 | 35000 41420 64814 67070 81341 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0092 0258 1196 3772 5856 6167 6563 | 1011 1252 3171 7509 7647 8507 8571 |
| 6693 7912 7987 | 8766 9273 9289 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0629 1571 3949 4723 5672 6404 7096 | 0948 1204 1331 1568 2351 3960 6656 |
| 7418 7800 9539 | 7901 8997 9290 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1840 3214 4098 5355 6758 8646 | 0133 1256 2518 4561 6369 7664 8963 |
| 0062 1868 3412 4194 5515 6983 8910 | 0239 1330 2750 4673 6489 7779 8973 |
| 0337 1951 3451 4198 5524 7058 8967 | 0281 1367 3363 4864 6637 7799 9012 |
| 0342 2015 3463 4278 5549 7135 9020 | 0295 1522 3382 4968 6687 8047 9349 |
| 0344 2026 3528 4295 5615 7213 9134 | 0355 1557 3394 4973 6855 8085 9355 |
| 0466 2222 3538 4412 5690 7367 9156 | 0683 1577 3611 5062 6893 8204 9881 |
| 0513 2301 3539 4436 6055 7399 9483 | 0771 1696 3681 5083 6956 8308 9931 |
| 0565 2467 3598 4649 6071 7810 9497 | 0868 2002 3937 5404 7074 8347 9981 |
| 0650 2501 3663 4771 6089 7860 9771 | 0882 2053 3958 5540 7100 8375 9989 |
| 0821 2695 3683 4836 6158 8010 9808 | 0934 2184 3961 5602 7507 8540 9991 |
| 0835 2752 3751 4908 6286 8068 | 0942 2216 3977 5662 7557 8629 |
| 0937 2897 3919 4946 6407 8407 | 1005 2346 4038 5702 7621 8705 |
| 0977 2902 3939 4952 6597 8428 | 1158 2399 4168 5900 7637 8848 |
| 1433 2942 3971 5106 6640 8595 | 1201 2486 4316 6255 7652 8928 |
| 1787 3037 4069 5266 6652 8602 | 1222 2501 4517 6284 7663 8956 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:198 | DAY - DEAR SERIES Dr No:198 |
| 1st Prize Rs.100000/- 432697 | 1st Prize Rs.100000/- 145615 |
| 2nd Prize Rs.7000/- 81597 | 2nd Prize Rs.7000/- 04057 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03733 07999 15257 18100 26571 | 03584 10323 10485 37517 46465 |
| 43361 50700 58475 88130 91072 | 46601 49779 58435 89417 92460 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0111 0117 0691 2698 3224 3672 6073 | 0706 0789 3414 3717 4067 5269 6027 |
| 8225 8459 9930 | 6342 8428 9488 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1891 3342 4168 4732 5590 5851 6455 | 2230 4250 5459 6266 6869 7907 7932 |
| 7022 8045 8928 | 8474 8719 8817 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1207 2655 4123 5834 7814 9119 | 0050 1228 2352 3962 5802 7256 9083 |
| 0135 1261 2691 4225 6154 8098 9218 | 0059 1344 2588 4017 5811 7553 9316 |
| 0206 1423 2742 4303 6285 8140 9248 | 0071 1357 2658 4020 6120 7715 9318 |
| 0505 1495 2981 4358 6385 8294 9259 | 0120 1389 2847 4255 6174 7724 9465 |
| 0517 1642 3114 4420 6502 8328 9302 | 0143 1412 3083 4304 6442 7763 9481 |
| 0574 1910 3120 4652 6557 8363 9308 | 0182 1542 3158 4536 6556 7992 9607 |
| 0589 2091 3220 4921 6614 8441 9491 | 0202 1664 3168 4587 6673 8019 9674 |
| 0622 2145 3401 5135 6628 8483 9566 | 0207 1753 3229 4595 6679 8210 9717 |
| 0728 2282 3611 5308 6868 8510 9656 | 0449 1770 3292 4669 6770 8353 9854 |
| 0901 2388 3625 5321 6877 8588 9935 | 0512 1817 3336 4976 6944 8562 9885 |
| 0915 2453 3696 5324 6952 8751 | 0623 1833 3409 5172 6957 8646 |
| 0934 2455 3717 5471 7237 8981 | 0749 1879 3549 5480 7020 8811 |
| 1051 2462 3874 5715 7339 9014 | 0881 2110 3570 5516 7031 8815 |
| 1052 2478 3919 5780 7773 9024 | 0899 2158 3826 5574 7141 8869 |
| 1082 2538 4121 5833 7780 9064 | 1114 2312 3829 5609 7231 8998 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:198 | DAY - VAIRAM SERIES Dr No:57 |
| 1st Prize Rs.100000/- 888587 | 1st Prize Rs.50000/- 929329 |
| 2nd Prize Rs.7000/- 89074 | 2nd Prize Rs.7000/- 35020 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09007 13135 21384 24260 25246 | 19831 20116 20824 34887 36008 |
| 43877 61892 76351 82991 96191 | 43774 65354 67478 92917 98892 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2090 2252 4905 5398 5488 6641 8353 | 1001 2410 2986 3409 3559 3950 4478 |
| 8400 8463 9707 | 6187 7746 9349 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0187 0523 0536 1711 2963 3495 6265 | 3387 3986 4009 4194 4914 6579 7001 |
| 8466 9087 9319 | 7262 8246 9129 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1503 2819 4439 6556 7980 9002 | 0102 1676 4060 5149 6651 8220 9464 |
| 0122 1563 2865 4655 6611 8073 9080 | 0230 1974 4097 5259 6704 8561 9509 |
| 0182 1709 2995 4661 6664 8293 9098 | 0325 2082 4175 5310 6768 8581 9630 |
| 0238 1717 3044 4736 6806 8305 9328 | 0436 2243 4295 5477 6961 8668 9679 |
| 0594 1758 3368 4774 6854 8324 9425 | 0440 2254 4342 5514 7045 8698 9741 |
| 0740 1874 3399 4775 6860 8375 9443 | 0469 2313 4353 5524 7184 8729 9747 |
| 0785 2019 3688 4999 6880 8421 9476 | 0583 2549 4361 5565 7266 8746 9777 |
| 0913 2367 3734 5110 7209 8526 9614 | 0597 2903 4585 5633 7267 8901 9783 |
| 1020 2384 3784 5606 7340 8564 9842 | 0657 3110 4771 5754 7495 8954 9886 |
| 1044 2475 3881 5616 7424 8596 9944 | 0823 3143 4777 5794 7585 8998 9970 |
| 1130 2500 3910 5690 7476 8709 | 1046 3146 4792 5890 7706 9021 |
| 1132 2503 4026 5716 7543 8786 | 1245 3164 4978 6005 7733 9083 |
| 1201 2647 4229 6111 7574 8846 | 1292 3717 5048 6051 7964 9179 |
| 1430 2656 4278 6175 7904 8975 | 1316 3806 5053 6211 8080 9198 |
| 1484 2691 4416 6376 7909 8982 | 1509 3946 5085 6595 8147 9220 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:198 | DAY - MANI SERIES Dr No:57 |
| 1st Prize Rs.50000/- 863208 | 1st Prize Rs.50000/- 831879 |
| 2nd Prize Rs.7000/- 51664 | 2nd Prize Rs.7000/- 39919 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00936 17355 25922 28376 36469 | 23070 39202 50914 62585 62638 |
| 43365 61701 84878 91127 93804 | 73535 74528 74982 78190 97553 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0075 0092 3326 3890 4316 4361 6012 | 0664 1498 2530 2571 5086 5971 6352 |
| 7021 8237 8713 | 8403 8461 8955 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0190 1145 1886 2640 5815 5903 7309 | 1250 3466 4439 4898 4909 5901 6322 |
| 7656 7800 8251 | 6935 7697 8279 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 1707 3227 4406 5430 7188 8862 | 0075 1769 3534 5437 6384 7558 8887 |
| 0173 1752 3232 4612 5433 7206 9089 | 0140 2199 3536 5450 6582 7877 9108 |
| 0213 1754 3467 4651 5522 7268 9132 | 0258 2237 3837 5578 6607 8220 9122 |
| 0244 1923 3524 4765 5542 7276 9472 | 0326 2331 3849 5579 6709 8322 9430 |
| 0252 2396 3550 5037 5666 7290 9520 | 0344 2606 3855 5598 6876 8372 9599 |
| 0254 2428 3640 5050 5687 7315 9643 | 0368 2610 4074 5618 6893 8384 9657 |
| 0274 2506 3667 5086 5839 7475 9698 | 0374 2767 4186 5688 7024 8432 9810 |
| 0911 2865 3680 5091 6031 7609 9714 | 0392 2792 4219 5806 7140 8469 9822 |
| 1192 2978 3806 5092 6037 7775 9839 | 0513 2821 4424 5813 7238 8506 9949 |
| 1232 3046 3828 5143 6118 7938 9937 | 0639 2874 4481 5831 7382 8508 9973 |
| 1397 3099 3906 5159 6450 8244 | 0737 2947 4626 5904 7426 8564 |
| 1446 3164 3955 5204 6480 8294 | 1362 3048 4864 6137 7429 8592 |
| 1623 3197 4090 5219 6705 8594 | 1432 3163 4902 6154 7455 8595 |
| 1652 3206 4146 5298 6721 8620 | 1449 3260 5205 6276 7498 8625 |
| 1698 3213 4161 5351 6862 8685 | 1620 3509 5224 6321 7516 8680 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:198 | DAY - VISHNU SERIES Dr No:198 |
| 1st Prize Rs.50000/- 227420 | 1st Prize Rs.50000/- 635210 |
| 2nd Prize Rs.7000/- 45983 | 2nd Prize Rs.7000/- 78522 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16880 29804 39999 48503 50593 | 17255 27256 29950 32049 33971 |
| 61120 61513 71263 75804 81303 | 35377 52514 58144 73080 82814 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0314 1620 3632 3878 4834 5848 8017 | 1208 2766 3813 6313 6327 6541 7167 |
| 8188 8405 8806 | 7707 8889 9641 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1676 1773 3183 3963 7221 8301 9585 | 0332 1964 2804 2897 4557 4582 4830 |
| 9704 9903 9939 | 5532 5991 6073 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1456 3252 4586 5937 7528 9103 | 0068 1039 2597 3926 5569 7396 9269 |
| 0047 1598 3310 4605 5944 7628 9188 | 0139 1140 2790 4059 5610 7432 9282 |
| 0118 1640 3428 4614 5948 7675 9190 | 0218 1144 2841 4097 5832 7584 9355 |
| 0126 1663 3461 4619 5977 7729 9274 | 0285 1267 2878 4136 5999 7855 9572 |
| 0168 1751 3608 4704 6199 7783 9346 | 0290 1277 2946 4191 6113 7885 9576 |
| 0444 1898 3612 4926 6301 7821 9433 | 0392 1347 3160 4250 6216 7924 9638 |
| 0473 1912 3667 4957 6720 8250 9485 | 0467 1348 3163 4445 6343 7938 9652 |
| 0535 1988 3714 4972 6854 8363 9617 | 0477 1762 3308 4588 6389 8325 9720 |
| 0537 1989 3948 4973 6875 8545 9733 | 0499 1788 3330 4911 6549 8360 9810 |
| 0589 2044 3987 4977 6912 8563 9926 | 0521 1837 3334 4928 6762 8495 9887 |
| 0645 2162 4161 5192 6919 8664 | 0645 2033 3356 4936 6835 8700 |
| 0695 2517 4362 5219 7137 8886 | 0681 2128 3424 4940 6898 8702 |
| 0828 2631 4393 5327 7183 8903 | 0722 2252 3554 5197 6996 8760 |
| 0953 2791 4463 5643 7415 8936 | 0865 2416 3612 5220 7094 8851 |
| 1273 2902 4493 5723 7455 9066 | 0974 2425 3837 5311 7300 9167 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:04/08/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:198 | DAY - LION SERIES Dr No:57 |
| 1st Prize Rs.50000/- 454112 | 1st Prize Rs.50000/- 153837 |
| 2nd Prize Rs.7000/- 98202 | 2nd Prize Rs.7000/- 86441 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19816 21727 32474 43549 54640 | 18708 29683 31194 31930 42608 |
| 65204 76363 87120 87323 98849 | 53340 64445 75407 75567 97623 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1986 2050 2105 2698 5168 6159 6502 | 0842 1759 1771 2622 2779 3041 4628 |
| 7833 8655 8758 | 7611 8609 9379 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0040 2676 3178 5786 6416 6473 6570 | 0633 1975 2850 4228 4610 8207 8989 |
| 8666 9210 9775 | 9372 9754 9966 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0443 1669 3419 4795 6574 7717 9101 | 0282 1258 3403 4304 5893 7936 8860 |
| 0458 1699 3532 5028 6639 7721 9221 | 0313 1301 3405 4447 5926 7949 8906 |
| 0476 1861 3590 5118 6712 7759 9280 | 0328 1377 3441 4454 6239 7958 8971 |
| 0579 1874 3685 5142 6713 7818 9524 | 0354 1474 3485 4457 6261 7966 9022 |
| 0626 2079 3713 5286 6775 8033 9526 | 0357 1505 3687 4504 6340 7990 9319 |
| 0874 2090 3796 5310 6784 8056 9615 | 0502 1528 3846 4745 6474 8032 9336 |
| 0941 2327 4035 5373 6791 8150 9710 | 0564 1574 3926 5123 6616 8147 9510 |
| 1079 2511 4042 5517 6909 8219 9736 | 0686 1722 3963 5154 6719 8260 9565 |
| 1140 2614 4093 5587 6995 8494 9911 | 0761 1858 3969 5208 6847 8406 9701 |
| 1198 2622 4144 5882 7036 8574 9971 | 0853 1860 4004 5265 6876 8447 9726 |
| 1201 3149 4337 6122 7124 8704 | 0967 1981 4041 5307 7066 8604 |
| 1366 3192 4381 6150 7142 8785 | 0995 2018 4091 5364 7142 8632 |
| 1410 3228 4387 6271 7245 8835 | 1065 2118 4134 5365 7339 8719 |
| 1493 3275 4577 6331 7334 8930 | 1207 3143 4179 5594 7477 8796 |
| 1513 3295 4653 6342 7671 8966 | 1226 3192 4181 5813 7742 8823 |



డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.55,93,11,528 కోట్లు చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

# విప్లవాత్మక సంస్కరణలు

≫ ఒకటంటే ఎప్పుడైతే రైతులకు దగ్గరగా బ్యాంకింగ్ వ్యవస్థ అడుగులు వేసిందో అప్పుడూ రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఒక్క మార్పుతో వ్యవసాయంలో రైతులు నిలబడగలిగే పరిస్థితి వచ్చింది. ఒక చారిత్రక అవసరమైన సందర్భంలో ఆప్కాబ్ బ్యాంకు వచ్చిందన్నారు.రైతన్నలను చేయిపట్టుకుని నడిపించింది.ఇటువంటి ఈ బ్యాంకు ఎన్నో ఒడిదుడుకులు కూడా చూసిందన్నారు.రాష్ట్ర సహకార వ్యవస్థ రైతులకు అనేక విధాలుగా ఆదుకుంటుందన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్(ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వ్యవసాయ,సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,మంత్రి జోగి రమేష్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్,కొక్కిలగడ్డ రక్షణనిధి,డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్,పలువురు శాసనసభ్యులు,ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.వజ్రోత్సవ వేడుకలకు ప్రతీకగా 60 గులాబీల పువ్వు గుచ్ఛంతో సీఎం జగన్‌కు మంత్రి కాకాణి ఆహ్వానించారు.జ్యోతి ప్రజ్వలనతో వజ్రోత్సవాలను సీఎం జగన్ ప్రారంభించారు.ఆప్కాబ్ నూతన లోగో, పోస్టల్ స్టాంపును సీఎం జగన్ ఆవిష్కరించారు. ఆప్కాబ్ కొత్త బ్రాండ్ సంకల్ప్ ప్రాజెక్టును సీఎం జగన్ ప్రారంభించారు.సీసీబీలు,పీఏసీఎస్‌కు డివిడెండ్ టు షేర్ హోల్డర్లుకు,డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ. 55,93,11,528 కోట్లును సీఎం జగన్ సభా పూర్వకంగా విడుదల చేశారు.ఇందుకు సంబంధించి భారీ నకలు చెక్కును సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారు.ఓవర్ ఆల్ పెర్ఫార్మెన్స్‌లో కృష్ణా జిల్లా డీసీసీబీ,ఉత్తమ డీసీసీబీలకు సీఎం జగన్ అవార్డులను అందించారు.నెల్లూరు డీసీసీబీ, కర్నూలు డీసీసీబీలకు అవార్డులు లభించాయి.ఆ బ్యాంకు అధికారులు,పాలకవర్గాల బాధ్యులకు సీఎం జగన్ అవార్డులను అందించారు.13 జిల్లా సహకార బ్యాంకులు(డీసీసీబీ)కు డివిడెండ్ల పంపిణీతో పాటు బ్యాంకు విజన్ డాక్యుమెంట్‌ను సీఎం జగన్ ఆవిష్కరించారు.1963లో ప్రారంభమైన ఆప్కాబ్,చిన్న,సన్నకారు రైతుల అభ్యున్నతికి పనిచేస్తోంది.ఆప్కాబ్ పరిధిలో 13(ఉమ్మడి) జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 1995 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి.వజ్రోత్సవ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ ఆప్కాబ్ పరిధిలోని సహకార బ్యాంకుల టర్నోవర్ తమ ప్రభుత్వ హయంలో రూ.36,732 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు.2019 నాటికి ఆప్కాబ్ టర్నోవర్ కేవలం రూ.13,322 కోట్లు టర్నోవర్‌కు పరిమితమైందన్నారు.తమ ప్రభుత్వ హయంలో గత నాలుగేళ్ల కాలంలో రూ.251కోట్లు లాభాల్లోకి ఆప్కాబ్ వెళ్ళిందన్నారు.ఈ నాలుగేళ్ళలో రెండు సార్లు జాతీయ అవార్డులను ఆప్కాబ్ సాధించిందన్నారు. రాష్ట్ర సహకార రంగ చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ,ప్రాధాన్యత ఉందన్నారు. 60ఏళ్ళ ఆప్కాబ్ చరిత్రలో బ్యాంకింగ్ వ్యవస్థ రైతులకు దగ్గర అడుగులు వేయటంలో కీలకమార్పులు చోటు చేసుకున్నాయన్నారు.సహకార బ్యాంకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారన్నారు.ఆప్కాబ్ గతంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కుని పరిస్థితులున్నాయన్నారు.అప్పట్లో ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడు నాన్నగారు, ప్రియతమ నేత వైఎస్‌రాజశేఖరరెడ్డిగారు కొన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో క్రియాశీలక పాత్రపోషించారు.అప్పట్లో వైద్యనాథన్ సిఫార్సులను తాను ఆమోదించిందన్నారు.సహకార పరపతి వ్యవస్థ అంటే కోఆపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ.1850కోట్లు ఇచ్చిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది.ఇదొక్కటే కాకుండా రైతులకు మరింత మంచి జరగాలని 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ)కు అప్పట్లో రూ. 217కోట్లు షేర్ కేపిటల్ ఇన్ఫ్యూజ్ చేసి సహకార రంగాన్ని ఆదుకున్నారు.రైతులకు పావలా వడ్డీ రుణాలను అందించిన ఘనత కూడా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో జరిగిందన్నారు.2008 ఖరీఫ్ నుంచి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత రాజశేఖర్‌రెడ్డే అన్నారు.

# ఎసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎసైన్డ్ భూములన్నీ పొంది 20 యేళ్లు దాటితే అమ్ముకునే అవకాశం

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఎసైన్డ్ భూముల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం నుంచి ఎసైన్డ్ భూములన్ని పొంది 20 ఏళ్ళు దాటితే,వాటిని అమ్ముకేనే అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.తాజా మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాన్ని ఆమోదించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పుడు ఆర్డినెన్స్‌ను విడుదల చేసింది.పాత చట్టాన్ని సవరిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేరుతో ఈ ఆర్డినెన్స్ విడుదల చేసారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా ప్రభుత్వాలు నిరుపేదలకు వేల ఎకరాల భూముల్ని కేటాయించాయి.వాటిని పొందిన వారుగాని, వారి వారసులుగాని ఆ భూములను అనుభవించడానికి మాత్రమే హక్కు ఉండేది. అమ్ముకోవడానికి యాజమాన్య హక్కులు లేవు. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు,ఎసైన్డ్ భూములను పొంది 20 ఏళ్ళు దాటితే వారికి ఆ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయి.అమ్ముకునేందుకు అవకాశం ఉంటుంది. ఒక వేళ ఎసైన్ చేసిన భూమి పక్కన వ్యవసాయేతర :భూములు ఉండి, వాటి ధరలు ఎక్కువగా ఉంటే, మార్కెట్ విలువకు అనుగుణంగా ఆ వ్యత్యాసాన్ని కొనుగోలుదారు చెల్లించాలని ప్రభుత్వ ఆర్డినెన్స్‌లో స్పష్టం చేసింది.ఇంటి స్థలాల పంపిణీ జరిగిన 10ఏళ్ళ తరువాత వాటిని అమ్ముకునేందుకు వీలు కల్పిస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని కుడా ఈ ఆర్డినెన్స్ పొందుపరిచింది.ఆ క్రమంలో ఆంధ్రప్రదేశ్ భూ బదలాయింపు చట్టం 1997 చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తెచ్చింది.

# రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

≫ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇప్పటికే ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేశారు. ఈక్రమంలోనే జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కేసు విచారణ చేపట్టింది. రాహుల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, పరువు నష్టం దావా వేసిన గుజరాత్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అసలు ఇంటిపేరు 'మోడీ' కాదని ఆయన ఆ ఇంటిపేరును తర్వాత పెట్టుకున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్‌గాంధీ నేరస్థుడు కాదని, బిజెపి కార్యకర్తలు గతంలోనూ ఆయనపై అనేక కేసులు వేసిన ప్పటికీ, ఏ కేసు లోనూ శిక్షపడలేదని సింఘ్వీ వాదించారు. పార్లమెంటుకు హాజరయ్యేందుకు, ఎన్నికల్లో పోటీ చేసేందుకుగానూ రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యేందుకు ఇదే చివరి అవకాశమని తెలిపారు. ఇదిలా ఉండగా, కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో మోడీ ఇంటిపేరుపై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై పూర్ణేశ్ మోడీ పరువు నష్టం దావా వేశారు. దీంతో సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. ఈ క్రమంలోనే శిక్షపై స్టే విధించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేయగా, దీన్ని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై తాజాగా స్టే విధించింది. కాగా అభిషేక్ సింఘ్వీ తన వాదనను వినిపిస్తూ పూర్ణేష్‌మోడీ అసలుపేరు మోడీకాదని, ఆయన మోధ్ వానికా సమాజ్‌కు చెందిన వ్యక్తి అని సింఘ్వీ వాదించారు. రాహుల్ తన ప్రసంగంలో ఏ ఒక్క రిపేరు ను కూడా స్పష్టంగా ఉదహరించలేదని వాదించారు. 13కోట్లమందిప్రజలు ఉన్నారని, ఈ సమాజానికి చెందిన వారికి లేని ఇబ్బంది కేవలం బిజెపి నాయకులు కార్యకర్తలకే వచ్చిందని ఇది ఆశ్చర్యకరమని సింఘ్వీ వాదిం చారు. 13కేసులు వేసారని ఏ ఒక్కకేసులో కూడా శిక్షలు పడలేదని, వీటన్నింటినీ నేరపూరిత రాజకీయాల కిందకు వస్తాయని నేరపూరిత సంఘటనలని ఎలా పరిగణిస్తామని అన్నారు. బిజెపి కార్యకర్తలే కేసులు నమోదుచేసారని సింఘ్వీ స్పందించారు. ఒక సొసైటీకి వ్యతిరేకంగా కానీ, రేప్, హత్య, కిడ్నాప్ కూడా కిందకు రాదని, వీటిలోకూడా రెండేళ్ల గడరిష్ట శిక్ష ఉంటుందని, ఇపుడు ఈకేసులో రెండేళ్ల జైలు శిక్ష సరయిన నిర్ణయం కాదని వాదించారు. దీనిపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాలు వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే అనర్హతవేటు ఇపుడు ఉండదని, సోమవారం నుంచి రాహుల్‌గాంధీ లోక్‌సభకు వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. శిక్షపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేసిహటాత్తుగా ఆయనకు అధికారిక నివాసంగా కేటాయించిన బంగ్లాను కూడా ఖాళీచేయించారు.దీనిపై ప్రజల్లోకూడా రాహుల్‌పట్ల అంతులేని సానుభూతి వ్యక్తంఅయింది. న్యాయమూర్తులు తమ తీర్పులో ఒక్కరోజు తక్కువ ఉన్నా రాహుల్‌పై అనర్హత వేటు వర్తించదని స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

**5-8-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
చవితి మ.02-52; పూర్వాభాద్ర ఉ.10-24
వర్జ్యం 07-26 ల 08-56
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. కళాకారులకు పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** మనోధైర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**తుల:** దేశాంతర ప్రయాణం చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృథా ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిటిడి వెబ్‌సైట్‌లో గదుల రిఫండ్ ట్రాకర్!

## నిబంధనల ప్రకారం భక్తులు గదులు ఖాళీ చేయాలి, 27నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులు అద్దె గదులను పొందిన సమయంలో చెల్లిస్తున్న డిపాజిట్ రీఫండ్‌కు సంబంధించిన వెబ్ సైట్‌లో ట్రాకర్‌ను పొందుపరుస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. దీనివల్ల తపాలశాఖలో స్పీడ్ పోస్టు చేసినప్పుడు ఏ విధంగా కవర్‌ను ట్రాక్ చేస్తారో అదే తరహాలో డిపాజిట్ రీఫండ్ నగదు సమాచారాన్ని తెలుసుకోవచ్చున్నారు. కొందరు భక్తులు తిరుమలకు వచ్చి గదిని పొందిన సమయంలో ఇస్తున్న సమాచారంతో గదిని ఖాళీ చేసిన సమయంలో నిబంధనలు పాటించడం లేదని, దీనివల్ల వెరిఫికేషన్ కోడ్ నమోదు చేయక పోవడం, ఫోటో సరిపోలకపోవడం వంటి ఇబ్బందులుతలెత్తి రీఫండ్ జనరేట్ కావడం లేదన్నారు. భక్తులు ఇస్తున్న బ్యాంక్ అకౌంట్‌కు గదిని ఖాళీ చేసిన తరువాత అదే బ్యాంకు అకౌంట్‌కు రీఫండ్ జమఅవుతుందన్నారు. అయితే కొందరు మరో అకౌంట్‌ను పరిశీలించుకుని రీఫండ్ రావడం లేదని ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇలాంటివి తలెత్తకుండా త్వరలోనే టిటిడి వెబ్‌సైట్‌లో గదుల రీఫండ్ ట్రాకర్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం అనంతరం టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,



సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒషణ్ముఖకుమార్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ధర్మారెడ్డి పలు అంశాలపై మీడియాప్రతినిధులతో మాట్లాడారు. దేశవిదేశాల నుండి ఏడుకొండలస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చిన భక్తులు గదిని పొందిన తరువాత ఖాళీ చేసిన సమయంలో రీఫండ్‌కు సంబంధించిన సమాచారం 3రోజుల నుండి 5రోజుల్లోపు వెళ్ళిపోతున్నా భక్తులు గమనించడంలేదన్నారు. ఇంకొందరు టిటిడి వద్ద నమోదు చేసిన తమ బ్యాంకు అకౌంట్‌గాక మరో అకౌంట్‌ను పరిశీలించి రీఫండ్ రావడం లేదని ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇలాంటివాటిని పరిష్కరించడానికి టిటిడికి సంబంధించిన సమాచారాన్ని ఎస్ఎంఎస్ ద్వారా పంపుతున్నామని, త్వరలో రీఫండ్‌ను ట్రాక్ చేసేందుకు టిటిడి వెబ్ సైట్ లో ట్రాకర్‌ను పొందుపరసున్నామని తెలిపారు. యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు వారు గదులు ఖాళీచేసిన వెంటనే కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోందని చెప్పారు. క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు 3రోజుల నుంచి 5రోజుల వ్యవధిలోపు వారి అకౌంట్‌లకు కాషన్ డినాజిట్ మొత్తం జమఅవుతుందన్నారు. భక్తులు తమ అకౌంట్‌ను సరిచూసుకోకుండానే ఫిర్యాదు చేస్తుండటం బాదాకరమన్నారు. ఇక సిఆర్‌ఓలో లక్కీడిప్ ద్వారా ఆర్జితసేవా టిక్కెట్లు పొందిన భక్తులకు గతనెల 19నుంచి ప్రయోగాత్మకంగా ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్ పంపు తున్నామన్నారు. భక్తులు నేరుగా రావలసిన అవసరం లేకుండా నెట్‌బ్యాంకింగ్ ,యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి దర్శన టిక్కెట్ తీసుకోవచ్చున్నారు.

**12న శుద్ధితిరుమల,సుందరతిరుమల:** తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లతోబాటు కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చేపడుతున్న 'శుద్ధితిరుమల, సుందరతిరుమల'కార్యక్రమం ఈనెల 12న టిటిడి విద్యాశాఖ నిర్వహిస్తున్నదన్నారు. టిటిడి కళాశాలలకు చెందిన ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మొదటివిడతగా మే 13న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా టిటిడి అన్ని విభాగాలు, తిరుపతి జిల్లా యంత్రాంగం చేపట్టిన విషయం విదితమే. ఈనెల 25న వరలక్ష్మీవ్రతం పురస్కరించుకుని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వ్రతం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఆగస్టు 27వతేదీ నుంచి 29వరకు మూడురోజులు ఆలయంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో పవిత్రతకు ఎలాంటి లోపం రాకుండా చూసేందుకు ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. జులైనెలలో 23.23లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం కల్పించగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 129.08కోట్లు చేకూరింది. 1.10కోట్ల లడ్డూలు భక్తులకు విక్రయించారు. 9.74లక్షలమంది భక్తుల తలనీలాలు సమర్పించారు.



సీఎం జగన్‌కు సమస్యలు వివరిస్తున్న నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్, ఎంఎల్‌సీ అరుణ్

## మున్నేరు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల రక్షణకు పకడ్బందీ చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణ ఉపనది మున్నేరు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల రక్షణకు పకడ్బంది చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కృష్ణకు ఉపనదుల్లో మున్నేరుకు వరద వస్తే పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి.వరద ఉధృతి పెరిగితే నీరు 65వ జాతీయ రహదారిపై ప్రవహించి, హైదారాబాద్- విజయవాడ రాకపోకలు ముంపుకు గురవుతున్నాయి.ఇటీవల నందిగామ వద్ద ఈ పరిస్ధితి ఏర్పడింది. 2003లో అప్పటికి 9వ జాతీయ రహదారిగా ఈ రోడ్డును విస్తరించినప్పటికి ముంపు అంశం విషయంలో తగిన చర్యలు తీసుకోలేదు.ఈ సమస్యకు డిజైనింగ్ వంటి సమస్యలను జాతీయ రహదారుల అధీకృత సంస్ధకు ప్రముఖ ఇంజినీర్లు,నాటి ఉన్నత స్ధాయి పోలీసులు సూచించారు.అయితవరం నందిగామకు ఎగువ నుంచి కంచల ఎగువకు కరకట్ట,కీసర వద్ద ఆనకట్ట నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ క్రమంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎన్టీఆర్ జిల్లా స్ధానిక సంస్ధల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌లు సమస్యను విజయవాడలో సీఎం జగన్‌ను కలుసుకున్న సందర్భంలో తీసుకుని వెళ్ళారు.మున్నేరు వరదల వలన ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం జగన్ తెలిపారు.వారిద్దరు కోరినట్లు నందిగామలో 100పడకల శాశ్వత భవనాల నిర్మాణానికి,ఇతర ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల శంకుస్ధాపనకు వస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారు.

# గత ప్రభుత్వం కంటే తక్కువ అప్పులు చేశాం

## రూ.200 కోట్లతో సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణం: రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**విజయనగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రప్రయోజ నాల సాధనకు, రాష్ట్రంలో జరిగే మంచి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు, మీడియా సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో సాధించలేని ఎన్నో విభజన హామీలను కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలో సాధించామని, దీనిని కూడా ప్రతిపక్షాలు సహించలేక పోతున్నాయన్నారు. రెండేళ్లపాటు కోవిడ్ కష్టాలు వచ్చినపపటికీ గత ప్రభుత్వ హయాంలో కంటే తక్కువగానే అప్పులు చేశామన్నారు. తీసుకున్న అప్పుల శాతం కూడా గత ప్రభుత్వం కంటే తక్కువగా ఉందన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలపై ప్రతిపక్షాలు, ఒక వర్గం మీడియా అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను



తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం ప్రతి రాష్ట్ర అప్పులు చేస్తుంటాయని అది సహజమన్నారు. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న రుణా లను మీడియాలో పదేపదే ప్రచారం ద్వారా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిరోజు రుణాలు తీసుకుంటుందనే భావన కలిగిం చే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా లోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల కంటే విభిన్నంగా ఆధునిక వసతులతో ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా ఈ భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భవనానికి డిజైన్లు రూపొందించి ఉత్తమంగా తీర్చిదిద్దిన ఇంజనీర్లను అభినందించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో కీలకమైన ఆర్థికశాఖను మంత్రి బుగ్గన రాజేందర్‌నాద్ అత్యంత సమ ర్థవంతంగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారన్నారు. నగ రం పచ్చదనంతో ఉందని మంత్రి ప్రశంసించడం పట్ల సం తోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్, ఖజానా శాఖ సంచాలకులు ఎస్.మోహనరావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, జిల్లా ఖజానా అధి కారి కె.ఎ.ఎన్.కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి. బాలాజీ, జిల్లా ఆడిట్ అధికారి అరుణ కుమారి, పేఅండ్ అకౌంట్స్ అధికారి ఎం.రామసుబ్బయ్య తదితరులు పాల్గొ న్నారు.

# కరెంట్ బుకింగ్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు ఇవ్వండి!



### మొదటిసారి లక్కీడిప్‌లో టిక్కెట్లు దొరకడంలేదు
### తిరుప్పావడసేవ ఆన్‌లైన్‌లో విడుదల చేయండి
### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల విజ్ఞప్తి

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించేందుకు ప్రతి నెలా విడుదల చేస్తున్న లక్కీడిప్ ఆర్జితసేవా టిక్కెట్లు మొదటివిడతలోనే బుక్అవుతున్నాయని, మళ్ళీ రెం డవసారి విడుదల చేస్తే బావుంటుందని గుంటూరుకు చెందిన ప్రతాప్‌రెడ్డి, కొత్తగూడెం నుంచి చిన్న, హైదరా బాద్‌కు చెందిన వెంకటస్వామి, విజయవాడనుండి పాండు కోరారు. అంతేగాక ఆన్‌లైన్‌లోగాక కరెంట్ బుకింగ్‌లో దర్శన టిక్కెట్లు ఇవ్వండని కోరారు. వీరి ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమా ధాన మిస్తూ ఆన్‌లైన్‌లో మొదటిసారి సేవా టిక్కెట్లు అయి పోతు న్నాయి. సేవా టిక్కెట్లు అడ్వాన్స్ బు కింగ్, లక్కీ డిప్ విధానం, తిరుమలలో సిఆర్ఒ వద్ద ఒకరోజు ముందుగానే పేర్లను నమోదు చేసు కుంటే లక్కీడిప్ ద్వారా సేవా టిక్కెట్లు కేటా యించ బడుతుం దన్నారు. ఇక ప్రతిరోజూ ప్రత్యేక ప్రవేశ దర్శనం(300 రూపా యలు)టిక్కెట్లు 15వేలు, టైమ్‌స్లాట్ సర్వద ర్శనం టోకెన్లు 15వేలు, దివ్యదర్శన టోకెన్లు 15వేలు తిరుపతిలో కేటాయిస్తున్నాము. ఇక తిరుమలకు వస్తే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ నుంచి ఉచిత సర్వ దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. రాజమండ్రినుంచి సత్య, ఖమ్మం నుండి రమణ మాట్లాడుతూ తిరుప్పావడ సేవను ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే విధానం చెప్పండని అడిగారు. దీనిపై ఇఒ సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో తిరుప్పావడ సేవ లేదని, అడ్వాన్స్‌బుకింగ్ ద్వారా మాత్రమే పొందాల్సి ఉంటుంది. అన్నీ బుక్ అయ్యాయని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్ర మం జరిగింది. దేశం నలుమూలల నుంచి 35మంది భక్తులు తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు రూపంలో తెలియజేశారు.ఈ సందర్భంగా భక్తుల ప్రశ్నలకు ఇఒ ధర్మా రెడ్డి ప్రశాంతంగా, సాఫీగా సమాధాన మిచ్చారు. విశాఖ పట్నం నుంచి రమణ, హైదరాబాద్‌నుండి దివాకర్ మాట్లాడుతూ వయోవృద్ధులు మోకాళ్ళనొప్పులు,కీళ్ళు ఆపరేషన్ చేసుకున్న వారిని ప్రత్యేకంగా దన్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇఒ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు. హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ మా ట్లాడుతూ 300రూపాయలు ప్రత్యేక దర్శనాలు మూడు నెలల ముందు విడుదలచేయడం వల్ల దాదాపు 10శాతం మంది రావడంలేదన్నారు. వారికి క్యాన్సిల్ చేసుకునే అవ కాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పం దిస్తూ టిక్కెట్లు పొందిన భక్తులు రాలేకపోతే క్యాన్సిల్ చేసుకోవడంలేదన్నారు. ఇక జనవరిలో 2024 లో వైకుంఠ ఏకాదశికి డిసెంబర్‌లో శ్రీవాణి, 300 రూపాయలు టిక్కె ట్లు విడుదల చేస్తామన్నారు. కర్నూలునుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీవారి ఆర్జితసేవలు, దర్శనం టిక్కెట్లు గతంలో టిటిడి కల్యాణమండపంలో ఇచ్చేవారని, తిరిగి ప్రారంభించాలని కోరారు. గ్రామాల్లో కూడా ఇంటర్‌నెట్ సదుపాయం రావడంతో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తు న్నామని, భక్తులు తిరుపతికి వస్తే నేగారు ఆఫ్‌లైన్‌లో దర్శనం టిక్కెట్లు పొందవచ్చని తెలిపారు. ఖమ్మంనుండి రమణ మాట్లాడుతూ కల్యాణోత్సవం సేవ చేసుకున్న భక్తులకు పెద్దలడ్డూ,వడ ప్రసాదం ఇచ్చేవారని, దాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ టిటిడి బోర్డు అన్ని రకాల భక్తులకు ఒకలడ్డూ ఉచితంగా అందిస్తోందని, అదనపు లడ్డూలు, కల్యాణం లడ్డు, వడ ప్రసాదాలను కొనుగోలు చేసుకోవాలని చెప్పారు.నల్గొండ నుంచి జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు బ్రేక్ దర్శనం ఇవ్వడంలే దని తెలిపారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ ఆయా రోజుల్లో భక్తులరద్దీని బట్టి అవకాశం ఉండదని, సిఫార్సు లేఖల ద్వారా విఐపి బ్రేక్ దర్శనాల సంఖ్యను తగ్గించడం జరుగుతుం దన్నారు. తెలంగాణ నుంచి స్వప్న మాట్లా డుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. దీనిపై ఇఒ స్పందిస్తూ క్యూలైన్లలో గంటల తరబడి నిలబడలేమని భక్తుల కోరిక మేరకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,సిఇనాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకు మార్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వహించడం పరిపాటి. ఈనెల 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇందుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.



## ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే ట్రస్టులలో ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని ఒడిశాకు చెందిన శివం కాండేన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించిన 10లక్షలు రూపాయలు డిడిని సంస్థ ప్రతినిధి వై.రాఘవేంద్ర అందజేశారు. ఇప్పటికే ఈ సంస్థ పలు ట్రస్టులకు భారీగా విరాళాలిచ్చింది.

# తప్పుడు ఆరోపణలు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టను



### అవాస్తవం ప్రచారం చేసే వైఎస్సార్సీ నేతలు, సంస్థలపై 8 కేసులు దాఖలు చేశా
### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై తప్పు డు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులు మంజూరు చేయించి స్కాంక్‌కు పాల్పడ్డారని తనపై నిధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్‌రెడ్డిపై, స్కిల్ స్కాంపై ఇడి కొరడా అం టూ అభూతకల్పనలతో కథనం రాసి తనప రువు ప్రతిష్టలకుభంగం కల్గించారంటూ "సాక్షి" పై మంగళగిరి అడిషినల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో నారా లోకేష్ క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. ఈ కేసులకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి తెదేపా కార్యాలయంలో లోకేష్ మీడియాతో మాట్లాడారు. నియంత జగన్‌కు మూడు కోరికలు ఉన్నాయని, అందులో మొదటిది తల్లి, చెల్లిని గెంటేయటం అయిపోయిందన్నారు. రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశారని అన్నారు. ఇక మూడోది చంద్రబాబు గారిని, నన్ను ఏదో ఒక తప్పుడు కోసు లోనైనా ఒక్క రోజైనా అరెస్టు చేయించటం..ఇది సాధ్యం కాలేదన్నారు. అందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని అన్నారు. జగన్‌లా తాను అవినీతి చేయలేదని, నీతిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. మాపై వందల ఆరోపణలు చేసి నిరూపించలేకపోయారని అన్నారు. ఇప్పటి వరకు వైకాపా చేసిన పింక్ డైమండ్ మాయం, తెదేపా ప్రభుత్వ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన సైడర్ ట్రేడింగ్, ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలలోప ఒక్కదానిలో ఒక్క ఆధారమూ బయటపెట్ట లేదని అన్నారు. ఒక్క కేసూ నిరూపించలేదన్నారు. మా పిన్ని చనిపోతే నాపై చాలా ఘోరమైన ఆరోపణలు వైకాపా చేసిందన్నారు. నాతల్లి, భార్య,కొడుక దేవాన్ష్‌ని కూడ ట్రోల్ చేస్తున్నారని అన్నారు. నేను మంత్రిగా ఉన్నపుడు ఐటి ఇన్సెంటివ్‌లు ఇచ్చానని ఆరోపించారని, విశాఖ ఎయిర్ పోర్టులో 25 లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారన్నారు.

నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా దాకా మా కుటుంబంపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేక పోయారని అన్నారు. జగన్‌లా తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకోలేదని అన్నారు. ఉదయం ఏదైనా కంపెనీకి భూమి ఇస్తే సాయంత్రం జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించలేదన్నారు. తప్పులు చేసిన జగన్‌లా 16 నెలలు జైలుకెళ్లలేదని అన్నారు.తప్పులు చేయనని, తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను అని అన్నారు. అందుకే వరుసగా తప్పుడు ఆరోపణలు చేసిన, కట్టుకథలు రాసిన వారందరిపైనా పరువు నష్టం దావాలు వేస్తు న్నాని అన్నారు. ఇప్పటి వరకూ సివిల్, క్రిమినల్ కలిపి 8 కేసులు వేశానని తెలిపారు. ఇంకా వేస్తాను అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టిడిపి కేడర్‌ను ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సం స్థలపైనా న్యాయ పోరాటం కొనసాగుతుంద న్నారు. తప్పుడు కథలు రాయాలన్నా, అవాస్తవ ప్రచారంచేయాల న్నా ఒక్కొక్కరూ భయపడేలా చేస్తానని అన్నారు. నేను తప్పు చేస్తే నా తండ్రే నన్ను జైలుకి పంపుతాడన్నారు. మేం ఆధారాలతో సహా జగన్ అవినీతిపై ఆరోపణలు చేశామన్నారు. యువగళం పాదయాత్రలో సాక్ష్యాలు, ఆధారాలతో వైకాపా నేతలు, ఎమ్మె ల్యేల బండారం బయటపెడుతున్నానని అన్నారు. ధర్మవరం 'కేటు' బండారం ఆధారాల తో సహా బయటపెట్టానని అన్నారు. విజయ్ సాయిరెడ్డి మాపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారని, జగన్ సిఎం,ఆయన బాబాయి సుబ్బా రెడ్డి టిటిడి చైర్మన్ వీరిదగ్గర ఆధారాలు ఉంటే పింక్‌డైమండ్ గట్టురట్టుచేయాలి కదా అన్నారు.

తిరుమల వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు వాడు తున్న నీచులు వైకాపా నేతలేఅన్నారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజుకి తిరుమలలో అన్నదానానికి ఇప్పటి వర కూ రూ.3 కోట్లు దానంచేశామని, మాపైనే ఆరోపణలు చేశారంటే ఏమనుకోవాల న్నారు. మేం అధికారంలోకి వస్తే అన్ని రకాల మౌలిక వస తులతో పేదలకు ఇళ్లుకట్టి స్తామని చెప్పారు. మంగళగిరిలో గెలవబోయేది టిడిపినే అన్నారు. అందరి సంక్షేమం చూసే బాధ్యత నాదే..అని అన్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-08-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL4732144. అమలాపురం; P5T2GOL4867320, 4813561, 4776203, 4644616, 4637966. అనకపల్లి; P570GOL4659474, 4644412. అనంతపూర్; P567GOL4812617, 4793248, 4722537. భీమవరం; P519GOL4835330, 4787914, 4787558, 4787843, 4706456. చీరాల; P6R9GOL4816484, 4803939, 4732772, 4732740. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4875335, 4858817, 4776317, 4757165, 4698305. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4808236, 4715965, 4686750, 4686042, 4637831, 4639208. ఏలూరు; P566GOL4877374, 4875624, 4875784, 4875684, 4867426, 4867591, 4830996, 4788155, 4764854, 4766186, 4732743, 4668143. గుడివాడ; P563GOL4855325, 4805959, 4734158, 4725641, 4685060, 4677867. గూడూరు; P5N7GOL4834032. (18-08-23) హెచ్‌బి కాలోని జీఎల్; PI58GOL4770830, 4714397. హిందూపూర్; P4J6GOL4844963, 4804549, 4787189. జంగారెడ్డిగూడెం; PU29GOL4855544, 4822512, 4812439, 4788882, 4789028, 4773174, 4773013, 4773317, 4773388, 4752437, 4732789, 4723010, 4711685, 4713723, 4669147, 4652597. కాకినాడ; P469GOL4846868, 4733071, 4678459, 4681714. కంచర పాలెం జీఎల్; PI54GOL4812646, 4805203, 4804944, 4806047, 4805930, 4776399, 4776699, 4735704, 4715825, 4688500, 4688392. కాసిబుగ్గ; P6X9GOL4844017, 4773149, 4736247, 4677692. కొత్తపేట గుంటూర్; P73FGOL4835212, 4646321. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4875443, 4875388, 4867472, 4867393, 4867561, 4855918, 4855687, 4855580, 4856012, 4855809, 4853979, 4854054, 4855258, 4854800, 4812776, 4785219, 4762956, 4756199, 4755673, 4755518, 4739270, 4689785, 4659304, 4652839. కర్నూల్; P482GOL4764355, 4743948, 4744206, 4722654, 4645551. మదనపల్లె; P6Q8GOL4696919, 4676732, 4660005, 4659753. (19-08-23) మార్కాపూర్; PW03GOL4713367, 4713238, 4638965. మర్రిపాలెం జీఎల్; PI94GOL4755959, 4756091, 4756232, 4659186. నంద్యాల్; P4J5GOL4856866, 4855307, 4833007, 4831456, 4825015, 4744006, 4742953, 4742856, 4736879. నరసారావుపేట; P6W7GOL4845142, 4726333, 4726433, 4696917, 4697239, 4697048, 4694690, 4685301, 4663062, 4653190. నెల్లూర్; P468GOL4835842, 4822137, 4788080, 4788151, 4787943, 4788371, 4788433, 4788494, 4787815, 4787862, 4724630, 4703640, 4657448. నెల్లూరు జీఎల్; PI9IGOL4855678, 4853750, 4844865, 4844670, 4746507, 4733650, 4705807, 4705970, 4707339, 4707410, 4671388, 4651604. కొత్త గాజువాక జీఎల్; PI53GOL4864863, 4846882, 4825456, 4784636, 4772417, 4772158, 4676193. పాత గాజువాక జీఎల్; PB47GOL4866201, 4858764, 4858962, 4855213, 4839193, 4839402, 4831251, 4831509, 4815593, 4785261, 4786495, 4774870, 4765727, 4735242, 4733189, 4671249, 4652131, 4649288, 4649423. ఒంగోలె; P564GOL4832356, 4761975. పెందుర్తి జీఎల్; PI92GOL4863436, 4862923, 4864157, 4853198, 4858640, 4845167, 4844304, 4844665, 4846098, 4812879, 4805265, 4795619, 4772264, 4763366, 4755086, 4751619, 4746303, 4747017, 4728274, 4713792, 4680875, 4671071, 4659937, 4650239, 4638255. (21-08-23) రైల్వే కోడూరు; PW04GOL4853546, 4816710, 4803573, 4795301, 4721767, 4711651, 4695395, 4685480, 4668072. రాజంపేట్; P467GOL4866814, 4855422, 4797145, 4784737, 4762579, 4751886, 4723210. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4839853, 4784296, 4785935, 4785783, 4697938. రాయచోటి; P6Y3GOL4877467, 4876908, 4863849, 4856471, 4845161, 4845680, 4813665, 4804231, 4784729, 4762697, 4753148, 4753063, 4712232, 4679345, 4649276. శ్రీకాకుళం; P525GOL4834297, 4752666, 4746071, 4745878, 4745599, 4727828. శ్రీకాళహస్తి; PX96GOL4742905. శృంగవరపు కోట; P25WGOL4785315, 4743528, 4641774. సూళ్లూరుపేట; PT47GOL4741812, 4703739. తాడేపల్లిగూడెం; P6I5GOL4756498, 4756330. తాడిపత్రి; P6F5GOL4803152, 4803312. తణుకు; P6I4GOL4784466, 4785250, 4727235, 4658541. తెనాలి; P5LOGOL4774225. (22-08-23) తిరుపతి; P442GOL4856852, 4797120, 4797155, 4797611, 4798207, 4773817, 4773944, 4773870, 4774005, 4772738, 4772890, 4772964, 4772820, 4773096, 4677302, 4678697. విజయవాడ; P409GOL4725040, 4679754, 4670131, 4639136, 4639219, 4639251, 4639235, 4639184, 4638697, 4638608. విజయవాడ అడిషనల్; PA76GOL4832819, 4832668, 4727446, 4727351, 4639290. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1GOL4873309, 4874287. విజయవాడ ఇబ్రహింపట్నం జీఎల్; PMB6GOL4846928, 4845189, 4844647. వైజాగ్; P408GOL4863503, 4863783, 4863898, 4853841, 4846491, 4821736, 4812612, 4805543, 4784930, 4772235, 4772329, 4765286, 4765406, 4765138, 4765639, 4765140, 4765387, 4755351, 4745662, 4745770, 4711699, 4695071, 4689181, 4689083, 4689259, 4676683, 4661515, 4661980, 4657214, 4648893, 4646291. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4877512, 4877380, 4876986, 4877110, 4877082, 4866102, 4866001, 4866123, 4865890, 4865789, 4865686, 4854226, 4849109, 4849618, 4849522, 4849412, 4849739, 4849835, 4834033, 4803030, 4798848, 4784129, 4784029, 4784048, 4783963, 4775737, 4753282, 4753546, 4748205, 4748341, 4748652, 4726255, 4639723. విజయనగరం; P470GOL4831683, 4835628, 4835742, 4826677, 4826574, 4826889, 4816525, 4817782, 4755040, 4751788, 4744027, 4744265, 4733162, 4714401, 4696725, 4694241, 4680313, 4657050, 4639468.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ముందుచూపు మరీ మించకూడదు, అసలే లోపిస్తే తెలివి తక్కువ అవుతుంది.

-సెసిల్

# మద్యాన్ని పారద్రోలే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యంరక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాదిమంది ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారులేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవ జాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేది. కానీ యేడాదియేడాదికి మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? మద్యం తాగండి, ఆదాయాన్నిపెంచండి అంటూ ప్రభుత్వాలే తాగిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసం ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజా ప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క వేలాది కోట్లరూపాయలు ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతికి ప్రధానంగా ఆరోగ్యానికి ఖర్చుపెడుతూ మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పణంగా పెట్టే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తైతే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యంమత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసుకానీ, ఆ తర్వాత దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక అత్యాచారాల కేసుల్లో నిందితులు మత్తులో తూగుతున్నవారే. తాగి వచ్చి చేసే వేధింపులు భరించలేక ఓ ఇల్లాలు భర్తనే మట్టుపెట్టి నేరుగా పోలీసుస్టేషన్ లో లొంగిపోతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. మొన్న కనీ పెంచిన కుమారుడే మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను పెడుతున్న హింసలు, వేధింపులు తట్టుకోలేక ఆ తల్లిదండ్రులే ఆ యువకుడిని కొట్టిచంపారు. ఇక ప్రమాదాల విషయాలు చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తులో ఉన్న వాహన చోదకుల కారణంగానే జరుగుతున్నాయి. అన్నెంపున్నెం ఎరగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. నగరాల్లో యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకుంటున్నారో, ఎన్ని కుటుంబాల్లో అగ్ని రగులుస్తున్నారో చెప్పక్కర్లేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి యేళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరెన్ని సంతాపాలు తెలిపినా, ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆ మధ్య హైదరాబాద్‌నగరంలో పగలంతా పనితో అలసిపోయిరోడ్డుపక్కనే ఉన్న చిన్న గుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగినమత్తులో కారునడిపిపొట్టన పెట్టుకున్నాడు ఒక కిరాతకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖాన్ని మాటల్లో తీర్చగలమా? ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలల్లో జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్ నడి బొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలచి వేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్‌లో ఇటు వంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకపెద్దలు ప్రకటనలు చేశారు. ఆ తర్వాతకూడా యధావిధిగా జరుగుతున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్‌లో కొందరు మద్యంమత్తులో చేస్తున్న మోటా రుసైకిల్, కార్ల విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటు న్నాయో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగవికలురై కుటుంబ సభ్యులకు భారమై దుర్భర జీవితం సాగిస్తున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అంటారు. కానీ రోడ్లు అభివృద్ధిచెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వాహనాలు కూడా ఈ మద్యం తాగి నడపడం వల్ల మృత్యువు కూపాలుగా మారిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపానం నిషేధం విషయంలో ఆచరణలో ఎన్నో కష్టాలున్నాయని పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అది వాస్తవమే కావొచ్చు. అక్కడ నుంచి మద్యంవ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలించవచ్చు. కానీ ఇది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిన నేతలు కొందరు అందుకు విరుద్ధంగా దశలవారీగా మద్యం వ్యాపారాన్ని పెంచుతున్నారు. చీప్‌లిక్కర్ పేరుతో బెల్టుషాపుల ద్వారా గ్రామగ్రామాలకే కాదు శివారుపల్లెలకు కూడా చేరుతున్నాయి. మొత్తం మీద మద్యం రక్కసి అదుపు తప్పుతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకాకపోవడం దురదృష్టకరం.

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కాని నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు



### సామాజిక భద్రత కల్పించాలి

**సామాజిక** భద్రతలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల కింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంతమొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల 2016 రూపాయలు ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగాబొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. కరవుభత్యంతో కూడుకున్న పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

**కొన్ని** వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. నేడు గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి. గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి. ప్రతి గౌడసొసైటికీ 15ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాల పెంపకానికి నీటివసతి కల్పించాలి. హైబ్రీడ్ చెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రమాదవశాత్తు మరణిస్తే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. గీతకార్మికునికి వృత్తిపరంగా ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలి. గౌడకార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి గౌడ యువతకు చేయూతనివ్వాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలెందుకు?

**తెలంగాణ** ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసింది. కానీ అదిపూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాం గణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామం లో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు బోర్డు పెట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### అధ్వాన్నంగా మధ్యాహ్నభోజనం పథకం

**ప్రభుత్వ** పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం అధ్వాన్నంగా సాగుతోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరిగ్గా ఉడకని గుడ్లు, నీళ్లపాలు, పురుగుల అన్నం, కల్తీపప్పు, నూనెలతో వంటకాలు చేస్తుండడం వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనలు అనేకం. విద్యార్థులందరూ చదువుకోవడంతోపాటు పోషకాహారలోపాన్ని నివారించడం దీని లక్ష్యం. కాని ప్రభుత్వం నిర్లక్ష్యంతో లక్ష్యాలు నీరుగారుతున్నాయి. పథకం మొక్కుబడిగా సరిపడా డబ్బులు రాకపోవడం, పెంచిన వేతనాలు చెల్లించకపోవడంతో వంట కార్మికులు నిరసనలు వ్యక్తంచేస్తుండడంతోపాటు విధినిర్వహణలో నిర్లక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తున్నారు. ప్రభుత్వం తక్షణం కల్పించుకొని ఈ పథకం సజావుగా సాగేలా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చర్చలు లేని సభలెందుకు?

**ప్రజల** పన్నులతో నడిచే సభలో సభ్యులు సమయాన్ని వృథా చేయడం పన్నులు తప్పుదారి పట్టడం లేదా? దేశంలో సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. వాటికి అంతులేదు. వాటిని సమగ్రంగా చర్చించి సరైన పరిష్కారం తీసుకురావడం పార్లమెంట్ విద్యుక్త ధర్మం. రాజకీయాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం, దేశ అభివృద్ధికోసం ప్రతి సభ్యుడు చిత్తశుద్ధిగా సేవలు అందించినప్పుడే ప్రజాస్వామ్యదేవాలయం, పార్లమెంటు పావనమవుతుంది. మణిపూర్ హింస కావచ్చు. లేదా ఇతర రాష్ట్రాల అల్లర్లుకావచ్చు. మరి ఏ సమస్యలైనా కావచ్చు. సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేయాలి. ప్రతి సభ్యుడు, ప్రతి రాజకీయ పార్టీ, మాజీ రాజ్య సభ అధ్యక్షులు వెంకయ్యనాయుడు గారు ఎప్పుడూ చెప్పేవారు సమస్యలపై చర్చ, వాదనలు, నిర్ణయాలు తీసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని. కేవలం ఎదుటి పార్టీని అస్యహించుకొని, అసహనంతో పార్లమెంటు అమూల్య సమయాన్ని వృథా చేయడం, ప్రజల డబ్బును పనిలేకుండా తీసుకోవడం సభ్యులకు భావ్యంకాదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### భయం ఎందుకు?

**పోలవరం** ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయి. అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు. మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా? ఇదేం పారదర్శకత?.

-జి. శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

# పులులకు కొరవడుతున్న రక్షణ!

**స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్ని జాతులు అంతరించిపోయాయి. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు.**

దామెర్ల సాయిబాబా


దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటిని మించి రాజకీయజోక్యంతో నిరుపయోగమవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకే పరిమితం కావడంతో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన ఎన్నో అడవులు మైదానాలుగా మారి పోతున్నాయి. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగానే జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, జింకలు, కనుజులు, అడవి పందులు, ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాల గర్భంలో కలసిపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వన్య ప్రాణుల్లోకెల్లా పెద్దపులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యా నికి, శక్తికి ప్రతీకగా చెపుతారు. ప్రపంచవ్యాప్తంగా పులులలో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియన్, జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగైనాయి. బెంగాల్, సైబీరియా, సుమత్రా పులు లు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. ఒకప్పుడుతూర్పు, దక్షిణ ఆగ్నేయాసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, మలేసియా, మయన్మార్, థాయిలాండ్, ఇండోనేషియా, కంబో డియా, లావోస్, వియాత్నంలకే పరిమితమైయ్యాయి. 20వశతా బ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం నాలుగువేలకు పడిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని 2010 రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్ర సదస్సులో నిర్ణయించారు. భారతదేశంలో కూడా పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదికూడా కేంద్రప్రభుత్వం పులుల సంరక్షణ, పెంపుదల కోసం టైగర్ ప్రాజెక్టులు పెట్టి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి ప్రోత్సహిస్తుంటూనే ఈ పరిస్థితి ఉంది. అన్నింటికంటే చీతా సంతతి దాదాపు అంతరించే పరిస్థితికి చేరుకున్నది. దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాత ఎక్కడా దాని జాడలేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. ఇటీవల భారత్‌లో చీతా జాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టు చీతాలో భాగంగా ఆఫ్రికా నుంచి ఇరవై చీతలను మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. సమీబియా నుంచి ఎనిమిది చీతాలు, దక్షిణాఫ్రికా నుంచి పన్నెండు చీతాలను రెండు దఫాలుగా కేంద్రం భారత్‌కు వచ్చాయి. ఈ యేడాది మార్చి 27లో అందులో ఒక చీతా అనారోగ్యకారణాలతో మరణించగా, మరొక చీతా ఏప్రిల్ 13న, మే9న మరొకచీతా ఇలా వరుసగా మొన్న బుధవారం మరొక చీతా మరణించింది. ఇలా తొమ్మిది చీతాలు మృత్యువాతపడ్డాయి. ఈ మరణాలకు రకరకాల కారణాలున్నాయని చెప్తున్నా స్పష్టంగా పేర్కొనలేకపో తున్నారు. వాస్తవంగా చూస్తే మన దేశంలోనే అధికపులులు నివసించేవి. భారతే వాటికి అనుకూలమైన ప్రదేశంగా చెపుతారు. కానీ ఇక్కడ వాటికి భద్రత కరువైంది. అడవుల్లో ఉన్న పులుల వధ నిరాటంకంగా జరుగుతున్నట్లు సమాచారం. అంతర్జాతీ యంగా పులుల శరీర భాగాలకు గిరాకీ బాగా పెరిగిపోవడంతో వీటిని ఒకవ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నారు. చర్మం, గోళ్లు,రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర పదిహేను పులి శరీరభాగా లకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని మందుల తయారీలో వాడుతున్నట్లు చెప్తున్నారు. మరొకపక్క మూఢనమ్మకాలు. పులి చర్మం మీద కూర్చొని పూజలు చేయడం మంచిదని, అలాగే పులిగోర్లు మెడలో ధరిస్తే భూతప్రేతాలు జోలికి రావనే అపోహలు పులుల వధను ప్రోత్సహిస్తున్నాయి. ఒకప్పుడు ఆహారంకోసం ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడి జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకో వడానికి ఆనాటి ఆదిమానవుడు వేటాడేవాడని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజులకాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటుపద్ధతులతో మాటువేసి పులిని వేటాడటం సామాన్య విషయం కాదు. ఇందులో ఎంతో రిస్క్ కూడా ఉంటుంది. అడుగులను బట్టి గుర్తించి, మంచినీటి స్థావరాల వద్దరోజుల కొద్దీ మాటువేసి మట్టుపెట్టేవారు. ఇందులో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. 1526 నుండి 1857 వరకు వేట జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సుల భతరం అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీ ర్దారులు పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటితలలను వాకిలిముందు పెట్టుకునేవారు. వాటి చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునే వారు. అనేక మంది తాము సాగించిన వేటలో మృతిచెందిన పులుల దేహాలతో ఫొటోలు తీయించి ప్రదర్శించేవారు. ఇప్పటికీ కొందరు పెద్దల ఇళ్లలో ఫొటోలు దర్శనమిస్తాయి. ఈ 'షోకు' పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్నిజాతులు అంతరించిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగేకొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడం తోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమయింది. ఆ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టులపై కొన్నివేల కోట్లు ఖర్చుపెట్టినా, పెడుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. వాస్తవానికి ప్రతి పులిజంట మూడేళ్లకు నాలుగు పులులను ఉత్పత్తి చేస్తుంది. అందులోసగం బతికినా ఈపాటికి వేలసంఖ్యలో సంతతిపెరగాల్సి ఉంది. కానీ పరిస్థితి అలాలేదు. దానికి వేటతోపాటు, అడవుల నరికివేత కూడా పులులకు ప్రాణసంకటంగా మారింది. పులికి వారానికి ఒక జంతువుకావాలి. అంటే యేడాదికి యాభై నుండి అరవై జంతువులు అవసరం అవుతాయి. అంటే పులి తిరిగే ఆ ప్రాంతంలో కనీసం ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవ సరం. అంతేకాదు పులి తన టెరిటరిలోకి వేరేపులిని అడుగు పెట్టనీయదు. అడవులు అంతరించిపోతుండడంతో జింకలు, దుప్పులు లాంటి గిట్టలున్న జంతువులే పులికి ఆహారానికి అవసరమయ్యే వన్యప్రాణుల సంఖ్య కూడా తగ్గిపోతున్నది. అందుకే అవి అప్పుడప్పుడు జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. దీనికితోడు వేట అదుపుఆజ్ఞ లేకుండాపోయింది. తుపాకులు కూడా వాడాల్సిన అవసరం కూడా తగ్గిపోయింది. పులికి ఆకలి అయినప్పుడు మాత్రమే వేటాడుతుంది. వేటాడిన జంతువును దశలవారీగా తింటుంది. దీన్నిగుర్తించి ఎండ్రిన్ లాంటి విషపదార్థాలను కలిపి పులిని మట్టుపెడుతున్నారు. మరికొందరు మేకనో, గొర్రెనో ఎరగా చేసి దాని కడుపుచుట్టూ ఎండ్రిన్ ఉన్న ప్లాస్టిక్‌సంచులను కట్టి అడవుల్లో నీటివనరులు ఉన్న ప్రాంతాల్లో కట్టివేస్తున్నారు. నీరు తాగడానికో లేక ఎరగా కట్టివేసిన జంతువు అరుపులు వినో వచ్చిన పులి దానిపై దాడిచేసి ఎండ్రిన్ వాతపడి మరణిస్తుంది. కరెంటుషాక్ ద్వారాకూడా పులులను హతమార్చుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-2019 మధ్య ఎనిమిది ఏండ్లలో 750 పులులు మరణించినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో ప్రకటించింది. వీటిలో ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మర ణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ ప్రకటించింది. ఆ ఎనిమిది ఏండ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173 పులులు, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో 7, తెలంగాణలో 5 మృత్యువాతపడ్డాయి. హైదరాబాద్ నడిబొడ్డులో నెహ్రూ జులాజికల్ పార్కులో పటిష్టమైన భద్రత మధ్యఉన్న పులిని చంపి తోలు, ఇతర విడిభాగాలు తీసుకుపోయారంటే ఎంతకు తెగిస్తున్నారో అర్థంచేసుకోవచ్చు. పాలక పెద్దలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. వన్యప్రాణుల అంతర్థానానికి కారణాలు తెలియనివికావు. అవసరం అనుకుంటే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను పర్య వేక్షించాల్సిన అధికారుల కార్యాలయాలు నగరాలకు పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. ఇతర దేశాలనుండి పులులను తీసుకురావడం ఆహ్వానించదగినదే. కానీమనదేశంలో ఉన్నపులులకు భద్రత కల్పించి వాటి ప్రాణాలను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకపెద్దలపై ఉంది. ●

## ఒక్క మాట

# ఆధునిక బానిసత్వంగా మానవ అక్రమ రవాణా

అంకం నరేష్

పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాలు పేదలను అక్రమ రవాణా ఉచ్చులోకి నెడుతున్నాయి. దుర్గామాత అవతారాలుగా కొలిచే ఆడబిడ్డలు సంతలో సరుకుల అక్రమ రవాణాకు బలవుతున్నారు. దేశంలో 80 శాతం అక్రమ రవాణా వ్యభిచారం చుట్టూ నడుస్తుంది. మిగిలిన 20 శాతం వెట్టిచాకిరి, భిక్షాటన, వివాహాలు మొదలైన వాటి కోసం జరుగుతున్నాయని అధ్యయనాలు చాటుతున్నాయి. కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు మానవ అక్రమ రవాణాను ఆపలేకపోతున్నాయి. దేశంలో ప్రతి గంటకి 8మంది చిన్నారులు తప్పిపోతున్నారు. నలుగురు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఇద్దరు అత్యాచారం బారినపడుతున్నారు. దేశంలో బాలికలు, మహిళలు, అక్రమ రవాణా పెడ ధోరణికి కళ్లెం పడడం లేదు. ఫలితంగా మహిళా సామాజిక భద్రత ఎండమావిగా మారింది. దేశవ్యాప్తంగా ఆడ, మగ పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా అక్రమరవాణా మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. మహిళలను వ్యభిచార రొంపిలోకి పిల్లల్ని వెట్టిచాకిరిలోకి దించుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం దేశంలో 2019-21 మధ్యకాలంలో 6111అక్రమ రవాణా కేసులు నమోదు చేయబడ్డాయి. 2021 ఏడాదిలో దేశంలో 2189 కేసులు నమోదు చేయబడ్డాయి. వీటిలో 87 శాతం కేసులకు మాత్రమే చార్జిషీట్ దాఖలు చేయబడ్డాయి. మానవ అక్రమ రవాణాలో తెలంగాణ మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఆ తర్వాత మహారాష్ట్ర, కేరళ, అసొం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మానవ అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. మన రాష్ట్రంలో 2021 యేడాదిలో 347 కేసులు నమోదు చేశారు. 98 శాతం కేసులలో చార్జిషీట్ నమోదు చేశారు. దేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ ప్రకారం 2021 సంవత్సరంలో




90113 బాలికలు 375058 మంది మహిళలు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో అదే యేడాదిలో 3214 మంది బాలికలు 9035 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. సెక్స్‌వర్కర్లు, బాలకార్మిక వ్యవస్థ, భిక్షాటన, ఇటుకబట్టీలు వస్త్ర పరిశ్రమ బీడీ పరిశ్రమల్లో వెట్టిచాకిరి, అవయవాల అమ్మకం, డ్రగ్స్ రవాణా కోసం ఈ అక్రమ రవాణా మరింత పెరుగుతున్నది. సమాజం అభివృద్ధి చెందుతున్నా మానవఅక్రమ రవాణా సమస్య సమిసిపోవడం లేదు సరికదా ఎక్కువ అవుతున్నది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక చట్టాలను విధానాలను అమలులోకి తెచ్చింది. ఆర్టికల్ 23(1) ప్రకారం భారత రాజ్యాంగం మనుషులు లేదా వ్యక్తుల అక్రమ రవాణా నిషేధించబడింది. అక్రమ రవాణా ముప్పుని ఎదుర్కోవడానికి సమగ్ర చర్యలు తీసుకోవడానికి క్రిమినల్ లా సవరణ చట్టం-2013 అలాగే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో 2012, బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు నూతన బాల కార్మిక సవరణ చట్టం2016, విద్యాహక్కు చట్టం 2009, బాలల న్యాయ చట్టం 2015 మొదలైన చట్టాలను అమల్లోకి తెచ్చిన మానవ అక్రమ రవాణా మిస్సింగ్ కేసులు తగ్గడంలేదు. జిల్లాస్థాయిలో మహిళల హెల్ప్‌డెస్క్, యాంటి ట్రాఫికింగ్ సెల్ అత్యవసర పరిస్థితులకు టోల్‌ఫ్రీ నెంబర్ 112, స్మార్ట్ పోలిసింగ్ వ్యవస్థల ఏర్పాటువలన కొంతమేర అక్రమరవాణా తగ్గినా సమస్య జటిలత పోలేదు. అక్రమ రవాణా ఉచ్చు నుండి అమాయక చిన్నారులను, మహిళలను రక్షించడం కీలకమైన అంశం. ఆదిశగా గుణాత్మక మార్పురావాలి. దీనిని అరికట్టే విధానంపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రాథమిక విషయాలపట్ల అవగాహనకల్పించాలి. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అట్టడుగువర్గాలకు సంపూర్ణంగా అందేలా చేయాలి. స్వచ్ఛందసంస్థలు క్రియాశీలపాత్ర పోషించాలి. వ్యవస్థీకృతసంస్కరణలుచేపట్టి బాలికలపట్ల మహిళలపట్ల సామాజిక దృక్పథాన్ని సానుకూలంగా మార్చినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ●

# హద్దులు దాటుతున్న రాజకీయ విమర్శలు!



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం లభించిన 1947 నుండి మన దేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ పరిపాలించే రాజకీయ పార్టీలు మారుతూ వచ్చాయి. కాని మొదటి యాభై సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటూ వచ్చింది. ప్రతిపక్షపార్టీలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉన్నా అవి నామమాత్రంగానే ఉండేవి. ఆ తరువాత జనసంఘ్ అదే భారతీయ జనతాపార్టీగా మారి బలమైన ప్రతిపక్షంగా మారింది. అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రతిపక్ష నాయకుడిగా దాదాపు 25 సంవత్సరాలు ఉన్నారు. ప్రధానిని కాని, అధికార పార్టీని కాని ఆయన విమర్శించేటప్పుడు అవి ఎంతో హుందాగా, భావయుక్తంగా, ఆచరణయోగ్యంగా, ఆలోచింప చేసేవిగా ఉండేవి. అంతేకాకుండా చలోక్తులతో కూడి ఉండేవి. అధికార పార్టీ సభ్యులు సైతం ఆనందంగా ఆస్వాదించేవారు. వాజ్‌పేయి విమర్శలకు, ఘాటుగా ప్రతివిమర్శలు చేయాలని కాంగ్రెస్ నాయకుడొకరు పూనుకుంటే ఇందిరాగాంధీ వారించింది. వాజ్‌పేయి విమర్శలు మనకు, మనదేశానికి మేలు చేస్తాయని చెప్పి వారించింది. ఆయన విమర్శలే కాకుండా ప్రశంసించిన సందర్భాలు కూడా ఉన్నాయి. 1971లో పాకిస్థాన్‌పై గెలిచినప్పుడు ఆ తరువాత 14 బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ఇందిరాగాంధీని కాంగ్రెస్ పార్టీని మెచ్చుకున్నారు. ఇది అప్పటి విమర్శల తీరు తెన్నులు. మరి ఇప్పుడు రాజకీయ నాయకుల విమర్శలు, తిట్లు బూతులుగా మారాయెందుకు? భాషా సంయుక్త ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డప్పుడు మొదటగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంటే 1956 నుండి 1982 వరకు కాంగ్రెస్ పరిపాలించింది. ప్రతిపక్ష పార్టీలు బలంగా లేకపోవడం చేత కాంగ్రెస్ విమర్శలకు గురికాలేదు. ఇక 1983 నుండి రెండు రాష్ట్రాలు విడిపోయేవరకు అనగా 2014 వరకు కాంగ్రెస్ పరిపాలిస్తే తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండేది. తెలుగుదేశం అధికారంలో ఉంటే కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండేది. విమర్శలు ఉండేవి. కాని తిట్లు, బూతులు ఉండేవికావు. ఎన్టీరామారావు పార్టీని స్థాపించినప్పుడు కాంగ్రెస్‌వారు వ్యక్తిగత విమర్శలు చేసేవాళ్లు. 'ముఖానికి రంగు పూసుకునే వాడికి రాజకీయాలెందుకు' అని. ఆ విమర్శలు కాంగ్రెస్ వాళ్లకే నష్టం చేశాయి అని చెప్పవచ్చు. ప్రస్తుత రాజకీయ నాయకుల విమర్శలు విషయమై ముందుగా ఆంధ్రప్రదేశ్‌కు వద్దాం. నలుగురైదుగురు నాయకులున్నారు. అందులో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నారు. ఆ మంత్రుల శాఖలు ఏమిటో ఎవరికి తెలియదు. కాని ప్రతిపక్షం వారిని బూతులతో తిట్టడంలో ఆరితేరినవారు. ఇక ఓ మహిళా మంత్రి అయితే తమ ముఖ్యమంత్రిని అన్న అని సంబోధిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉన్న ఎంత పెద్ద వారినైనా సరే ఏకవచనంతో విమర్శిస్తుంటుంది. ఇది ఆమె ప్రత్యేకత. మరి తన అనుచరులు ప్రతిపక్షం వారిని తిడుతుంటే ముఖ్యమంత్రి హుందాగా, చిరుమందహాసం ప్రదర్శిస్తుంటారు. ప్రతిపక్షం వాళ్లు ఏమాత్రం తీసిపోరు. వాళ్లు కూడా తిట్లు, బూతులు వాడటం సర్వసాధారణమైంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే కొంత వ్యత్యాసం ఉంది. సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ తిట్లలో సిద్ధహస్తులే. అధికార పార్టీకి దీటుగా, ఘాటుగా కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు కూడా తిట్లలో ఆరితేరినవారే. సభలు, సమావేశాలు మొదలవగానే అధికారపార్టీ అయితే ప్రతిపక్షాలపైన, ప్రతిపక్షాలైతే అధికార పార్టీ నాయకులపై తిట్లపరంపర యధేచ్ఛగా కొనసాగుతుంటుంది. ఒకప్పుడు మంచినీళ్ల బావి దగ్గర మహిళలు తిట్టుకునేవారు. కానీ బూతులు మాట్లాడేవారు కాదు. టీవీలలో, పత్రికలలో రాజకీయ నాయకుల తిట్లు, బూతులు విని పిల్లలు కూడా నేర్చుకుంటారని కొంత మంది జాగ్రత్తపడుతున్నారు. ఇంతకుముందు ముఖ్య మంత్రులు తమ సహచరమంత్రులు, ఎమ్మెల్యేలు ఏవిధంగా ప్రజలకు సేవ చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. అటువంటి వారికి విలువ,ప్రాధాన్యం ఇచ్చేవారు. కాని ప్రస్తుతం పరిస్థితులు మారాయి. తనను కాని, అధికార పక్షాన్ని కాని విమర్శించే వారిని ఘాటుగా ప్రతి విమర్శించేవారిని, తిట్లు, బూతులు ప్రయోగించేవారిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందువల్ల తమ మంత్రులపై ఈగ, దోమలు వాలినా కూడా అప్రమత్తమై దండయాత్ర చేసేమంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంటున్నారు. ప్రజాసేవ అనేది తెరమరుగయింది. ఈ విమర్శలు, తిట్లు, బూతులు పోవాలంటే ఏంచేయాలి. కార్పొరేటర్‌లు అయినా, ఎమ్మెల్యేలు అయినా, ఎంపిలైనా పోటీ చేసేటప్పుడు నామినేషన్ పత్రాలపైన ఓ పేరాను కలపాలి. 'నా పదవీ కాలంలో ఎప్పుడైనా, ఎక్కడైనా సభలలో కాని, సమావేశాలలో కానీ తిట్లను బూతులను వాడను అని' అయినా కూడా అటువంటి అసహ్యమైన పదప్రయోగాలు వాడితే గౌరవ న్యాయమూర్తులు సుమోటో కేసు కింద కేసు బుక్ చేయాలి. ఒకటి, రెండు సార్లు చూసి మూడవసారి వారిని పదవి నుంచి తొలగించాలి. ఈ మధ్య మన ప్రజాస్వామ్య దేవాలయం వంటిదైన అసెంబ్లీలో కూడా పనికిరాని భాషను వాడుతున్నారు. అందుకే వీటన్నింటిపై కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఈ తిట్లను బూతులను అంతమొందించలేం. అప్పుడే మన ప్రజాస్వామ్యానికి ఓ గౌరవం ఉంటుంది. ●



(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి సంఘం)

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


జేసీబీతో మట్టిని తరలిస్తున్న అధికార పార్టీ నేతలు

# గుంటూరు వార్త

## మట్టి మాఫియా

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** అధికారుల వైఫల్యం, ప్రజా ప్రతి నిధులమనే ధైర్యంతో మట్టి మాఫియా జోరుగా సాగిస్తున్నారు. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో నీటి నిల్వలు ఉండే విధంగా నల్లచెరువు ఉంది. చెరువులోని కత్తువలో మట్టి తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. గత రెండు రోజుల నుంచి రెండు జేసీబీలు, 20 ట్రాక్టర్లతో మట్టిని పొలాలకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌ను రూ. 400 నుంచి 500

**అనుమతులు లేకుండా నల్లచెరువు కత్తువ మట్టి తరలింపు**
**సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు**

వరకు రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు మట్టి మాఫియాపై పడ్డారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు ఆ వైపు కూడా వెళ్లని పరిస్థితి. ప్రజా ప్రతినిధులమనే ధైర్యంతో మట్టి మాఫియాకు తెరదీస్తున్నారు. గ్రామ పరిరక్షణ కోసం పని చేయాల్సిన ప్రజాప్రతినిధులే అక్రమ మట్టి తరలింపునకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ నల్లచెరువులో మట్టి తరలింపుపై ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్‌ను వివరణ కోరగా.. చెరువులో మట్టి పూడిక తీసి కట్టమీద వేసేందుకు గ్రామ పంచాయతీలో తీర్మానం చేస్తామని, అమ్ముకోవడానికి తీర్మానం చేయమని నిర్మోహమాటంగా తెలిపారు. గత రెండు రోజుల నుంచి మట్టి తవ్వకాలు గ్రామ సర్పంచ్ తనయుడు లాజరు చేస్తున్నాడని తెలిపారు. మట్టి తరలింపు విషయంపై ఉన్నతాధికారులు ఆదేశిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## 31మంది ఎంపిలతో ప్రత్యేకహోదా సాధించడానికి ఇప్పడైనా కృషిచేయాలి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం రాజ్యసభలో నెగ్గాలంటే వైసీపీ ఎంపీల మద్దతు అవసరం అవుతుందని ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్‌చేసి కేంద్రం సానుకూలంగా స్పందించేలా 31మంది వైసీపీ ఎంపీలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళు కావస్తున్నా రాష్ట్రానికి కేంద్రం చేసిందేమిటని ఒక్కసారి ప్రశ్నించుకోవాలని రాజధానిపై స్పష్టం లేదు, పోలవరానికి నిధులు, దుగ్గరాజపట్నం పోర్టు పెట్రో కారిడార్, పరిశ్రమల ఏర్పాటు, విశాఖ, చెన్నై కారిడార్ వంటి వాటిల్లో మార్పులేదని తదితర అంశాలపై ఇప్పటికైనా ప్రత్యేకదృష్టి పెట్టాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# తప్పుడు ఆరోపణలు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టను

**-నాపై అవాస్తవ ప్రచారం చేసేవైకాపా నేతలు, సంస్థలపై 8 కేసులు దాఖలు చేశా**
**-తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**మంగళగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టనని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కి నిధులు మంజూరు చేయించి స్కామ్‌కి పాల్పడ్డారని తనపై నిరాధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్‌రెడ్డిపై, స్కిల్ స్కామ్‌పై ఈడి కొరడా అంటూ అభూతకల్పనతో కథనం రాసి తన పరువుప్రతిష్టలకు భంగం కలిగించిన పత్రికపై మంగళగిరి అడిషనల్ మున్సిప్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు నారా లోకేష్ దాఖలు చేశారు. ఆయా కేసులకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నియంత జగన్‌కు మూడు కోరికలున్నాయి, అందులో మొదటిది తల్లి, చెల్లిని గెంటేయడం, రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశారు. ఇక మూడోది చంద్రబాబుని, తనను ఏదో ఒక తప్పుడు కేసుల్లోనైనా ఒక్క రోజైనా అరెస్టు చేయించడం ఇది సాధ్యం కాలేదు, అందుకే తనపై తప్పుడు ఆరోఫణలు చేస్తున్నారని అన్నారు. జగన్‌లా తాను అవినీతి చేయలేదు, నీతిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను. మాపై వందల ఆరోపణలుచేసి నిరూపించలేకపోయారు. ఇప్పటివరకు వైసీపీ చేసిన పింక్ డైమండ్ మాయం, టిడిపి ప్రభుత్వ హాయంలో 6లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన్‌సైడర్ ట్రేడింగ్, ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లలో ఏ ఒక్కదానిలో ఒక్క ఆధారము బయటపెట్టలేదు. ఒక్క కేసు నిరూపించలేదని విమర్శించారు. తన పిన్ని చనిపోతే తనపై చాలా ఘోరమైన ఆరోఫణలు వైసీపీ చేసిందని, తన తల్లి, భార్య, కొడుకు దేవాన్ష్‌ని కూడా ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఐటి ఇన్సెంటివ్‌లు ఇచ్చానని ఆరోపించారని, విశాఖ ఎయిర్ పోర్టులో 25లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా దాదాక మా కుటుంబపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేకపోయారు. ఇదీ మా నీతి-నిజాయితీకి నిదర్శనం, భారతదేశంలోనే ప్రతిఏటా ఆస్తులు ప్రకటించే ఏకైక కుటుంబం మాదని చెప్పుకొచ్చారు. జగన్‌లా త ండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని దోచుకోలేదని, ఉదయం ఏదైనా కంపెనీకి భూమిస్తే సాయంత్రం జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించలేదని, తప్పులు చేసిన జగన్‌లా 16నెలలు జైలు కెళ్ళలేదని, జగన్‌ది జైలు లైఫ్..నాది కాలేజి లైఫ్...జగన్‌కి జైలు మేట్స్ ఉంటే నాకు క్లాస్‌మెట్స్ ఉన్నారని ఎద్దేవ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టిడిపి కేడర్‌ను ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సంస్థలపైనా న్యాయపోరాటం కొనసాగుతుందన్నారు. తప్పుడు వార్తలు రాయాలన్నా..అవాస్తవ ప్రచారం చేయాలన్నా ఒక్కొక్కడూ భయపడేలా చేస్తానని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో సాక్ష్యాలు, ఆధారాలతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేల బండారం బయటపెడుతున్నా, ధర్మవరం కేటుగాడి బండారం ఆధారాలతో సహా బయటపెట్టానని చెప్పారు. విజయసాయిరెడ్డి మాపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారు. జగన్ సీఎం, ఆయన బాబాయ్ సుబ్బారెడ్డి టిటిడి చైర్మన్, వీరి దగ్గర ఆధారాలు ఉంటే పింక్ డైమండ్ గుట్టురట్టుచేయాలి కదా! తిరుమల వెంకటేశ్వరస్వామిని కూడా రాజకీయాలకు వాడుతున్న నీచులు వైకాపా వాళ్ళని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాన్ష్ ప్రతి పుట్టినరోజుకి తిరుమలలో అన్న దానానికి ఇప్పటివరకు రూ. 3కోట్లు దానం చేశాం. మాపైనే ఆరోపణలు చేశారంటే ఏమనుకోవాలని మండి పడ్డారు. అమరావతిలో లిటిగేషన్‌లో ఉన్న ల్యాండ్‌లో పేదలకి ఇళ్ళ పట్టాలు ఎలా ఇస్తాడు? మేం అధికారంలోనికి వస్తే అన్ని ర కాల మౌలిక వసతులతో పేదలకు ఇళ్ళు కట్టిసా ం...మంగళగిరిలో గెలవబోయేది టిడిపినే అందరి సంక్షేమం చూసే బాధ్యత నాదేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, సీనియర్ నాయకులు తోట సాంబశివరావు, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రౌడీలా రాజ్యం

**: దేగల ప్రభాకర్**

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పుంగనూరులో టిడిపి శ్రేణులపై వైసీపీ కార్యకర్తల రాళ్ళదాడిని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తె లుగుదేశం పార్టీ కార్యకర్తలు అనేకమంది తీవ్ర గాయాలపాలయ్యారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాగా వైసీపీ గూండాలు వ్యవహరించడతోపాటు, తెలుగుదేశం కార్యకర్తలపై భౌతికదాడులకు తెగబడ్డారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మీరు ఎన్ని దాడులు చేసినా చంపినా, కారులను ధ్వంసం చేసినా మా బాధ్యత మేం నెరవేరుస్తామన్నారు. ఇంత విధ్వంసం జరుగుతునా పోలీసులు వారిని కట్టడి చేయకుండా చోద్యం చూశారని మండిపడ్డారు. టిడిపి కార్యక్రమం జరుగుతుండగా వైసీపీ కార్యకర్తలకు జెండాలు పట్టుకొని అక్కడకు రావడం ఉద్దేశ్యం ఏమిటని ప్రశంసించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ప్రజలు తిరగబడితే వైసీపీ అండ్ కో ఈ రా ష్ట్రం నుంచి పారిపోతుంది. పుంగనూరులో జరిగిన విద్వాంసానికి వైసీపీ మరియు పోలీసుల కారణమన్నారు. టిడిపి జెండాను చూస్తేనే వైసీపీ నేతలు వణుకుతున్నారన్నారు. వైసీపీ బరితెగించి టిడిపి కార్యకర్తలపై దాడికి పాల్పడుతున్నవారు భవిష్యత్తులో చింతించే రోజు వస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్ అక్రమాలు, అఘాయిత్యాలు, దురాగతాలు పరాకాష్టకు చేరాయి, రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.



## 'పాలుపట్టడంలో అపోహలు తొలగించండి'

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తల్లిపాలు పడితే అందం పోతుందన్న అపోహలను తొలగించుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రసూతి వార్డులో శుక్రవారం నర్సింగ్ విద్యార్థినులు లఘు నాటికను ప్రదర్శించారు. తల్లిపాల ప్రత్యేకత, ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేసే విధంగా విద్యార్థునులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుందని ఆయన చెప్పారు. శిశువు పుట్టిన ఆరగంట నుంచి గంటలోపు తల్లిపాలు ఇవ్వాలన్నారు. మురుగు పాలను ఇవ్వడం వల్ల తల్లికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. అనంతరం నర్సింగ్ విద్యార్థినులు చేసిన లఘు నాటిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డిఎస్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, నర్సింగ్ ట్యూటర్స్ వెల్లంపల్లి పద్మజ, ఎల్ అరుణకుమారి, జె. అనసూయమ్మ, షేక్ తాజున్నిసాట పాల్గొన్నారు.



## కాపుల అభ్యున్నతికి కృషిచేస్తున్న తెలంగాణ సిఎం

**-ఏపి బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ తోట**

**గుంటూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పుకాపుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ సీఎం కేసిఆర్ సౌత్ ఇండియా సెంటర్ ఫర్ కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించడం పట్ల కాపులు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కాపు సంఘాల సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో జంట నగరాల్లోని వివిధ కాపు సంఘాల నేతలు స్థల కేటాయింపుకు విశేష కృషిచేసిన తోట చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక జనాభా ఉన్న కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపుల అన్ని రంగాల్లో వెనకబాటుకు గురయ్యారని ఆందోళన వ్యక్తంచేశారు. టిడిపి, కాంగ్రెస్, వైసీపీలు ఎన్నికల సమయంలో కాపులను ఓటు బ్యాంకుగా వాడుకొంటూ వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాపుల సమస్యలను అర్థం చేసుకున్న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని స్పష్టంచేశారు. హైదరాబాద్ నడిబొడ్డున హైటెక్ సిటీ సమీపంలో సౌత్ ఇండియా సెంటర్ ఫర్ కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎంతో విలువైన 6.87ఎకరాల భూమిని కేటాయించినందుకు తెలంగాణ సీఎం కేసీఆర్‌కు కాపులు ధన్యవాదాలు తెలుపుతూ బిఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. తొలుత కాపు సంఘాల నేతలు తోట చంద్రశేఖర్ ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాపు సంఘాల సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు దాసరి రంగారావు, కూకట్‌పల్లి కాపు సంఘం అధ్యక్షులు భరత్, కూకట్‌పల్లి కాపు సంఘం ప్రముఖులు బసల శ్రీనివాస్, కెఎస్ఎన్ మూర్తి, హెచ్ఎన్ మూర్తి ,పలు కాపు సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పుంగనూరులో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి గర్హనీయం

**-గుంటూరులో తెదేపా నేత నజీర్ ఆధ్వర్యంలో ధర్నా**

గుంటూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి: పుంగనూరులో చంద్రబాబు, తెదేపా కార్యకర్తలపై వెకాపా శ్రేణుల దాడిని ఖండిస్తున్నామని గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నశీర్ పేర్కొన్నారు. ఈమేరకు పార్టీ నేతలు, కార్యకర్తలతో జిన్నా టవర్ సెంటర్ సమీపంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నశీర్ మాట్లాడారు. సిఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు.. తెదేపా నాయకుల ప్రతి రక్తపుబొట్టుకు మూల్యం చెల్లించక తప్పదన్నారు. వైకాపాను ప్రజలు బంగాళాఖాతంలో కలిపివేస్తాన్నారు. పోలీసులు లేకుండా రాజకీయం చేసి చూపిస్తే .. తెదేపా తన సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. తెదేపాకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఉన్మడి చిత్తూరు జిల్లాలో వైకాపా దాడులు చేస్తోందన్నారు. వారు దాడులు చేస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. బాధ్యులపై డిఎస్పీ, సిఐను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాల్లో దుస్తుల పంపిణీ

**-ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్**

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిజిహెచ్ ప్రసూతి వార్డులో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో తల్లిపిల్లలకు పండ్లు బిస్కట్లు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తల్లులు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డిఎస్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, గైనాకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జయంతి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, క్లబ్ అధ్యక్షురాలు డిఎస్ గీత, కార్యదర్శి చెన్నుపాటి సత్యశ్రీ, ఈఎస్ఓ జయశ్రీ పాల్గొన్నారు.




**CLASSIFIEDS** (వార్త VAARTHA CLASSIFIEDS)

**CHANGE OF NAME**

★ I SYED BEGUM JANI (old name)w/o Shaik Basha, R/o Dno-14-5-88/80, Vijayalaxmi puram, Bapatla -522101. Changing my name from Syed Begum Jani (old name) to Shaik Begum Jani (new name)Hence forth iam being called as **SHAIK BEGUM JANI** for all purposes. **(Ro.No.19879)**

★ **I, SHAIK BEGUM JANI** H.No-14-5-88/80,ward-31, vijayalaxmipuram, Bapatla, AP, My Husband name Syed Basha to **SHAIK BASHA** has changed for all purposes. **(Ro.No.19895)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# డబ్బులో పడ్డాయోచ్!

**- విస్తరణ పనులు ముందుకెళ్తున్నట్లేనా!!**
**- కోర్టుకు వెళ్ళినవారి ఖాతాల్లో కూడా నగదు జమ**
**- ఈసారి విస్తరణ తప్పదంటున్న ప్రజలు**

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** పట్టణంలో నిర్వహించ తలపెట్టిన రోడ్ల విస్తరణకు గృహ యజమానులు ఎక్కువ శాతం మంది తమ అంగీకారాన్ని తెలిపినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రోడ్ల విస్తరణలో గృహాలు, స్థలాలు కోల్పోయే యజమానులకు మునిసిపల్ అధికారులు వారి ఖాతాల్లో నగదును బదిలీ చేశారు. సుమారు 53మంది లబ్దిదారుల ఖాతాల్లో నగదు బదిలీ అయినట్లు తెలిసింది. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఎట్టి పరిస్థితుల్లో రోడ్ల విస్తరణ జరగాల్సిందేనని గట్టిగా పట్టుపట్టడంతో ఈసారి ఎట్టకేలకు విస్తరణ పనులు ముందుకు వెళతాయనే నమ్మకం ప్రజల్లో కలుగుతుంది. విస్తరణ పనులకు సంబంధించి తమకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదంటూ సుమారు 66మంది రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు భవన యజమానుల గ్రీవెన్స్‌ను స్వీకరించి వారికి పరిష్కార మార్గాన్ని సూచించాలని ఉత్తర్వులను విడుదల చేసింది. దీంతో ఈసారి కూడా రోడ్ల విస్తరణ జరగదనే అనుమానం కలిగింది. అయితే ఎప్పుడైతే భవన యజమానుల ఖాతాల్లో నగదు పడ్డాయో దీంతో మళ్ళీ విస్తరణ పనులు జరుగుతాయనే ఆశ చిగురించినట్లయింది. విచిత్రమేమంటే హైకోర్టుకు వెళ్ళిన వారి ఖాతాల్లో కూడా నగదు జమ అయినట్లు తెలిసింది. అంటే కోర్టును ఆశ్రయించిన వారు కూడా విస్తరణకు ఒకే చెప్పినట్లుగా తెలుస్తుంది. దీనిపై అధికార ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు, సవాళ్ళు ప్రతిసవాళ్ళు విసురుకొన్నారు. వీరి ఇరువురి ప్రకటనలు విన్నటువంటి పట్టణ ప్రజానీకానికి అసలు ఏం జరుగుతుందో కూడా అర్థం కాలేదు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాత్రం తాను ఎన్నికల సందర్భంలో ప్రజలకు వాగ్దానం చేశాను. వాగ్దానాన్ని నిలబెట్టుకోవాల్సిందే, వాగ్దానం నిలబెట్టుకొనేందుకు ఎందాకైనా వెళ్ళాల్సిందేనని పట్టుపట్టడంతో విస్తరణ జరిగి తీరుతుందనే నమ్మకం పట్టణ ప్రజల్లో కలుగుతుంది. ఇక కోర్టును ఆశ్రయించినవారు ప్రస్తుత పరిస్థితులను ఎటువైపుకు తీసుకెళ్తారో వేచి చూడాల్సి ఉంది. ఇక వారం పది రోజుల్లో విస్తరణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్తాపన చేస్తారని పార్టీ నాయకులు చెప్తున్నారు.


నగదు ముట్టినట్లు సంతకాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది




## నేడు ఎస్ఆర్ఎంలో దౌత్య,విద్యావేత్తల సమావేశం

**-అంతర్జాతీయంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చాగోష్టి**

**మంగళగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు,దౌత్య,విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరగనుంది.యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ విభాగం ఈ సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.13దేశాల నుంచి రాయబారులు,విద్యా నిపుణులు సమావేశానికి హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సమాచార కమిషనర్ పి.శామ్యూల్ జొనాథన్ గౌరవ అతిథిగా కార్యక్రమానికి హాజరవుతున్నారు.ఈ సందర్భంగా ఉన్నత విద్యావకాశాలు,విద్యా సంబంధ అభివృద్ధిపై ప్రత్యేక చర్చాగోష్టి నిర్వహించనున్నారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని,యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పేరున్న విద్యా నిపుణులు కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర పేర్కొన్నారు.

## అంగలకుదురులో 4వ రోజు భవిష్యత్ పై గ్యారెంటీ ప్రచారం



**తెనాలి, ఆగస్టు 4, ప్రభాత వార్త :** గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇటీవల మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోలో 6అంశాల ద్వారా మహిళలకు, యువతకు, రైతులకు వనగూరే ప్రయోజనాలను వివరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో 4వ రోజు శుక్రవారం గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి పార్టీ నాయకులు మహిళలకు సంక్షేమాన్ని పంచే ఆరు అంశాలను విస్తృతంగా ప్రచారం చేశారు. జగన్మోహనరెడ్డి పాలనలో అన్ని సామాజిక వర్గాల ఏదో విధంగా ఇబ్బందులు ఎదుర్కొనకడం తప్పడం లేదని, ఈ అంశాన్ని కొందరు బహిరంగంగా చెబుతున్నారని, కొందరు లోపల బాధపడుతున్నారని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయ కర్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో గ్రామంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ అనూహ్య స్పందన లభిస్తుందని గ్రామ పార్టీ నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మీ, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, గణేష్‌యాత్ కన్వీనర్ వీరవల్లి మురళి, గొల్లపూడి సాయిగిరి బొద్దులూరి వేణు, మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు, కనగాల పిచ్చయ్య, శ్రీను, కరణం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల పాటు మన గ్రోమోర్ లైసెన్స్ సస్పెండ్

**మండల వ్యవసాయాధికారి వెంకట్రావు**



**కొల్లిపర, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలో మన గ్రోమోర్ ఎరువుల షాపును మండల వ్యవసాయాధికారి వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులను..ఎరువులను పరిశీలించారు.లైసెన్స్ తో పాటు స్టోర్ సర్టిఫికెట్లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మన గ్రోమోర్‌ను లైసెన్స్‌ను వారం రోజుల పాటు సస్పెండ్ చేసినట్లు చెప్పారు.మన గ్రోమోర్‌లో ఎరువులకు సంభందించి బిల్లులో ఉన్న బ్యాచ్ నెంబర్లకు బౌతికంగా ఉన్న బస్తాల బ్యాచ్ నెంబర్లకు తేడాను గుర్తించడం జరిగిందన్నారు.ఈ బిల్లులో కంపెనీ వారు సరి చేసినప్పటికీ ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించిన కారణంగా ఎరువుల లైసెన్స్‌ను సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

## ప్రతి చిన్నారికీ నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలి



**కొల్లిపర,అగస్టు 4 ప్రభాతవార్త:** ప్రతి చిన్నారికీ నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపిపి పద్మావతి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.మండల వైద్యాధికారి లక్ష్మీసుధ మాట్లాడుతూ మండంలోని 57 అంగన్‌వాడీ కేంద్రాలలో 39 పాఠశాలల్లో ఈ నెల 10 తేదీన ఆరోగ్య సిబ్బంది పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయనున్నట్లు చెప్పారు.సమావేశంలో ఎంపిడిఓ చంద్రమోహన్,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు వివిధ శాఖాధికారులు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి**



**కొల్లిపర,అగస్టు 4 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలలో కార్యకర్తలు..నాయకులు కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అత్తోటలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యయాత్ర కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా ఎక్కడా అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.అత్తోట గ్రామంలో తిరుగుతూ మహిళలకు మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను సాంబిరెడ్డి వివరించారు.కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,వరికూటి సోమయ్య,ఆళ్ళ వీరారెడ్డి,దేశబోయిన పోతురాజు,కొఠారు అంజనేయులు,యర్రు కృష్ణార్జున,తులిమిల్లి అమ్మారావు,కొల్లి కోటిరెడ్డి,దేశబోయిన అయ్యప్ప,చిక్కాల సామ్యూల్,దాసరి నర్సయ్య,గోళ్ళ ప్రసాద్,కమతం సాంబయ్య,ఉయ్యూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష యువగళం పాదయాత్రను జయప్రదం చేద్దాం



**దాచేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేద్దామని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివసారావు అన్నారు.నారాయణపురంలోని సిపిఐ కళ్యాణ మండపంలో శుక్రవారం తేదేపా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో ఈనెల 8వ తేదిన జరగబోయే నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేసేందుకు అందరూ సిద్దమవ్వాలని యువగళం పాదయాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఈ కార్యాక్రమంలో పాల్గోని విజయవంతం చెయ్యాలని తెలుగుదేశం నాయకులకు,కార్యకర్తలకు యరపతినేని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ సర్వసభ్యసమావేశంలో దాచేపల్లి మండల,టౌన్,మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఏ.పి.రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఉచిత కప్యూటర్ శిక్షణ


**పిడుగురాళ్ళ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ మరియు పరిసరప్రాంత ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఎన్.అయ్యూబ్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఏ.పి.స్టేట్ ఉర్దూ అకాడమీ స్కిల్ డెవలప్‌మెంట్ వారితో కలసి ముస్లీం మైనారిటీ అభ్యర్ధులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ 3నెలలపాటు కల్పిస్తున్నట్లు పిడుగురాళ్ళ సెంటర్ ఇంచార్జ్ షేక్ జానీ మియా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సు నేర్చుకునేవారు 10వ తరగతి తేదా తత్ సమాన ఉర్దూ దృవపత్రం కలిగి ఉండి 40సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉన్న ఆశక్తి కలిగిన అభ్యర్దులు వెంటనే పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు ఎదురుగా ఏరువాక సీడ్స్ పక్కన సాయి తేజ మెడికల్స్ పైన ఉచిత కంప్యూటర్ శిక్షణా మరియు లైబ్రరీ కలదని పేర్ల నమోదు ఈనెల 17వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు సెల్ నంబర్ 8142209991,9290583891ను సంప్రదించాలని షేక్ జానిమియా తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**



**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నియోజకవర్గ పరిశీలకుడు అన్నాబత్తుని సదాశివరావు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం వైకాపా మాత్రమేనని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. పేదలకు మంచి చేయాలనే ఆలోచన ఆ ప్రభుత్వాలకు కలగకపోవడం శోచనీయమన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు ఒక మంచి దారి చూపాలనే ఉద్దేశంతోనే గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు నిధులు కేటాయించి అవసరమైన పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి అని నమ్మిన వైకాపా ప్రభుత్వం గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటసుబ్బారావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన మాగులూరి నాగార్జున అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏ కస్టమైజ్డ్ గైట్ అసిస్టివ్ డివైజ్ ఫర్ ఫూట్ డిపార్మిటీ డిజార్డర్స్ యూజింగ్ ఆప్టిమైజ్డ్ 3డీ ప్రింటింగ్ ప్రాసెస్ పారామీటర్స్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మెకానికల్ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గమని సురేష్ గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. పీహెచ్‌డీ పొందిన మాగులూరి నాగార్జునను వర్సిటీ వీసి పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## సమాజ సేవ చేయాలి



**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు సమాజ సేవ చేయాలని, దాని ద్వారా సమాజానికి ఎంతో కొంత మేలు చేసినవారమవుతామని అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. స్థానిక అర్బన్ స్టేషన్‌లో పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ వ్యవస్థపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 13వ తేదీన బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో పాల్గొని సిఐని కోరారు. బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామి ఇచ్చారు.

## ప్రతి న్యాయ విద్యార్థి సోషల్ ఇంజనీరే!


**- ఎపి హైకోర్టు అడ్వకేట్ ఎన్.శ్రీనివాసరావు**



**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** న్యాయ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి సోషల్ ఇంజనీరేనని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ, ఏపి హైకోర్టు అడ్వకేట్ ఎన్.శ్రీనివాసరావు అన్నారు.చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని లా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో న్యాయ విద్య - కొత్త మార్గాలు అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడ్వకేట్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజు సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్ళతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వల్ల న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. క్రిమినల్, సివిల్ మాట్రిమోనియల్, కమర్షియల్, లేబర్, వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం..అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**



**కొల్లిపర,అగస్టు 4 ప్రభాతవార్త:** సంక్షేమం..అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయం..3 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.స్థానిక నేతలతో కలసి శివకుమార్ ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు గత నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధిని..ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహా:న్‌రెడ్డి కే దక్కిందన్నారు.కార్యక్రమాలలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ పిల్లి రాధిక గంగాధర్,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,తెనాలి మార్కెట్ యార్డు డైరెక్టర్ భట్టిప్రోలు వెంకటలక్ష్మీ శ్రీనివాస్,ఎంపీటీసీలు శ్రీలత,చిలువూరు ఝాన్సి,కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,అడపా నారాయణరెడ్డి,అన్నవరపు రమేష్,జొన్నల శివారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,జొన్నల అమ్మిరెడ్డి,కూరపాటి రవిశేఖర్‌రెడ్డి,అద్దంకి వేణుగోపాల్,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,కళ్ళం వెంకటప్పారెడ్డి,మంద్రు రాజు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు వెలుగులోకి తెస్తే దాడులు చేస్తారా

**మాజీ మంత్రి ఆలపాటి**



**తెనాలి, ఆగస్టు 4, ప్రభాత వార్త :** నదుల అనుసంధానం ద్వారా రైతాంగ ప్రయోజనాలను రాష్ట్ర వ్యాప్తంగా కాపాడాలన్న సంకల్పంతో వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న తెలుగుదేశం అధినేతపై చంద్రబాబునాయుడు కర్రలతో, రాళ్ళతో దాడులకు పాల్పడటం హేమయమైన చర్య అని వాస్తవాలు వెలుగులోకి తెస్తే దమ్మున్న ప్రభుత్వమైతే లోపాలు సరిదిద్దుకోవాలి కాని, ప్రతిపక్షాలపై దాడులు చేయడం కుసంస్కారమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చంద్రబాబుపై జరిగిన దాడిని నిరశిస్తూ రోడ్డెక్కారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై వైసిపి గుండాలు కర్రలు, రాళ్ళతో దాడికి దిగడం అమానుషమంటూ గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ సెంటర్ వంతెనపై మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రహదారి కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేశారు. అనంతరం సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబుపై రాళ్ళదాడి జగన్మోహనరెడ్డి నిరంకుశ పాలనకు పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు గొంతెత్తకుండా దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తూ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిందని, ప్రశ్నించే ప్రతిపక్షాలపై దాడులు మాత్రం జరుగుతున్నాయన్నారు. నదుల అనుసంధానం ద్వారా బొట్టు నీరు వృదా కాకుండా రైతాంగ ప్రయోజనాలకు ఎలా వినియోగించుకోవాలో అర్థమయ్యే విధంగా ప్రజలకు ప్రాజెక్టుల అంశాన్ని చంద్రబాబు వివరిస్తుండటం జగన్మోహనరెడ్డి తట్టుకోలేకపోతున్నారని, అందుకే దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చి తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు దాడులనే ప్రోత్సహిస్తున్నారన్నారు. పోలీసు యంత్రాంగం రాష్ట్రంలో అధికార పక్షం వాళ్ళు దాడులు చేస్తుంటే ప్రేక్షపాత్ర పోషిస్తున్నాయని ఇది సమంజసం కాదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలన్ని విచ్చిన్నం చేశారని, రాష్ట్రంలో మద్యం, ఇసుక, మట్టి దోపిడి, దాడులు, గంజాయి, జూదాలు వీటిలోనే అభివృద్ధి కనిపిస్తుందని ఎద్దేవ చేశారు. శాంతియుతంగా జీవించే ప్రజలను భయపెట్టి పాలన సాగిస్తున్న జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాపోరాటాలు చేస్తామన్నారు. తెలుగుదేశం సామాన్య ప్రజలను కాపాడేందుకు ప్రజల కోసం పోరాటాలు యదాతదంగా కొనసాగిస్తున్నారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, వేమూరి శేషగిరిరావు, ఖుద్దూస్, తాడిబోయిన హరిప్రసాద్, రమ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు, మాజీ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరారవు, జెట్టి రేణుక, జొన్నాదుల మహేష్, కుదరవల్లి శ్రీనివాసరావు, గిరి గణేష్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణా డెల్టాలో 5 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయం నిర్వీర్యం

**జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**తెనాలి, ఆగస్టు 4, ప్రభాత వార్త :** ప్రభుత్వ అసమర్ధత చేతగాని తనం వల్ల కృష్ణా డెల్టాలో ఐదు లక్షల డెబ్బది వేల ఎకరాల వ్యవసాయం నిర్వీర్యం చేశారని, పంట కాల్వలు, మురుగు కాల్వల మరమ్మత్తుల విషయంలో జగన్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అనేక చోట్ల రైతులే సొంతంగా డబ్బులు పోగేసుకుని కాల్వలు బాగుచేసుకునే దుస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి యువకుడిగా తన నాయకత్వం ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతారని భావించి, గత ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, కానీ ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేసి అసమర్ధపాలనతో రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలు, బాధలు ప్రభుత్వం విస్మరించిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఏపాటి ధైర్యం లభించడం లేదు. కృష్ణా, గోదావరి, డెల్టా ప్రాంతాల్లో పంట కాల్వలకు కనీస మరమ్మత్తులు లేవని, లాకుల గేట్లు తుప్పుపట్టి కనిపిస్తున్నాయని, కాల్వ గేట్లకు మరమ్మత్తులకు కనీస నిధులు కూడా కేటాయించిందన్నారు. కాల్వలకు నీరు వదిలే ముందు ముందస్తు జాగ్రత్తలు కూడా తీసుకోలేదన్నారు. ఈ అసమర్ధ విధానాలతో డెల్టా ప్రాంతంలో ఐదు లక్షల డెబ్బది వేల ఎకరాల వ్యవసాయం సాగు అగమ్యఘోచరంగా మారిందన్నారు. గత మూడేళ్ళుగా అధిక వర్షాలు, తుఫానుల వల్ల రైతాంగం పంటలు నష్టపోయారని, ప్రభుత్వం వారిని ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. కౌలు రైతుల బాధలు వర్ణణాతీయంగా ఉన్నాయన్నారు. డెల్టాలో 243పనులకు రూ.21కోట్లను నీటి తీరువా ద్వారా రైతుల దగ్గర వసూలు చేయాలని చూశారని, రైతుల నుండి డబ్బు రాకపోయే సరికి ప్రభుత్వం ఆ పనులకు నీళ్ళొలేసిదని ఆరోపించారు. బటన్ నొక్కి రైతులకు భరోసా ఇస్తున్నామని, మేలు చేస్తున్నామని, మోసపూరిత మాటలు చెప్పి ఎంతో కాలం రైతులను నమ్మించలేరన్నారు. ఈ క్రాఫ్ అంటూ రైతులను క్షేత్రస్థాయిలో దోచుకుతిన్నారని ఆరోపించారు. వేల కోట్ల అప్పులు తెచ్చి ఎవరికి మేలు చేస్తున్నారో చెప్పాలన్నారు. జిల్లాల విభజన సమయంలో అన్ని అర్హతలు ఉన్న తెనాలికి సరైన గుర్తింపు లభించలేదన్నారు. 120సంవత్సరాల చరిత్ర కలిగిన తాలుకా జూనియర్ కాలేజి మూతపడే పరిస్థితి ఈ పాలకుల తీరు వల్ల ఏర్పడిందన్నారు. ఈ విషయం తనను ఎంతో కలచి వేసిందని ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో మాట్లాడి ఎందుకు అడ్డుకోలేకపోయారని ఆ బాధ్యత మీకు లేదా అని స్థానిక ప్రజాప్రతినిధిని ప్రశ్నించారు. జనసేన ప్రభుత్వం వస్తే తప్పని సరిగా జూనియర్ కాలేజి తెరిపించి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో బందారు రవికాంత్, మాజీ కౌన్సిలర్లు హరిదాసు గౌరీశంకర్, మధుబాబు, వెంకయ్య పార్టీలోని నాయకులు,పాల్గొన్నారు.

## ఆర్‌బికే కేంద్రాల ద్వారా రైతులకు విరివిగా ఎరువులు


**ఎడిఎ ఎన్.ఉషారాణి**



**తెనాలి, ఆగస్టు 4, ప్రభాత వార్త :** ఖరీఫ్ సాగుకు రైతాంగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతు భరోసా కేంద్రాల ద్వారా విరివిగా ఎరువులను అందజేస్తున్నామని అవసరమైన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఎ ఉషారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని అంగలకుదురు 2, సంగంజాగర్లమూడి రైతు భరోసా కేంద్రాలను ఉషారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఆర్‌బికే కేంద్రాలకు వచ్చి రైతులు ఎరువులుతీసుకువెళ్ళాలని కోరారు. కాంప్లెక్సు ఎరువులను కూడా అందుబాటులో పెడతామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల సమావేశాల్లో మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ జి.ప్రేమ్‌సాగర్, విఎఎలు కుమారి, సాయిదీపిక, ప్రజ్ఞాన్‌బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## టేక్ హోమ్ రేషన్ అర్హులైన మహిళలే సద్వినియోగం చేసుకోవాలి

**వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత**



**తెనాలి, ఆగస్టు 4, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా బాలింతలకు, గర్భవతులకు అందించే పోషకాహార కిట్లను తీసుకున్న మహిళలు ఇంటి దగ్గర వారే వినియోగించుకోవాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత అన్నారు. చినరావూరు 13వ వార్డులో అంగన్‌వాడీ స్కూల్‌లో శుక్రవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ కిట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత లబ్ధిదారులకు పోషకాహార కిట్లను అందజేశారు. గర్భవతులు, బాలింతలకు 10రకాలతో కూడిన వస్తువులు, కోడిగ్రుడ్లు, పాలు, బెల్లం, రాగి పిండి, 2కేజీలు అటుకులు, బియ్యం, వేరుశనగ చక్కలు, కందిపప్పు, ఎండు ఖర్జూరాలు, 11రకాల కిట్స్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సింధు, సంతోషి, లలిత, ఆశా వర్కర్ సౌజన్య, మహిళా పోలీస్ షీలా పాల్గొన్నారు.

**గంగానమ్మపేటలో :=** తోటకూర సుబ్బారావు మెమోరియల్ స్కూల్ నందు శుక్రవారం అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చి భోజనం చేయలేని గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం వారి ఇంటి వద్దకే పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా టేక్‌హోమ్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. 11రకాల వస్తువులతో రూపొందించిన కట్లను వార్డు కౌన్సిలర్ గొడవర్తి సాయిహరేరామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వై.రాజేశ్వరి, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# మండల సొసైటి అధ్యక్షునిగా మేడికొండ వీరారెడ్డి

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండల నూతన సొసైటి అధ్యక్షునిగా మేడికొండ వీరారెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయనతో పాటు, మండల పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కారించారు.



పూలమాలలు, శాలువతో సొసైటి అధ్యక్షులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గౌరవించి తనకు అవకాశం కల్పించినందుకు కృతఘ్నుతలు తెలిపారు. ఆయన సూచనల మేరకు ముందుకు వెళాతామని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదవిని బాధ్యతగా భావించాలన్నారు. అదే విధంగా రైతులకు మంచి జరిగే విధంగా సొసైటిని నిర్వహించాలనిఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కురుకుంట్ల శ్రీనివాసరెడ్డి, చక్రారెడ్డి, రమణారెడ్డి, మేడికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటి 5వ సెమిస్టర్ పరీక్షలలో వాగ్దేవి విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున యూనివర్శిటి ప్రకటించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాలలో పాలకవర్గ డైరెక్టర్స్ రాయల శ్రీనివాసరావు, కె రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, ఎం కోటేశ్వరరావు, క్రిష్ణ కిషోర్, కృష్ణారావులు అభినందించారు. శుక్రవారం వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. బికాం కంప్యూటర్స్‌లో పట్టణంలో ప్రథమ స్థానం తమ విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. తమ విద్యార్థులు ఎం సుబ్బారెడ్డి ( 89శాతం మార్కులు), వి పావనిభాయి (85శాతం మార్కులు), షేక్ షాహిన్ (85శాతం మార్కులు) సాధించారు. అన్ని సబ్జెక్ట్‌లలో 99శాతం ఉత్తీర్ణత తమ విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ కె రాజేంద్రప్రసాద్ వివరించారు.

# రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ జూడో పోటీలకి జట్ల ఎంపికలు

**నరసరావుపేట టౌన్ ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ బాల బాలికల జూడో పోటీలను ఆదివారం స్థానిక డీఎస్సీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో సంఘం కార్యదర్శి జి సాయిరాం శుక్రవారం తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రాలతో ఉదయం హాజరు కావాలని వారు సూచించారు. నెల్లూరులో ఈ నెల 12-15 వరకు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనే పల్నాడు జిల్లా జట్లను ఆదివారం ఎంపిక చేస్తామని 2003-2008 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు.

# పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని బుచ్చిపాపన్న పాలెం గ్రామంలో శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామంలో వేంచేసియున్న పోలేరమ్మ అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రథమ వార్షికోత్సవానికి ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. గ్రామంలో ఆలయ ప్రథమ వార్షికోత్సవం కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవటం సంతోషమని తెలిపారు. అదే విధంగా గ్రామానికి మరింత అభివృద్ధిని ప్రసాదించాలని, అన్ని వర్గాల ప్రజలకు అమ్మవారు మంచి జరిగేలా దీవించాలని అకాంక్షించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయం, కళ్యాణ మండపాన్ని పార్టీ నేతలతో కలిసి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పెద్దలు ఉన్నారు.



# ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా పదవ తరగతి పాసైన వారికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వహకులు శుక్రవారం తెలిపారు. అభ్యర్థులకు 40సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని సూచించారు. ముస్లిం మైనార్టిలు, ఇతర కులాల అభ్యర్దులకు ఉచిత కంప్యూటర్ (డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ) శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 17వ తేది లోపు స్థానిక మోర్ సెంటర్‌లోని తమ శిక్షణ కేంద్రంలో సంబంధిత మార్కుల లిస్ట్ జిరాక్స్, 4పాస్‌పోర్టు ఫోటోలు తీసుకుని రావాలని సెంటర్ ఇన్‌ఛార్జి షేక్ మహమ్మద్ రిజ్వాన్ కోరారు.

# కృష్ణవేణిలో పిసి రామ్ జయంతి వేడుకలు

**నరసరావుపేట ఆగస్టు 4 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారతీయ రసాయన శాస్త్ర పరిశోధన వ్యవస్థాపకులు ప్రపుల్ల చంద్రరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. రసాయనశాస్త్రంలో మొదటి భారతీయ పరిశోధన పాఠశాలను స్థాపించారని పేర్కొన్నారు. ఆయన జీవితం పరిశోధనలను ఐరోపా ఖండం బయట జరిగిన రసాయన శాస్త్ర మైలు రాయిగా రాయల్ సొసైటి ఆఫ్ కెమిస్ట్రీ ఫలకంతో సత్కారించిందని గుర్తు చేసారు. విద్యార్థులు క్రమశిక్షణతో అటువంటి వారు ఆదర్శంగా ముందుకు వెళ్లాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు యేగేశ్వరరావు, వినయ్‌కుమార్, చెన్నకేశవులు, చంద్ర, అమర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు దిశా అధికారుల అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్దినులకు జిల్లా ఎస్పీ వైరవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ యు రవిచంద్ర సూచనలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ సుభాషిణి విద్యార్దినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలపై, విద్యార్దినులపై జరుగుతున్న వివిధ నేరాల గురించి వివరించారు. క్రమశిక్షణ, మంచి ఆలోచన ఉండాలన్నారు. చదువుతో పాటు సంస్కారం అవసరమని తెలిపారు. విద్యతో ఉన్నతంగా అవకాశం ఉపయోగించుకుని ఎదగాలని, మాయ మాటలు నమ్మవద్దన్నారు. పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. ఎద్దైన నేరం జరిగితే వెంటనే 100కు ఫోన్ చేయాలని, దిశ యాప్‌ని ఉపయోగించుకోవాలని సిఐ సుభాషిణి కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారావు, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక సంఘాల జీపు జాతా ప్రారంభం

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల ప్రజల హక్కులను హరించివేస్తూ నిరంకుశ విధానాలతో పరిపాలన కొనసాగిస్తున్న మోడీ సర్కార్‌ను గద్దె దించటానికికార్మిక, ఉద్యోగ, కర్షక వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 9వ తేదీని క్విట్ ఇండియా స్ఫూర్తితో విజయవాడలో కార్మిక వర్గ మహధర్నా నిర్వహించనున్నారు. దీనికి సంబందించి ప్రచార జీపుజాత పల్నాడుజిల్లాలో 2 రోజులు పర్యటించనున్నారు. ఆ జాతాను శుక్రవారం హనుమంతరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, వివిధ సంఘాల నాయకులు పేలూరి రామారావు, చెరుకుపల్లి నిర్మల, కాసా సాంబయ్య, లూథర్, సాతులూరి బాబు, ఆనందకుమార్, యోగయ్య, శరభయ్య, సైదా, బాబు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అమీన్‌సాహెబ్‌పాలెం వద్ద ఆగి చిన్నారులను, మహిళలను పలుకరించిన నారా లోకేష్

**నాదెండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:**

మంగళగిరినుంచి చిలకలూరిపేట మీదుగా వినుకొండ వెళుతున్న యువగళం సృష్టికర్త, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం మార్గమద్యంలో మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామం వద్ద తనను చూడటానికి రోడ్‌ప్రక్కను నుంచున్న 200మంది మహిళలు, యువకులు, చిన్నారులను చూసి తన కాన్వాయ్‌ని ఆపారు. ఈ సందర్భంగా మహిళలంతా నారా లోకేష్‌ను చుట్టుముట్టి జయజయధ్వానాలు పలికారు. చిన్నారులు, మహిళలతో లోకేష్ సెల్ఫీ దిగారు. ఆ గ్రామానికి చెందిన తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు లోకేష్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం లోకేష్ వినుకొండ బయలుదేరి వెళ్లారు.



# నిర్విరామంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ల సేవలు

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన 2 అన్నక్యాంటిన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్లలో ఎర్పాటుచేసిన 2 అన్నకా ్యంటిన్ల ద్వారా నిత్యం పేదలకు, కార్మికులకు, యాచకులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. ఈ క్యాంటిన్లకు నిరుపేదలనుంచి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం 61వ రోజు ఈ 2 అన్నక్యాంటిన్ల దా ్వరా 970మందికి భోజన వసతి కల్పించారు. ఈ క్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాస్, అద్దంకి ఉదయ్‌శంకర్‌సింగ్, టిడిపి కార్యకర్ తలు పాల్గొని స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించారు.



# పలువురికి ఆర్ధిక సహాయం అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు4 ,ప్రభాతవార్త:** నియోజక వర్గ పరిధిలో ఆర్థికంగా పలు సమస్యలతో బాధపడుతున్న ముగ్గురికి శుక్రవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ ఒక్కొక్కరికి రూ 10వేల వంతున 30వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందచేశారు. పురుషోత్తమ పట్నానికి చెందిన షేక్ రహమాన్‌కు రూ10వేలు, యడ్లపాడుకు చెందిన బదిగ రామాంజనేయులకు రూ 10వేలు వేలూరు గ్రామవాసి లెవికుమార్తె వివాహనికి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమాలలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైఎస్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, బుజ్జి, రమేష్ పాల్గొన్నారు.



# ముస్లిం యువతి వివాహనికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:**

పట్టణంలోని 14వ వార్డు మద్దినగర్‌కు చెందిన టిడిపి కార్యకర్త షేక్ బాజీపర్వీన్‌ల జేష్టపుత్రిక షేక్ మస్తానీ వివాహనికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం రూ21,116 వివాహకానుకగా పార్టీ నాయకుల చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు టిడిపి నాయకులు బీడింగ్ కరిముల్లా, షేక్ ఇబ్రహీం, సాయిబాబా, తుపాకుల అప్పారావు, బారీసైదా, తన్నీరు పుల్లారావు, ఆర్మిబాజీ, కువైట్‌సుభాని, ముస్తాఫా, దాసరి చిరంజీవి, బషీరున్, ముల్లా కరిముల్లా పాల్గొన్నారు.



# ఓబిసి మోర్చా జిల్లా మీడియా కన్వీనర్‌గా గోరంట్ల పిచ్చయ్య నియామకం

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** బిజెపి ఓబిసి మోర్చా పల్నాడుజిలా ్ల సోషల్‌మీడియా కన్వీనర్‌గా గోరంట్ల పిచ్చయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, గుడిపల్లి పుల్లారావు, ఓబిసి మోర్చా నాయకులు పాల్గొన్నారు.



# ముగ్గురు కవలలకు ఘనసత్కారం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** జవహర్ నవోదయ మద్దిరాలలో జరుగుతున్న రీజినల్ ఖోఖో పోటీలలో ఉడిపి జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన ముగ్గురు కవలపిల్లలు సృజన, సంజన, సించన పాల్గొంటున్నారు. ఈ ముగ్గురి కవలలను శుక్రవారం పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ముగ్గురు కవలలు ఖోఖో పోటీలకు ఎంపిక కావటం అరుదైన విషయమని తెలిపారు. అదేవిధంగా ముగ్గురు నవోదయ విద్యాలయంలో చదువుకోవటానికి ఎంపిక కావటం కూడా విశేషమని అన్నారు. ఈ ముగ్గురు కర్ణాటక రాష్ట్ర ప్రతినిధులుగా పోటీలలో పాల్గొంటున్నారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అదేవిధంగా ఐటిసి జనరల్ మేనేజర్ సిహెచ్ రావిష్‌ని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాష, నవోదయ ఉపాధ్యాయురాలు ప్రమీల, షర్మిల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మోటార్‌సైకిళ్ల దొంగలు అరెస్ట్

**-4బుల్లెట్లు, 2 పల్సర్‌బైక్‌లు స్వాధీనం : పట్టణ సిఐ జి రాజేశ్వరరావు**

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలో మోటార్‌సైకిళ్ల దొంగతనాలు చేసిన నరసరావుపేటకు చెందిన షేక్ జిలాని ఎలియాస్ జిల్లు, తిరువాయిపాటి దేవేంద్ర, నబీ, కాళీ అనే నలుగురు యువకులను పట్టణ సిఐ జి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ మోహన్ వారి సిబ్బంది 3వతేదీ రాత్రి అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి 4 రాయల్ ఎన్‌ఫీల్డ్ (బుల్లేట్లు), 2 బజాజ్ పల్సర్ ద్విచక్రవాహనాలను మొత్తం 6వాహనాలను రికవరి చేయడం జరిగిందని సిఐ జి రాజేశ్వరరావు తెలిపారు. వాటి విలువ షుమారు రూ8లక్షలు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణ ప్రజలు వారి వాహనాలకు జిపిఎస్, వీల్‌లాక్స్ ఎర్పాటు చేసుకోవలసినదిగా సూచించారు.

# ప్లాను ప్రకారమే పుంగనూరులో చంద్రబాబుపై రాళ్ళదాడి

**జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ**

**వినుకొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్న యుద్ధభేరి భరించలేక వైకాపా రౌడీ మూకలు పుంగనూరులో ఇష్టంమొచ్చి నట్లు దాడులకు తెగబడ్డారని దీన్ని అడ్డుకోవడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు వస్తే మంత్రి పెద్దిరెడ్డి అవినీతి బండారం బట్టబయలవుతుందనే భయంతో ఈ దాడులకు పాల్పడ్డారన్నారు. చంద్రబాబుకు భద్రత పెంచమని డిజిపికి ముందే లేక రాసినా పట్టించుకోలేదన్నారు. అంగళ్ళులో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి టిడిపి వారిపై దాడులు చేయిస్తున్నా డిఎస్ీ ్ప, సీఐ, పోలీసులు అందరూ ఉండి చోద్యం చూస్తున్నారన్నారు. వారిని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. ఈ ఘటనపై డిజిపికి మెసేజ్ ద్వారా తెలియజేశామన్నారు. ఒక ప్లాను ప్రకారమే చంద్రబాబుపై దాడికి పాల్పడ్డారని అన్నారు. తెదేపా పాలనలో ఇటువంటి అరాచక దాడులు ఎప్పుడైనా జరిగాయా అని వైకాపాకు పోయే కాలం వచ్చిందన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

**శావల్యాపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:**

మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు సర్పంచ్ పాపసాని విజయలక్ష్మి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 3కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 2కేజీల రాగిపిండి, కిలో అటుకులు, పల్లిచెక్క, పాలు ఉన్న కిట్లును అందజేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాపసాని సురేష్, ఎంఎల్‌హెచ్‌పి సునీత, ఏఎన్‌ఎంబాజి, అంగన్‌వాడీ టీచర్ల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అన్నదానం.

**వినుకొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని ఆ సంఘ కార్యాలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గంగినేని వెంకటేశ్వరరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో అనేక సేవా కార ్యక్రమాలు చేపడుతన్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎం.వి శర్మ, సుబ్బయ్య శర్మ, ఏ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గురప్పనాయుడుపాలెం సొసైటీ ఛైర్‌పర్సన్‌గా పారా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకారం

**నూజెండ్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని గురప్పనాయుడుపాలెం సొసైటీ ఛైర్‌పర్సన్‌గా జడ్డావారిపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు పారా వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి రామయ్య, నూజెండ్ల సొసైటీ ఛైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, యార్డు వైస్ ఛైర్మన్ కొమిరిశెట్టి రామారావు, వైకాపా నాయకులు జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు ముత్తినేని సుబ్బారావు, జి. పున్నారావు తదితరులు పారా వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.



# ఘనంగా మక్కెన చిన్నరామయ్య 6వ వర్ధంతి

**వినుకొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:**

మండలంలోని పెదకంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ మక్కెన చిన్నరామయ్య 6వ వర్ధంతి ఆయన కుమారుడు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వగ్రామం కోటప్పనగర్, గోనుగుంట్ల వారిపాలెం, పెదకంచర్ల తదితర గ్రామాల్లో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి పలు సేవా కార్యక్రమాలు చేశారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై చిన్నరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఆయన సేవలను కొనియాడారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ చిన్నరామయ్య ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మక్కెన కుటుంబసభ్యులు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, జెడ్పిటిసి రాజా, యార్డు మాజీ ఛైర్మన్ బాలిరెడ్డి, రామతులసిరెడ్డి, ఒంటేరు ఆంజనేయులు, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, ముత్తినేని వెంకటేశ్వర్లు, ముత్తినేని కోటేశ్వరరావు, హనుమంతరావు, రెడ్డి వెంకటరత్నం పాల్గొన్నారు.



# ముత్యాలంపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

**దాచేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో శుక్రవారం సచివాలయ పరిధిలో గడప గడపకు కార్యక్రమంలో గురజాల శాసనసభుయలు కాసు మహేష్‌రెడ్డి పాల్గొని ఇంటి ఇంటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామన్నారు .కాసుమహేష్‌రెడ్డి కి ముత్యాలంపాడు వైపిపి నేతలు జెడ్పీటిసీ మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాషరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి వాటిని నేరుగా వాలంటీర్ల ద్వారా ఇంటికే చేరవేస్తున్నారని ప్రతి పనికి మండలంలోని కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఎంతో సౌలభ్యం చేకూర్చారన్నారు. ప్రజల ఆశీస్సులు ఇలానే వుండాలని రానున్న ఎన్నికలలో కూడా వైయస్సార్ కాంగ్రేష్ పార్టీకే ఓటు వేసి గెలపించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో ముత్యాలంపాడు గ్రామ వైసిప నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారాలు మానుకోవాలి..

**ఎంపిపి అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి**

**పిడుగురాళ్ల ,ఆగస్టు 4, ప్రభాతవార్త:** గురజాల ఎమ్మెల్యే యరపతినని శ్రీనివాసరావు ప్రజలను తప్పుదారి పట్టిసూ చేస్తున్న అబద్దపు ప్రచారాలను మానుకోవాలని పిడుగురాళ్ళ ఎంపిపీ అల్లు సత్యవతిపిచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురజాల మాజీ శాసనసభ్యులు ఎప్పుడు విలేకరుల సమావేశం పెట్టినా అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడుతన్నారంటూ ఇది మానుకోవాలని ఆయన అన్నారు. తుమ్మలచెరువు గ్రామంలో క్యారీ గుంతలో ్ల పడి చనిపోయన విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ దగ్గరలో ఉన్న మట్టిని అమ్ముకున్నారని ఆ గుంటలో పిల్లలు ఈతకొట్టడానికి వెళ్లి పడిపోయి చనిపోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు చేసిన పాపమే పిల్లకు శాపంగా మారిందన్నారు. ఆ చెరువు గుంటలో చనిపోయిన పిల్లలు కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన వారిపిల్లలేనని వారికి సంబంధించిన వారు. ఇప్పటికైనా నిజాలు చెప్పాలని చనిపోయిన పిల్లల మనశ్శాంతి కలగాలంటే ఇప్పటికైనా చేసిన తప్పులకు యరపతినేని ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని లేకపోతే బహిరంగ చర్చకు మేము రెడీ అన్నారు. అంతేకాకుండా వీరాపురానిక చెందిన వ్యక్తి కూడా ట్రాక్టర్ కిందపడి చనిపోవడం జరిగిందని, అది ఎవరి టైంలో జరిగిందో మీరు చర్చకు రెడీ గా అని సవాల్ విసిరారు. ఈ కార్యాక్రమంలో సర్పంచ్ రాగిడి రాజారావు, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు గున్నం రెడ్డి, పెద్ద రమణారెడ్డి, కత్తెరపు రంగారెడ్డి, షేక్ హసన్‌వలి, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్‌లపై మంత్రి రజిని చేసిన విమర్శలను ఖండించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్‌లపై మంత్రి రజిని చేసిన విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌ల పేర్లు ఎత్తే అర్హతకూడా మంత్రి రజినికి లేదని ప్రత్తిపాటి మండిపడ్డారు. వారిద్దరిపై మంత్రి చేసిన విమర్శలను తీవ్రంగా ప్రత్తిపాటి ఖండించారు. చంద్రబాబు, లోకేష్‌లను శాశ్వతంగా ఇంటికి పంపటానికి వాళ్లేమైనా సైబరాబాద్ మీద మొలిచిన మొక్కలు అనుకుంటున్నావా అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం ప్రభంజనంతో వైసిపి పునాదులు కదులుతున్నాయని, అందుకే ఆ పార్టీనేతలు బెంబేలెత్తి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. యువగళం పాదయాత్ర తరువాత వైసిపి లో ఏ ఒక్కరు గెలవరని, వైసిపిని శాశ్వతంగా బంగాళాఖాతంలో కలిపేందుకు 5 కోట్ల ఆంధ్రులు ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. మంత్రి రజిని పగటికలలు కంటుందని, వాస్తవానికి, ఊహలకు భిన్నంగా కనిపించేసరికి రజిని రెచ్చిపోతున్నారని, తన అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు భాషలో స్వరాన్ని పెంచుతున్నారన్నారు. చిలకలూరిపేట ప్రజలు గెలిపించి నాలుగున్నరేళ్లు అయిందని ప్రజలకు మంత్రి ఏం చేశారో చెప్పాలన్నారు. చిలకలూరిపేటకు రజని హయంలో కొత్తగా ఒక్క ప్రాజెక్ట్‌కానీ, అభివృద్ధి పనికానీ చేశారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మేము సెల్ఫీ ఛాలెంజ్ చేసిన తరువాతనే ప్రభుత్వంలో చలనం వచ్చిందని, టిడిపి హయంలో నిర్మించిన వాటికి రిబ్బన్ కటింగ్‌లు చేసుకుంటున్నారని విమర్శించారు. మంత్రి రజిని అవినీతి నిరూపణకు బహిరంగచర్చకు సిద్దంగా ఉన్నామని సమయం, వేదిక చెపితే ఏ క్షణమైనా చర్చకు సిద్దమేనని, బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం మంత్రి రజినికి ఉందా అని ప్రశ్నించారు. 100 పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, బైపాస్‌తో సహ దేనిపైన అయినా చర్చకు సిద్దంగా ఉన్నట్లు ప్రత్తిపాటి స్పష్టం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత బైపాస్ పనులు ఏందుకు ఆపారో రజిని చెప్పాలని, సిఎంఓ ద్వారా ఒత్తిడి తెచ్చి గుత్తేదారుని బెదిరించి కోట్లు దండుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. తాము సెల్ఫీ ఛాలెంజ్ చేసిన తరువాతనే 100 పడకల ఆసుపత్రిలో డైట్ అమలుచేశారని ప్రత్తిపాటి తెలిపారు. లోకేష్‌ను అడ్డుకోవటానికి జగన్ వద్దనున్న అస్త్రాలన్ని అయిపోయాయని, అందుకే మంత్రులను లోకేష్‌పైకి పంపుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పటికైనా మంత్రి రజని కబుర్లు ప్రక్కన పెట్టి చేతనైతే నియోజకవర్గ రోడ్లపై గుంతలనైనా పూడ్చాలని ప్రత్తిపాటి హితవు పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**పుంగనూరులో చంద్రబాబుపై రాళ్లదాడిని ఖండించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

పుంగనూరులో అడుగడుగునా అరాచక స్వామ్యం వర్ధిల్లుతుందని చంద్రబాబుపై రాళ్లదాడి ఫ్యాక్షన్ సంస్కృతికి నిదర్శనం అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం కాక మరేంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పుంగనూరులో చంద్రబాబు, టిడిపి శ్రేణులపై రాళ్లదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. వైసిపి రౌడీలు, పోలీసులు కలసి చేసిన దౌర్జన్యం ఇది అని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జన సంద్రాన్ని చూసి ఓర్వలేకనే సైకో జగన్ దాడులు చేయిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ని ఆదర్శంగా తీసుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని, వైసిపి గూండాల దుశ్చర్యలకు భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రత్తిపాటి హెచ్చరించారు. వైసిసి విధ్వంస పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. జగన్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదని ఆయన అన్నారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు రూట్‌మ్యాప్ తెలుసుకొని మరీ దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే మంత్రి పదవినుంచి పెద్దిరెడ్డిని గవర్నర్ బర్తరఫ్ చేయాలని, ఎస్‌పిపై చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు, పర్యటనలు చేసే హక్కు అందరిది

### మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు, పర్యటనలు చేసే హక్కు అందరికీ ఉందని, వీటిని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు పర్యటనకు పోలీసులు అనుమతినిచ్చారని, తరువాత అనుమతి లేదని ఆపారని, వైసీపీ నేతలు లారీలు, బస్సులు అడ్డుపెట్టి దాడి చేశారని, రాజారెడ్డి రాజ్యాంగం నడపాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. పులివెందులలో చంద్రబాబు పర్యటనకు వచ్చిన జనాన్ని చూసి పులివెందులలో ఓడిపోతామని జగన్‌కు భయం పట్టుకుందన్నారు. అనంతరం పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన దాడికి నిరసనగా పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు కాన్వాయిపై పెద్దిరెడ్డి అనుచరులు రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. పర్యటనలు చేసుకునే హక్కు అందరికీ ఉందని, అడ్డుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. రాష్ట్రంలో టీడీపీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.




**యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి** ఈనెల 8వ తేదీన నియోజకవర్గంలో జరగనున్న లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జూలకల్లు మీదుగా పాదయాత్ర నియోజకవర్గంలోకి అడుగిడుతుందన్నారు. 50 వేల మందితో పిడుగురాళ్లలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. బాధిత కుటుంబాలను లోకేష్ పరామర్శించి ఆర్థికసాయం అందిస్తారన్నారు. వేలాధిగా ఈ పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులుకూరి కాంతారావు, మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యానిమేటర్ గ్రూపులోనే డ్వాక్రా మహిళల నగదు

### తప్పు జరిగిన మాట వాస్తవమే - ఏపీఎం శివకుమార్

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** యానిమేటర్ ఉమ తన సొంత గ్రూపు అయిన నందీశ్వర పొదుపు గ్రూపులో రూ. 24 వేల డ్వాక్రా సంఘాల నగదు జమ అయ్యాయని ఏపీఎం శివకుమార్ తెలిపారు. శుక్రవారం షాదీఖానాలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. సమీర, సరస్వతి, సుల్తానా పొదుపు సంఘాలు స్త్రీనిధి లోన్లు తీసుకున్నారు. ఈ తీసుకున్న నగదు కంటే అదనంగా కట్టి భవాని గ్రూపునకు రూ. 5వేలు, ఖాజావలి గ్రూపునకు రూ. 11 వేలు, లక్ష్మీ ప్రసన్న గ్రూపునకు రూ. 22 వేలు, నందీశ్వర గ్రూపునకు రూ. 24 వేలు నగదు జమ అయ్యాయని తెలిపారు. యానిమేటరు ఉమపై వచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేశామన్నారు. ఉమపై ఇప్పటికే డీఆర్‌డీఏ పీడీ బాబునాయక్‌కు నివేదిక అందించామన్నారు. సమీర, సరస్వతి, సుల్తాన గ్రూపుల నుంచి అదనంగా డబ్బు కట్టించిన మాట వాస్తవమేనని డ్వాగ్రా గ్రూపు మహిళలకు తెలిపారు. ప్రతి గ్రూపు సభ్యులు కూడా తాము ఎంత లోను తీసుకుంటున్నామో అంతే జమ చేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని డ్వాక్రా మహిళలకు తెలిపారు. అదనంగా జమ అయిన నగదును గ్రూపుల వారీగా తీర్మానం చేసి నగదు అందిస్తామని శివకుమార్ తెలిపారు. యానిమేటర్ ఉమపై చర్యలు తీసుకునేందుకు మరోసారి పీడీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ ఆశీర్వాదం, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.



## బడి బయట పిల్లలను బడిలోకి తీసుకురావాలి

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బడి బయట ఉన్న పిల్లలను బడిలోకి తీసుకొచ్చేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని ఎంఈవో రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెల్ఫేర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వాలంటీర్లతో సమావేశాలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలను బడిలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే మండలంలో 2080 మంది విద్యార్థులు బడి బయట ఉన్నారని తెలిపారు. కొందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అభ్యసించలేక ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారని, అలాంటి వారిని కూడా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శులు కసిన్యానాయక్, బొగ్గవరపు కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలి

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ప్రచారజాత కారంపూడికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన విజయవాడలో జరిగే కార్మిక సంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సీపీఐ నాయకులు షేక్ సైదా, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు హనుమంతురెడ్డి, విల్సన్, షేక్ చినజాన్ సైదా, జాను, సూరె హనుమంతురావు, గాలం శ్రీను, చెన్నయ్య, జింకల కోటేశ్వరరావు, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ బసకు ఏర్పాట్లు

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బస చేసేందుకు ఏర్పాట్లను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆరో తేదీ సాయంత్రం ఆరు గంటలకు మండలంలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ సమీపానికి లోకేష్ యువగళం పాదయాత్ర చేరుతుందని, ఆ ప్రాంతంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికేందుకు వస్తారని తెలిపారు. స్వాగతం పలికేందుకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, గమిడి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం దుర్మార్గం

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు

**మాచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఈనెల 9వ తేదీన విజయవాడలో కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరగనున్న ఛలో విజయవాడ మహాధర్నా ప్రచార జీపుజాత శుక్రవారం మాచర్ల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు బాసటగా నిలిచిన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ పాలనకు ముఖ్యమంత్రి వంతపాడడం సహించలేనిదన్నారు. మహాధర్నాకు కార్మికులు, కార్మిక సంఘ, ప్రజా సంఘాల నేతలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, హనుమంతురెడ్డి, బండ్ల మహేష్, బాషా, రమణ, విల్సన్, రామయోగి పాల్గొన్నారు.



## గడపగడపకు విశేష స్పందన

**మాచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఐదో వార్డులో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడపగడపకు కార్యక్రమానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఎక్కడికెళ్లినా ఆప్యాయంగా పలకరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో పేద ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కుల, మత, రాజకీయ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కోట్లాధి రూపాయల నిధులు వెచ్చించి పట్టణాన్ని అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమ పథకాలు మరింతగా అందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఏసోబు, మాజీ కౌన్సిలర్ లెనిన్‌బాబు, జలీల్, మస్తాన్, చందా వెంకటరమణ, పేరం రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## 9 నుంచి ఆజాదికా అమృత్ మహోత్సవం

**దుర్గి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవం నా మట్టి, నా దేశం మహోత్సవాలు ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సమతావాణి తెలిపారు. 9వ తేదీన అడిగొప్పల, ఆత్మకూరు, ధర్మవరం గ్రామాలలో, 10వ తేదీన శ్యాంరాజుపురం, దుర్గి, జంగమహేశ్వరపాడు, 11న కాకిరాల, కంచరకుంట, కోలగొట్ల, 14న ముటుకూరు, నెహ్రూనగర్‌తండా, ఓబులేశునిపల్లె గ్రామాల్లో, 15న రాజానగర్, పోలేపల్లి గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. జాతీయ పండుగగా నిర్వహించే ఈ కార్యక్రమాలలో 9వ తేదీన శిల్పస్థూపం, 10న పంచప్రాణ్ ప్రతిజ్ఞ, 11న వసుదావందనం, 14న వీరోన్కా వందనం, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. వీటితో పాటు సైకిల్ ర్యాలీలు, వుమెన్ స్కూటర్ ర్యాలీలు, ఫ్లాగ్‌మార్చ్, స్వాతంత్ర్య సమరయోధుల గృహాలు సందర్శించుట, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, విద్యార్థులకు డిబెట్, రంగోలి పోటీలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.




## బ్యాడ్మింటన్ ఏపి అండ్ టిఎస్ ఓపెన్ పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సుధాకర్‌రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలోస్థానిక జేకెసి కళాశాల రోడ్డులోని జిటి స్పోర్ట్స్‌లో శ్రీగుజ్జల సుధాకర్ రెడ్డి మెమోరియల్ ఓపెన్ ఏపి అండ్ టిఎస్(తెలంగాణ) బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పయనీర్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత చుక్కపల్లి రమేష్ విచ్చేసి ప్రసంగిస్తూ,ఆయన మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడకే వన్నె తెచ్చాడని,తన శిక్షణలో ఎంతోమంది రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులు రెండు రాష్ట్రాలకు అందించారని,ఆయన పేరు మీద ఈ పోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.గంగాధర్‌రావు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ పి.రామచంద్రరాజు,టోర్నమెంట్ కార్యదర్శి ఐఆర్‌ఎస్ విశ్రాంత అధికారి సిహెచ్ విల్సన్‌బాబు,కె.ఓంకార్‌లు అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.సభలో సిఈఓ సుధాకర్‌రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీ డాక్టర్ కె.సావిత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పోటీలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.సుధాకర్‌రెడ్డి పేరుమీద బ్యాడ్మింటన్ అకాడమిని స్థాపించి ఎంతోమంది జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులను అందించడమే తమ లక్ష్యమని ఆమె తెలిపారు.ఈపోటీలు మూడురోజుల పాటు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,ఎల్ రజనీ,బి.రమేష్,రాము,జిజే స్పోర్ట్స్ అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం : గోళ్లమూడి

**గుంటూరు విద్య, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో మోడీ ఇంటి పేరును ప్రస్తావించినందుకే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల శిక్షను వేసి,పార్లమెంట్ నుంచి అన్యాయంగా ప్రజాస్వామికంగా రాహుల్‌గాంధీని బయటకు పంపించారని కానీ శుక్రవారం సుప్రీంకోర్టు రాహుల్‌గాంధీకి వేసిన రెండు సంవత్సరాలు జైలు శిక్షను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షాన్ని వ్యక్తంచేస్తున్నట్లు ప్రముఖ సామాజికవేత్త,దళిత క్రైస్తవ జాతీయ నాయకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్‌బాబు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రం సంఘటనలో పార్లమెంట్‌కు సమాధానమివ్వకుండా తప్పించుకు తిరుగుతున్న మోడీ ని పార్లమెంట్ నుంచి బహిష్కరించడమే సరైనశిక్ష అని ఆయన వ్యాఖ్యానించారు.మణిపూర్ రాష్ట్రం సంఘటనలో పార్లమెంట్‌కు సమాధానమివ్వకుండా తప్పించుకు తిరుగుతున్న మోడీని పార్లమెంట్ నుంచి బహిష్కరించడమే సరైన శిక్ష అని ఆయన వ్యాఖ్యానించారు.మణిపూర్ సంఘటనలో సుప్రీంకోర్టు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాద్యతా రాహిత్యాన్ని తప్పుబట్టి తాను స్వయంగా చర్యలకు దిగటం ప్రభుత్వాలకు చెంప పెట్టని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులు బట్టి చూస్తుంటే మోడీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని అర్థమవుతుందని డాక్టర గోళ్ళమూడి రాజ సుందరబాబు అన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 8న శాంతి ర్యాలీలో ఇద్వా కార్యకర్తలు ఐక్య కార్యకర్తలు 800మంది పాల్గొంటున్నట్లు తెలిపారు.శాంతి ర్యాల తదనంతరం ప్రతిపక్ష నాయకులు అందర్ని కూడా కలసి మణిపూర్ క్రైస్తవులకు న్యాయం చేయాలని,సంఘాల హింసావాదాన్ని అణచివేసేందుకు కృషి చేయాలని డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందరబాబు తెలియజేశారు.



## 6న 'అవగాహన' లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం క్యాన్సర్ వ్యాధి- కారణాలు-నిర్ధారణ-చికిత్స అన్న అంశాలపై సమగ్ర అవగాహన కొరకు సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆగస్టు 6 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ డి.శంకరమహాదేవ్ పాల్గొంటారన్నారు.ఆరోగ్యసభకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## 6న ఓయాసిస్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**చిలకలూరిపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6వతేదీన పట్టణంలోని పండరీపురంలో ఉన్న కెజె ఆసుపత్రి ఆవరణలో ఉదయం 10గంటలకు గర్భాశయ ముఖద్వార ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ, ప్యాప్‌స్మియర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓయాసిస్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కరణం విజయలక్ష్మిలు శుక్రవారం తెలిపారు. 30 సంవత్సరాలు వయసు పైబడిన మహిళలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గుంటూరు ఒమేగా హస్పటల్స్ వారి సౌజన్యంతో అనుభవం కలిగిన డాక్టర్ల బృందం ఈ పరీక్షలను నిర్వహిస్తురని వారు తెలిపారు. శారీరక బలహీనత, రక్తహీనత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్‌లతో బాధపడేవారందరూ ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా పరీక్షలు చేయించుకోవలసినదిగా వారు కోరారు. పాల్గొనేవారందరూ నేటినుంచి ఆసుపత్రిలో తమపేర్లను నమోదు చేయించుకోవలసినదిగా వారు కోరారు.

## వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయటం అభినందనీయం

**యడ్లపాడు, అగస్టు 4, ప్రభాతవార్త :** వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయటం అభినందనీయమని తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని రచ్చబండ సెంటర్లో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరంను ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో అయన ప్రసంగించారు. ఇందులో భాగంగా హోమియో వైద్య నిపుణులు పట్టణంలోని శ్రీవల్లీ హోమియో కేర్ వైద్యశాల వైద్యులు పివి సునీల్ కుమార్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్య విధానం ద్వారా మాత్రమే నయం చేయవచ్చునన్నారు. వ్యాధుల పట్ల రోగులకు అవగాహన కల్పించటంతోపాటు సలహాలు, సూచనలు అందజేశారు. దాదాపు 160రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, యడ్లపాడు మండల అధ్యక్షురాలు చెరుకూరి సృజన, పోపూరి సుబ్బారావు, పి శివరామకృష్ణ, ఎన్ సుందరబాబు,షేక్ కరీమూన్, డా ప్రతిమ, జి ప్రశాంత్ రెడ్డి, గోపి, మర్రి భాస్కర్, సాగి మల్లిఖార్జున్, కార్చిల స్వప్నకుమార్, ముంచక్కా విన్సెంట్ పాల్ తదితరులున్నారు.



## ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకున్న ద్విచక్రవాహనం

**యడ్లపాడు, అగస్టు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని సర్వీస్ రోడ్డు పై మసీదు వద్ద అగిఉన్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహన దారుడు ఢీకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం గుంటూరు వైపు వెళ్ళే సర్వీస్ రోడ్డు బోయపాలెం గ్రామం మసీదు వద్ద ట్రాక్టర్ డ్రైవర్ షేక్ కరిముల్లా ట్రాక్టర్‌ను పక్కన అపి భోజనానికి వెళ్లిన సమయంలో ఎపి 07సిఇ 1980 నెంబరు కలిగిన ద్విచక్రవాహన దారుడు బండారు పెద్ద నాగేశ్వరరావు ఇతనిది అది అంద్రా కాలనీ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట వాసి. ఇతను ద్విచక్రవాహనంపై వెళుతూ అగిఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుండి బలంగా ఢీకొనటంతో తలకి బలమైన గాయాలు అవ్వగా అతనిని 108వాహనంలో చికిత్సనిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించటం జరిగింది. ఇతను ప్రస్తుతం కోమాలోకి వెళ్లినట్లు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని స్ధానిక పోలీసులు తెలుపుతున్నారు.

## 40 మందికి ఉచిత కంటి పరీక్షలు

**మాచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ ఆసుపత్రి వైద్యురాలు హరిత 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్వేంద్రియానం నయనం ప్రధానమని, కంటి పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అసోసియేషన్ అధ్యక్షుడు నందా నరసింహయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఫ్రాంక్లిన్, రామకృష్ణారావు, గాలీబు, పాపిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అమృత్‌భారత్‌లో భాగంగా న్యూస్టేషన్ బిల్డింగ్ ప్రారంభం

**గుంటూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని రేపల్లె,పిడుగురాళ్ళ,దొనకొండ రైల్వేస్టేషన్‌ల అభివృద్ధి పనులు ముగిసాయి.శుక్రవారం సాయంత్రం 7గంటల సమయంలో రైల్వే డివిజన్ కార్యాలయంలో ప్రోగ్రామ్ ఫర్ ప్రొగ్రెస్ అనే కార్యక్రమం ద్వారా విలేకరుల సమావేశం డిఆర్‌ఎం అధ్యక్షతన నిర్వహించారు.ఈనెల 6వ తేదిన ఆన్‌లైన్‌లో ప్రధానమంత్రి ప్రారంభించి ఉదయం 9గంటలకు నిర్వహించే కార్యక్రమాల వివరాలు మినిట్ టూ మినిట్ షెడ్యూల్ ను విడుదల చేశారు.విలేకరులను 6వ తేదిన జరగబోయే మూడు స్టేషన్ల ఓపెనింగ్ కార్యక్రమానికి ఆహ్వానించారు.



## 'అవగాహన' లో జంపా కృష్ణకిషోర్ సంస్మరణ సభ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** 3దశాబ్దాలకు పైగా సమాజసేవలో నిమగ్నమై అంకితభావంతో చిత్తశుద్ధితో చివరి వరకు కొనసాగిన జంపా కృష్ణకిషోర్ నిత్యచైతన్యశీలి,సైన్స్ ప్రచారోద్యమ సైనికుడని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో జనచైతన్య వేదిక అధ్యక్షుడు.వి.లక్ష్మణరెడ్డి,తదితర ప్రముఖులు నివాళులర్పించారు.అవగాహన కార్యాలయంలో జరిగిన జనవిజ్ఞానవేదిక జాతీయ కార్యదర్శి జంపా కృష్ణకిశోర్ సంస్మరణ సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.జంపా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సంస్మరణ సభలో జనచైతన్యవేదిక అధ్యక్షుడు వి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞానవేదిక వ్యవస్థాపక సభ్యునిగా విజయవాడ ఫిల్మ్‌సొసైటీ కార్యదర్శిగా,ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్‌గా ప్రజాస్వామ్య పరిరక్షణ వేదికనిర్మాతగా పలు సామాజిక,సాంస్కృతిక రంగాల్లో ఆవిరళకృషి జరిపిన ధన్యజీవి జంపా కృష్ణకిషోర్ అన్నారు.కార్యక్రమంలో ఆలిండియా ప్రొగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు ఎస్.హనుమంతరెడ్డి,వ్యక్తిగత విశ్లేషకులు ఎన్.అరవింద, ప్రకృతి జీవన విధాన ప్రచారకులు,ఎస్ఎస్ శంకరరెడ్డి,న్యాయవాది ఎ.హరి తదితరులు నివాళులర్పించారు.

# జ్ఞానవాపి మసీదులో సర్వేకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** కాశీవిశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీసర్వేకు సుప్రీం కీలక ఆదేశాలు జారీచేసింది. శాస్త్రీయ సర్వేను నిలిపివేయాలన్న మసీదుకమిటీ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అయితే సర్వేను నాన్ ఇన్వేసివ్ టెక్నిక్‌లో కొనసాగించాలని పురావస్తుశాఖ అధికారులను ఆదే శించింది. 17వ శతాబ్దినాటివ ుసీదులో వజూఖానా మినహా మిలిగినప్రాంతం అంతా సర్వేజరిపి హిందూఆలయం స్థానంలో ఈ కట్టడాన్ని ఇర్మించారా లేదా అనే అంశాలను నిర్ధారించాలని వారణాసి జిల్లా ఇటీవల తీర్పు వులెవరించింది. ఈ తీర్పును అలహాబాద్‌హైకోర్టుక ూడా సమర్థిం చింది. మసీదుప్రాంగణంలో సర్వేకొనసాగించేందుకు అనుమతినిచ్చింది. దీనితో శుక్రవారం ఉదయం ఎఎస్‌ఐ అధికారులు సర్వే చేపట్టారు. అయితే ఈతీర్పును సవాల్‌చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం నేడు విచారణచేపట్టింది. ఈ సందర్భంగా మసీదు కమిటీ వాదనలు వినిపిస్తూ ప్రార్థనా ప్రదేశాల చట్టాలను ఉల్లంఘిస్తూ ఎఎస్‌ఐ 500 ఏళ్లనాటి చరిత్రను తిరగదోడాలని చూస్తోందని, ఇలాచేస్తే గత గాయాలను మళ్లీ చేసినట్లేనని వాదించింది. పురావస్తుశాఖ, ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ వాదనలు వినిపించారు.

సర్వేసమయంలో మసీదు ప్రాంగణంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టడంలేదని నిర్మాణాలను ధ్వంసం చేయబోమని హామీ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేను కొనసాగించవచ్చని తెలిపింది. అయితే అదంతా ఎలాంటి విధ్వంసకర పద్ధతిలో కొనసాగించకూడదని ఎలాంటి నష్టం లేని పద్ధతిలోజరగాలని ఆదేశించింది. మసీదునిర్మాణాన్ని ధ్వంసంచేసేలా సర్వేలో ఎలాంటిపరికరాలను ఉపయోగించకూడదని స్పష్టంచేసింది.

# విపక్ష కూటమి 'ఇండియా' పేరుపై

# ఢిల్లీ హైకోర్టు కేంద్రం, 26 పార్టీలకు నోటీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశంలోని విపక్షాల కూటమికి ఇండియా అన్న పేరును వినియోగించడంపై ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని వివరణకోరింది. అలాగే ఎన్నికల సంఘం, 26 రాజకీయ పార్టీలకు నోటీసులు జారీచేసింది. ఇండియా పేరును విపక్ష కూటమికి వినియోగించడంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు మొత్తం విపక్షాలతోపాటు ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరింది. చీఫ్‌జస్టిస్ సతీష్ చంద్రశర్మ, జస్టిస్ అమిత్ మహాజన్‌లు పిటిషన్‌ను విచారణకు స్వీకరించి కేంద్రం ఇతర పార్టీలన్నింటికీ నోటీసులు జారీచేసారు. ఎఐటిఎంసి, డిఎంకె, ఆప్, కాంగ్రెస్ పార్టీలు కూడా ఈ కూటమిలో ఉన్నాయి. గిరీష్ భరద్వాజ్ పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ ఇండియా పేరును వినియోగిస్తూ దేశంలోని రాజకీయ పార్టీలు భారత్‌పేరును దుర్వినియోగంచేసాయని ఆయన పిటిషన్‌లోపేర్కొన్నారు. అయితే బెంచ్‌పై న్యాయమూర్తులు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని,అదనపు సొలిసిటర్‌జనరల్ చేతన్‌శర్మక ూడా నోటీసు తీసుకున్నట్లు గుర్తించింది. రెండు కేంద్ర మంత్రిత్వశాఖలకు జారీచేసిన నోటీసులను స్వీకరించింది. తదుపరి విచారణను అక్టోబరు 31వ తేదీకి వాయిదావేసింది. ఇండియా పేరును వినియోగించకుండా ప్రతిపక్ష రాజకీయ పార్టీలను కట్టడిచేయాలని పిటిషనం ూకోరారు. మొత్తం 26 పార్టీల్లో 16 రాజకీయ పార్టీలనాయకులు బీహార్‌లోని పాట్నాలో సమావేశం అయ్యారని, వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం ఎలాంటిపేరులేకుండానే పోటీకి దిగారని వివరించారు. ఆ తర్వాత మళ్లీ బెంగళూరులో సమావేశం అయి అలయన్స్‌కు పేరును నిర్ణయించారని, కన్వీనర్‌ను కూడా నిర్ణయించుకు నేందుకు భేటీ అయ్యారని ఈ భేటీలో అలయన్స్‌కు పేరును ఇండియాగా నిర్ధారించారని ఇది తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. సమావేశం తర్వాత బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్‌డిఎ, బిజెపి ఇండియాను సవాల్‌చేయగలవా అని ప్రశ్నించారని, ఇండియా విజయం సాధిస్తుందని, బిజెపి ఓటమి తప్పదని చెప్పారని గుర్తుచేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్‌కూడా ఈ యుద్ధం ఎన్‌డిఎ ఇండియాలమధ్యనే ఉందని, నరేంద్రమోడీ ఇండియా మధ్యనే జరుగుతుందని కూడా చెప్పారని పిటిషనర్ ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ సూచించిన ఇండియా పేరువల్ల సామాన్యుల్లో గందరగోళం నెలకొంటుందని, రానున్నసార్వత్రిక ఎన్నికల్లోకూడా ఈ పేరువల్ల పౌరులకు అయోమయం కలుగుతుందని వాదించారు. కాగా తాము జులై 19వ తేదీనే ఎన్నికల సంఘానికి పిటిషన్‌ను పంపించామని,

కొత్తగా ఏర్పాటయిన అలయన్స్ పేరుపై చర్యలు తీసుకోవాలనికోరామని చెప్పారు. విపక్ష పార్టీలు తమకూటమికి ఇండియా పేరును వాడుకోవడంవల్ల రాజకీయ విద్వేషం రగిలిపోతుందని, దీనివల్లరాజకీయ హింస పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తంచేసారు. అలయన్స్‌కు ఇండియా పేరును నిషేధించాలని, ఎన్నికలసంఘం చట్టాలపరిధిలో గుర్తులు,పేర్లు, తొలగింపు, అనైతిక విధానంలో వినియోగం నిరోధం చట్టం కింద చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరారు.



# మెక్సికోలో ఘోర ప్రమాదం లోయలోకి దూసుకెళ్లిన బస్సు

## 18 మంది మృతి, 20 మందికి గాయాలు

మెక్సికో, ఆగస్టు 4: దక్షిణ మెక్సికోలో ప్యాసింజర్లతో హైవేపై వెళ్తోన్న ఎలైట్ బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందగా అందులో ఆరుగురు భారతీయులున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని తెలిపారు మెక్సికో అధికారులు. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో వేర్వేరు దేశాలకు చెందిన వారితో పాటు కొంతమంది అమెరికా సరిహద్దు ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారని తెలిపారు అధికారులు. మెక్సిలో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సరిహద్దులోని తెపిక్ ప్రాంతంలో బారాంకా బ్లాంకా హైవేపై టిజువానా ఉత్తర సరిహద్దు వద్ద వేగంగా వెళ్తున్న బస్సు అదే స్పీడులో టర్నింగ్ తిరగడంతో ఒక్కసారిగా అదుపుతప్పి లోయలో పడిపోయిందని, అందులో డామినిక్ రిపబ్లిక్, భారత్, ఆఫ్రికా దేశాలకు చెందిన 42 మంది ప్రయాణిస్తున్నారని అన్నారు. వీరిలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 20 మందిని మాత్రం చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించామని, వారిలో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు నయారిట్ అధికారులు. నయారిట్ భద్రతా, పౌర రక్షణ కార్యదర్శి జార్జ్ బెనిటో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ బస్సు లోయలో సుమారు 40 మీటర్ల లోతుకు వెళ్లిపోవడంతో సహాయక చర్యలు కష్టతరంగానే సాగాయన్నారు. ఎలైట్ బస్సు కంపెనీ వారి నుంచి కానీ, మెక్సికో మైగ్రేషన్ వారి నుంచి కానీ సంఘటనపై ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదని అన్నారు.

# సైలెంట్‌గా ఉండకపోతే మీ ఇంటికి ఇడి వస్తుంది!

## విపక్షనేతలపై లోక్‌సభలో కేంద్రమంత్రిమీనాక్షిలేఖి ఫైర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ సాక్షిగా కేంద్రమంత్రి మీనాక్షి లేఃచేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. సభలోప్రతిపక్షాలకు చెందిన సభ్యులునిశ్శబ్దంగా ఉండాలని, లేకపోతే వారి ఇళ్లకు ఇడి అధికారులు వస్తారని బహిరంగ హెచ్చరికలు చేసారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా కేంద్రం ఢిల్లీ సేవలపై ఆర్డినెన్స్‌ను తెచ్చింది. ఈ ఆర్డినెన్స్‌ను చట్టంగా మార్చేందుకు జాతీయ రాజధానిప్రాంత నవరణబిల్లు 2023నున ఢిల్లీ అధికారుల నియంత్రణబిల్లుపేరుతో లోక్‌సభలో కేంద్రంప్రవేశపెట్టింది. బిజెపి ప్రభుత్వానికి లోక్‌సభలో సంపూర్ణమెజార్టీ ఉండటంతో సులువుగా ఆమోదం లభించింది. అత్యంత వివాదాస్పద బిల్లుపై ప్రతిపక్షాలు లోక్‌సభలో తీవ్రనిరసనలు చేసాయి. వపక్షాల ఆందోళనలమధ్య సుదీర్ఘచర్చజరిపిన తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందింది. అయితే బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి మీనాక్షిలేః ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ సంచలన వ్యాఖ్యలుచేసారు. విపక్ష సభ్యులు సైలెంట్‌గా ఉండకపోతే వారి ఇంటికి ఈడీ అధికారులు వస్తారని ఆమె బెదిరించడం ఇపుడు తీవ్ర వివాదాస్పదం అయింది. మంత్రి వ్యాఖ్యలపై విపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు తమ రాజకీయ లబ్ధికోసం ఉపయోగించుకుంటున్నదని తాము తరచూ చెపుతున్న విషయం ప్రస్తుతం మీనాక్షి లేః వ్యాఖ్యలతో నిజమయ్యాయని ఆక్షేపించారు. ఆవేశంలో మీనాక్షిలేః విపక్షాలను బెదిరించేప్రయత్నంచేసారని ప్రతిపక్షాల ఆరోపణలకు ఆమె వ్యాఖ్యలే సాక్ష్యమని ఎన్సీపీ తెలిపింది. కేంద్ర మంత్రిచేసినవి హెచ్చరికలా లేక బెదిరింపులా అని ఇండియన్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ బివి స్పదించారు. పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్షాలను ఒక కేంద్రమంత్రి బెదిరించడంశోచనీయమని టిఎంసి దుయ్యబట్టింది. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును సమర్థించిన మీనాక్షిలేః ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలుచేసారుఏ. కేజ్రీవాల్ ఒక పావుశాతం ముఖ్యమంత్రి అని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల్లో కేంద్రప్రభుత్వానికి సగం అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసిందని అందువల్ల కేజ్రీవాల్‌ను 1/4వంతు ముఖ్యంమంత్రి అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 54

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 54 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 95,856కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,406 మంది కోలుకోగా 1532 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 918కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,207కి చేరగా,80,21,553మంది వరకు కోలుకున్నారు.1 ,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,123కి చేరింది.అందులో 68,34,159మంది కోలు కున్నారు. 71,946మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,705కి చేరింది.అందులో 40,48, 333మంది కోలుకున్నారు. 40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,628కి చేరింది.అందులో 35,72,542 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు.

# సుప్రీం స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలుచేసిన కేసులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించడంతో ఇపుడు ఆయన లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే వీలుందా లేక రాబోయే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాను ఏ తప్పూ చేయలేదని తనకు విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విదించాలనికోరుతూ రాహుల్‌గాంధీ వేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్‌గవాయ్, జస్టిస్ పిఎస్‌నరసింహ,జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణచేపట్టింద.ఇ రాహుల్ వ్యాఖ్యలు అంతగా రుచించవని ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలని హితవుపలికింది.



సూరత్‌కోర్టుకచ్చితంగా రెండేళ్లపాటే శిక్ష విధించడానికి కారణాలు తెలియదని, ఆమూలంగానే రాహుల్‌పై అనర్హతవేటు పడిందని తెలిపింది. ఒక్కరోజు తక్కువ శి వేసినా అనర్హతవేటునుంచి ఆయన బయటపడేవారుకదా అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. సూరత్‌కోర్టు తీర్పు నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటువేసింద.ఇ ప్రజాప్రాతినిధ్య చట్టంప్రకారం రెండేళ్లు అంతకంటే ఎక్కువ జైలుశిక్షపడిన వ్యక్తి తీర్పు వెలువడిన తేదీనుంచి రాజ్యాంగపదవుల్లో ఉండటానికి అర్హత కోల్పోతారు. జైలుశిక్ష కాలంతోపాటు మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేసేందుకు కూడా అనర్హులు అవుతారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్‌వేస్తే ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీనితో రాహుల్‌కు సుప్రీంకోర్టులో స్వాంతన లభించింది. శిక్షపై సుప్రీంకోర్టుస్టే విధించిన నేపథ్యంలోరాహుల్ తిరిగి ఎంపిగా కొనసాగే అవకాశం ఉంది. అయితే మధ్యంతర ఉత్తర్వులనుపరిగణనలోనికి తీసుకుంటున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలపాల్సి ఉంటుంది. రాహుల్‌పైవిధించినఅనర్హతవేటును ఎత్తివేస్తున్నట్లు మళ్లీ నోటిఫికేషన్ జారీచేయాలి. మరోవైపు సుప్రీంకోర్టు తాజా ఉత్తర్వులతోకేసు విచారణ పూర్తి అయినట్లుకాదు. శిక్షను రద్దుచేయాలంటూ సూరత్‌కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉంది. పూర్తిస్థాయిలో విచారణజరిగి రాహుల్ నిర్దోషిగా విడుదలయినా లేదంటే రాహుల్‌శిక్షకాలాన్ని రెండేళ్లకంటే తక్కువచేసినారానున్న ఎన్నికల్లోరాహుల్‌గాంధీ పోటీచేయవచ్చు. ఆగస్టు 11వరకూ పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం నిర్ణయంపైనే ఇపుడు కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

లోక్‌సభాపక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తాను స్పీకర్‌ను కలిసి తీర్పు వివరాలను వివరించానని, అయితే తీర్పు కాపీ వెలువడిన తర్వాత లోక్‌సభ సచివాలయం పరిశీలించి చర్యలు తీసుకుంటుందని స్పీకర్ హామీ ఇచ్చారని ఆధిర్‌రంజన్ వెల్లడించారు. రాహుల్‌ను లోక్‌సభలోకి తీసుకువస్తామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ప్రకటించారు.

# కాంగ్రెస్ సీనియర్‌నేత జగ్‌దీష్ టైట్లర్‌కు ముందస్తు బెయిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జగదీష్‌టైట్లర్‌కు 1984నాటి సిక్కు దాడులకేసులో ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు ఆయనకు ముందస్తుబెయిల్‌మంజూరుచేసింది. ప్రత్యేక న్యాయమూర్తి వికాస్‌ధుల్ బెయిల్ మంజూరుకు ముందు కొన్ని షరతులు విధించారు. సాక్ష్యాలను తారుమారుచేయకూడదని, దేశాన్ని విడిచి వెళ్లకూడదని, అనుమతులు లేకుండా పర్యటనలు చేయకూడదని షరతులు విధించింది. పుల్‌బంగాస్ ప్రాంతంలోని గురుద్వారాను ధ్వంసంచేసి దగ్ధంచేసిన కేసులో 1984 నవంబరు ఒకటవ తేదీ ముగ్గురు సిక్కులు చనిపోయారు. ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీని హత్యచేసిన తర్వాత మరుసటిరోజే ఢిల్లీలో చెలరేగిన అల్లర్లలో ఈ హత్యలు జరిగాయి.



స్వర్గీయ ఇందిరను ఆమె అంగరక్షకులుగా ఉన్న సిక్కు బాడీగార్డులే హత్యచేయడంతో సిక్కులపై భారీ ఎత్తున దాడులు విధ్వంసాలు జరిగాయి. ఈకేసులో ఆనాటి సిబిఐ దర్యాప్తు అనంతరం ఆయన్ను నిందితుడిగాచేర్చారు. అప్పటినుంచి విచారణజరుగుతున్న ఈకేసులో రౌస్ అవెన్యూకోర్టు లక్షరూపాయలు పూచీకత్తుపై ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. సిబిఐ ఆయన్ను అరెస్టుచేయకుండా ఛార్జిషీట్ దాఖలుచేసిందని, ఢిల్లీపోలీసులు లేదా సిబిఐ కాని టైట్లర్‌ను అరెస్టుచేయలేదని న్యాయమూర్తి గుర్తించారు. సిబిఐ కూడా ఆయనపై ఎలాంటి చర్యలను సిఫారసుచేయలేదని, మొదటి అనుబంధ ఛార్జిషీటులో కూడా ఇదే ప్రస్తావించినట్లున్యాయమూర్తి వెల్లడించారు. 2009మార్చిలోను, రెండో ఛార్జిషిట్ 2014 డిసెంబరులోను దాఖలుచేసింది. 40 ఏళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు తమ ప్రకటనలుచేసారని న్యాయమూర్తి పేర్కొంటూ టైట్లర్ దర్యాప్తునకు పూర్తిగా సహకరించారని పేర్కొన్నారు. జస్టిస్ నానావతి కమిషన్ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం సిబిఐని దర్యాప్తుకు ఆదేశించింది. టైట్లర్ వివిధ నాయకులపై నమోదయిన కేసులపైనా సమగ్ర విచారణచేయాలని ఆదేశించింది. 2005 నవంబరులో సిబిఐ మళ్లీకేసును నమోదుచేసింది. అయితే టైట్లర్‌పై ఎలాంటి చర్యలకు సిఫారసుచేయలేదు. ఈ ఏడాది మేనెలలోనే అనుబంధ ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు

## 19 మంది గల్లంతు

**డెహ్రాడూన్, ఆగస్టు 4:** ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న వర్షాలతో అకాల వరదలు తలెత్తడంతో కొద్ది రోజులుగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. శుక్రవారం కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లే గౌరీకుండ్ ప్రాంతంలో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, దుకాణాలు ధ్వంసం కాగా, పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు 19 మంది ఆచూకీ గల్లంతైనట్లు అంచనా వేస్తున్నారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే కొండచరియల కొంద ఎవరూ లేరని గుర్తించిన అధికారులు, గల్లంతైన 19 మంది వరదల్లో కొట్టుకుపోయింటారని అనుమానిస్తున్నారు. వారి కోసం సహాయక బృందాలు గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. గల్లంతైన వారిలో నేపాల్‌కు చెందిన యాత్రికులు కూడా ఉన్నట్లు సమాచారం. కొండచరియలు విరిగి పడుతుండడంతో గురువారం ఉదయం నుంచి గంగోత్రి జాతీయ రహదారితోపాటు, నంద్‌ప్రయాగ్ ప్రాంతంలో బద్రినాథ్ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ దారి గుండా ప్రయాణికులకు అనుమతిస్తామని తెలిపారు. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీగా వస్తున్న వరద సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తుందని అధికారులు వెల్లడించారు.

# రంగంలోకి బుల్డోజర్లు - నిందితుల ఇళ్ల కూల్చివేత

**ఛండీగఢ్, ఆగస్టు 4:** హర్యానాలోని నూహ్ జిల్లాలో అల్లర్లకు కారణమైన నిందితులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నూహ్ జిల్లాలోని తావుడులో అక్రమంగా నిర్మించిన 250 గుడిసెలను తొలగించారు. అక్రమంగా వలసవచ్చిన వీరు అల్లర్లలో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ నుంచి గత నాలుగేళ్లలెఓ వలస వచ్చిన వారు ఇక్కడ స్థలాలను కబ్జాచేసి ఈ పూరి గుడిసెలు నిర్మించినట్లు హర్యానా పట్టణాభివృద్ధి శాఖ చెబుతోంది. భారీ ఎత్తున పోలీసు దళాలు శుక్రవారం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రాళ్లదాడులు, దుకాణాల లూటీల్లో వీరు పాల్గొన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన సిసిటివి దృశ్యాలను పోలీసులు సేకరించారు. ఈ మేరకు వారు దాడుల చేస్తున్న ఫోటోలు, విడియోలను విడుదల చేశారు. ఇదే విధమైన ఆపరేషన్‌ను నల్హార్ గ్రామంలో కూడా పోలీసులు చేపట్టారు. ఈ గ్రామంలో భారీ సంఖ్యలో వాహనాలను దహనం చేసిన విషయం విదితమే. నూహ్ అల్లర్ల వెనక ఉన్న 50 మంది కుట్రదారులను పోలీసులు గుర్తించారు. దీనిపై నూహఖ్ ఎస్పీ వరుణ్ సింగ్లా మాట్లాడుతూ స్థానిక శాఖల అధికారులు కూల్చివేతలను చేపట్టారు. మేము వారికి భద్రత కల్పిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఎడిజిపి మమతా సింగ్ వద్ద ఓఎస్‌డిగా పనిచేస్తున్న నరేందర్ మాట్లాడుతూ, ' శాంతిభద్రతలకు సమస్యాత్మకంగా మారిన అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నాం' అని వెల్లడించారు. దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిపై స్థానిక అధికారులు 45 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. అల్లర్లు జరిగిన వర్గాల్లో అమర్చిన సిసిటివిల్లో నమోదైన దృశ్యాలను సైబర్ పోలీసుల బృందం సేకరిస్తోంది. ఓ వర్గం ఆధ్మాత్మిక యాత్ర చేపట్టిన సమయంలో సెలవులో ఉన్న నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లాపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అతడిని భివాని ప్రాంతానికి బదిలీ చేసింది. అతడి స్థానంలో ఎడిజిపి వద్ద ఓఎస్‌డిగా పనిచేస్తున్న నరేంద్ర బిజ్రానియాను నూహ్ ఎస్పీగా నియమించింది. నూహ్‌లో యాత్ర సమయంలో వరుణ్ సెలవులో ఉండగా, పాల్వాల్ ఎస్పీ లోకేందర్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. యాత్ర సమయంలో ఇక్కడ జరిగిన దాడులు, ఆ తర్వాత మత విద్వేషాలుగా మారి ఇతర ప్రాంతాలకు కూడా పాకిన



విషయం విదితమే. ఇదిలా ఉండగా, నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లా అల్లర్లు చెలరేగే ముందు రోజే సెలవులపై వెళ్లారు. దీంతో ఘర్షణలు మొదలైన సోమవారం నుంచి నూహ్ తాత్కాలిక ఎస్పీగా ఐపిఎస్ అధికారి నరేంద్ర బిజర్నియా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన గతంలో 2020 ఫిబ్రవరి నుంచి 2021 అక్టోబర్ వరకు నూహ్ జిల్లాలో పోలీస్ బలగాలకు అధిపతిగా ఉన్నారు. తాజాగా వరుణ్ సింగ్లా 160 కిలోమీటర్ల దూరంలోని బివానీ జిల్లాకు ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. సింగ్లా స్థానంతలో నూహ్ శాశ్వత ఎస్పీగా శుక్రవారం నరేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ మత ఘర్షణలకు కారణమైన వారిని విడిచిపెట్టబోమని, రాష్ట్రంలో పరిస్థితి వేగంగా సాధారణ స్థితికి వస్తోందని పేర్కొన్నారు.

# ఇథియోపియాలో మిలీషియా తిరుగుబాటు

## అత్యవసర పరిస్థితి విధించిన ప్రభుత్వం

**అడ్డీస్ అబాబా, ఆగస్టు 4:** ఆఫ్రికా ఖండంలోని ఇథియోపియా దేశ ప్రభుత్వం అత్యవసరపరిస్థితి విధించింది. ఇథియోపియాలోని అమ్‌హరాలో మిలిటరీ ప్యానో మిలీషియా సభ్యులకు మధ్య కొంతకాలంగా ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ వారం మొదట్లో ప్రారంభం అయిన ఈ ఘర్షణలు ఉధృతం కావడంతో అక్కడ భద్రతా సంక్షోభం ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతోందని భావించిన అమ్‌హరా ప్రాంతీయ ప్రభుత్వం ఫెడరల్ అధికారులను అదనపు సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ప్రకటించింది. ఉత్తర్వులు కేవలం అమ్‌హరా నగరానికి మాత్రమేపరిమితం చేసారా లేక మొత్తం దేశానికి వర్తింపచేస్తున్నారా అన్నది కూడా స్పష్టం కాలేదు. జరుగుతున్న దారుణాలను సాధారణ న్యాయవ్యవస్థప్రకారం నియంత్రించడం కష్టంగా మారింది. అందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చిందని ఆప్రకటనలో వెల్లడించారు. అత్యవసరస్థితి అమలుకు రావడంతో ఎక్కువమందిప్రజలు గుమికూడటానికి వీల్లేదు. పోలీసులు వారంటు లేకుండానే ఎవరినైనా అరెస్టుచేయొచ్చు. కర్ఫ్యూలు విధించే అవకాశం ఉంది. పొరుగున ఉన్న టిగ్రే ప్రాంతంలో రెండేళ్లపాటు అంతర్యుద్ధం కొనసాగిన సమయంలో ప్యానో మిలిటరీకి అటే ఇఎన్‌డిఎఫ్‌కి కీలక మిత్రుడిగా వ్యవహరించింది. ఆ అంతర్యుద్ధం గతేడాది నవంబరులో ముగిసిపోయింది. ఇటీవల ప్రాంతీయ పారా మిలిటరీ సమూహాలను బలహీనపరిచేందుకు ఫెడరల్ అధికారులు ప్రయత్నంచేసిన కారణంగా వారి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇఎన్‌డిఎఫ్ బలగాలు మిలీషియా సభ్యులమధ్య గోండార్‌లోని విశ్వవిద్యాలయం సమీపంలో గురువారం తీవ్రమైన పోరాటంజరిగిందని స్థానికులు చెప్పారు.ఇఎన్‌డిఎఫ్ బలగాలు యూనివర్సిటీని తమ అధీనంలోకి తెచ్చుకుంది. తర్వాత కొద్దిసేపటికే ప్యానో తీవ్రంగా ప్రతిఘటించింది. అనంతరం నగరం మొత్తాన్ని ఆక్రమించే ప్రయత్నాలుచేసినా అవిఫలించలేదు. మిలిటరీ విశ్వవిద్యాలయ పరిసరాలనుంచి వెనక్కిమళ్లిందని ఓ అధికారి వెల్లడించారు. తాజా పరిణామాలపై ఓ అజ్ఞాత మిలీషియా సభ్యుడు మాట్లాడుతూ అమ్‌హరా రాజధాని బహిర్‌దార్‌ను మిలీషియా సభ్యులు చుట్టుముట్టడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పాడు. రాజధాని నగరానికి 30 కిలోమీటర్లదూరంలోని మేరావిని తాము స్వాధీనంచేసుకున్నామన్నాడు. అయితే ఎంతవరకూ వాస్తవం అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఘర్షణలు చెలరేగుతున్న ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయాయి. అధికారులు విమానయాన సర్వీసులను రద్దుచేసారు.



# సెషన్స్‌కోర్టులో న్యాయపోరాటం చేస్తా

## స్టే ఉత్తర్వులు స్వాగతిస్తున్నా: పూర్ణేష్‌మోడీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** రాహుల్‌గాంధీపై క్రిమినల్‌పరువునష్టంకేసు దాఖలుచేసిన గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడిన కేసులో స్టే రావడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని, సెషన్స్ కోర్టు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధీ దాఖలుచేసిన అప్పీలును డిస్మిస్‌చేయాలని వాదించారు. మోడీ ఇంటిపేరుతో ఉన్నవారందరినీ రాహుల్ అవమానించారని, ప్రత్యేకించి గుజరాత్‌లోనిమోధ్‌వానిక్ కులానికి చెందినవారిని కించపరిచారన్నారు. ఈకేసు దాఖలుచేసిన విధానం, క్రమపద్ధతిని వివరిస్తూ దిగువకోర్టుల్లో తమకు సానుకూలమైన ఉత్తర్వులు లభించాయన్నారు. సూరత్‌లోని దిగువకోర్టులో పిటిషన్ దాఖలుచేసామని, కోర్టు ఆయనకు రెండేళ్లజైలుశిక్ష విధించిందని అన్ని వాదనలు విన్నతర్వాతనే 2023లో శిక్ష వేసిందన్నారు. రాహుల్ సూరత్ సెషన్స్ కోర్టులో స్టే పిటిషన్‌దాఖలుచేసారని, అయితే కోర్టు తిరస్కరించిందని, ఆనాటి తీర్పు తమకు అనుకూలంగా ఉందన్నారు. ఆ తర్వాత రాహుల్ హైకోర్టుకువెళ్లారని, అక్కడ కూడా స్టేకు తిరస్కరించిందని, అప్పుడు కూడా తమకు సానుకూలంగా వచ్చిందన్నారు. అత్యంత అరుదైన కేసుల కేటగిరీకిందకు రాహుల్‌కేసు రాదని పూర్ణేష్‌మోడీ వాదించారు.

సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్‌గవాయి, సంజయ్‌కుమార్,పిఎస్‌నరసింహలతోకూడిన న్యాయస్థానం ప్రముఖులపై చేసే విమర్శలు జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకించి ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# పవార్,థాకరే ఆధ్వర్యంలో'ఇండియా' మూడోసమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4: దేశంలోని** 26 రాజకీయ విపక్షాలు అన్నీ ఇప్పటివరకూ రెండుసార్లు జరిగిన భేటీ అనంతర ంమూడోసారి ముంబయిలో సమావేశం అవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ సమావేశాన్ని ఉద్ధవ్‌థాకరే శివసేన, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌లు నిర్వహిస్తారని కూటమి నేతలు వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు ఒకటి తేదీల్లోముంబయిలోజరుగుతుందని ప్రకటించారు. అంతకుముందు ఈ సమావేశాన్ని ఈనెల 25,26 తేదీల్లోనిర్వహించాలని నిర్ణయించారు. అయితే కూటమిలోని ఎక్కువమంది నాయకులు వారికి ఇతరత్రా ముఖ్యమైన పనులున్నందున ఆరోజు వీలుపడదని స్పసష్టం చేయడంతో సమావేశం తేదీలను మార్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకుగాను ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు ముందు ఈ కూటమి కనీసం ఐదారుసార్లు సమావేశాలు జరుపుకుంటుందని కూటమి నేతలు కొందరు వెల్లడించారు. ఇండియా కూటమి సభ్యులు అధికారంలో లేనిరాష్ట్రంలో మొట్టమొదటిసారి ఎన్సీపీ, శివసేనథాకరే వర్గాలు ఈ భేటీ నిర్వహిస్తుండటంతో ఈ మూడో భేటీకి సర్వత్రా ప్రాముఖ్యత నెలకొంది. అంతకుముందు అనేక తేదీలను గుర్తించి చర్చలు జరిపినప్పటికీ వివిధ పార్టీల్లోనినాయకులు ముందస్తుగా ఏర్పాటుచేసుకున్న కార్యక్రమాల కారణంగా ఆగస్టు 31, సెప్టెంబరు ఒకటవ తేదీకి సమావేశం కావాలని నిర్ణయించారు. 26 ప్రతిపక్ష పార్టీల్లో కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడీ, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేనయుబిటి, ఎస్పీ,ఎస్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ, ఆర్‌ఎల్‌డీ, ఎండిఎంకె, కొగునాడు మక్కల్ దేశీయ కట్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్, ఫార్వర్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్‌జోసెఫ్ వర్గం, కేరళ కాంగ్రెస్ మణి వర్గం, అప్నాదళ్ కమేరావాడి, మణితనేయ మక్కల్ కట్చి వంటి పార్టీలున్నాయి.



# దేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం వెన్నెముక

## - రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు



**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయ రంగం వెన్నెముకలాంటిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన వీసీ హాలు నందు సిఆర్. మీడియా అకాడమీ, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం-సంస్కరణలు అనే అంశంపై రైతులతో చర్చాగోష్టి సదస్సుకు ఆయనతోపాటు జిల్లా వ్యవసాయా సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, డిఎఓ సుబ్బారావు, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్, రాష్ట్ర సెరికల్చర్ డైరెక్టర్ డా.సీతారాములు, వ్యవసాయ శాస్త్ర నిపుణులు డా.కృష్ణా, డా.శ్రీనాథ్‌లతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో వ్యవసాయ రంగానికి గల ప్రాధాన్యతను, వ్యవసాయంతో అభివృద్ధిపొందిన పలువురు రైతులతో ముఖాముఃఖ చర్చగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 62% మంది జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడే జీవిస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు, కౌలు రైతులు ఆయువుపట్టులాంటివారన్నారు. అనంతర జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం సాధారణ విస్తీర్ణం 2.84 లక్షల హెక్టార్లు ఉండగా, ఇప్పటి వరకు 66 వేల హెక్టార్లలో రైతులు వివిధరకాల పంటలు సాగుచేస్తున్నారన్నారు.

వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలువ, అలసంద, పెసలు విత్తనాలను ప్రభుత్వం 80% సబ్సిడీతో అందిస్తున్నదన్నారు.

ఇందు కొరకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పంటలు వేసుకొని రైతులను గుర్తించిన తరువాత జాబితాను సిద్ధం చేసి ఆన్‌లైన్ ప్రక్రియతో ఎడ్జికృషి యాప్ ద్వారా విత్తనాల సరఫరాను త్వరలో చేపట్టనున్నామన్నారు. వ్యవసాయ సలహా మండలా ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రైతులకు అన్ని విధాల మేలు జరుగుతోందని, వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులను ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సహిస్తోందన్నారు.

# ఉమ్మడి అనంత నేతలతో చంద్రబాబు భేటీ

## - సమిష్టిగా కృషి చేస్తూ అన్ని ఎమ్మెల్యేలు, ఎంపి స్థానాలు గెలుపొందాలి - అక్రమ కేసులకు భయపడవద్దు.. - సాగు నీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలి - ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి



**కదిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఉమ్మడి అనంత తెలుగుదేశం పార్టీ నేతలతో శుక్రవారం కదిరి నియోజకవర్గంలోని కొక్కంటి క్రాస్లఓని సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బేటీ అయ్యారు. ఈ సమావేశంలో వివిధ రకాల అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. తాగునీటి ప్రాజెక్టులు, పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, తదితర అంశాలపై చర్చించి నేతలకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి ఉమ్మడి అనంతపురంలోని 14 అసెంబ్లీ స్తానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలకు అవగాహన కలిగే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. వైకాపా ప్రభుత్వ అ రాచకాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఎం డగట్టాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించే విధంగా ముందుకెళ్లాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకు ముందు చంద్రబాబు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడి నియోజకవర్గ పరిస్థితులపై ఆరాతీశారు. కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి శాయాశక్తుల కృషి చేయాలని

ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల అధ్యక్షులు బికె.పార్థసారధి, కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, ఈరన్న, శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాస్టర్‌ప్లాన్, రాజధాని జోన్ల గురించి జగన్‌కు తెలియదా?

## - చట్టాలను ధిక్కరించి రాజధానిని నాశనం చేయాలనే కుట్ర

## - మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ధ్వజం



**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని జోన్ల గురించి సిఎం జగన్‌రెడ్డికి తెలియదా? పేదలకు ఆర్-3 రెసిడెన్షియల్ జోన్‌లోకాకుండా మొత్తం మాస్టర్ ప్లాన్‌ను డిస్ట్రర్బ్‌చేసి, మరలా ప్రత్యేకంగా 1402 ఎకరాలతో ఆర్-5 జోన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నాన్ పొల్యూటింగ్ ఇండస్ట్రియల్ జోన్‌లోని 570 ఎకరాలు, బిజినెస్ పార్క జోన్‌లోని 31 ఎకరాలు, టౌన్ సెంటర్ జోన్‌లోని 42 ఎకరాలు, రీజినల్ సెంటర్‌లోని 74 ఎకరాలు, ఇతరత్రా కలిసి మొత్తంగా 1402 ఎకరాలు లాక్కొని ప్రత్యేకంగా మరొక జోన్ ఏర్పాటు చేయాల్సి అవసరం ఏంటని ప్రశ్నించారు. రాజధానిని నాశనం చేయాలనే ఆలోచనతోనే జగన్ ఇలా మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని నమ్మబలికారని అన్నారు.. అవసరం లేకపోయినా గతంలోసుప్రీం కోర్టు చెప్పినదానికి విరుద్ధంగా ఇళ్లస్థలాల ముసుగులో ప్రత్యేకంగా ఆర్-5 జోన్ కేటాయించడాన్నే రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వొద్దని రాజధాని రైతులు, ప్రతిపక్షాలు అనటం లేదని పేర్కొన్నారు.. పేదల నివాసాలకు సిద్ధంగా ఆర్-3 జోన్‌లోని 1675 ఎకరాలు సిద్ధంగా ఉండగా, అక్కడ కాకుండా రాజధాని అభివృద్ధికి దోహదపడే ఇతర జోన్లను నాశనం చేసి, భైములు లక్కోవడాన్నే తప్పుపట్టారని అన్నారు. సిఆర్డీఏ యాక్ట్, హైకోర్టు తీర్పు, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిమరీ జగన్‌రెడ్డి రాజధానిని నాశనం చేయాలనే కుట్రలో భాగంగా పేదలకు ఇళ్లు అనే నాటకం మొదలెట్టారన్నారు.. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో 72 వేలమంది పేదకుటుంబాలు ప్రభుత్వమిచ్చే ఇళ్ల కోసం ఎదురుచూస్తుంటే మూడున్నరేళ్లుగా వారికి న్యాయం చేయని సిఎం వారికి రాజధానిలో ఇళ్లు కడతారా? అని ప్రశ్నించారు. తానొక్కడినే పేదల పక్షపాతి అయినట్టు,పదేపదే పేదల జపం చేస్తూ భూప్రపంచంలో అందరికంటే ఎక్కువగా వారిని వంచిస్తున్న జగన్‌రెడ్డి కుట్రలు, మోసాల్ని రాష్ట్ర హైకోర్టు భగ్నంచేసిందని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతి అయినా, రాష్ట్రంలో అయినా నిజంగా పేదలకు న్యాయం చేసి, వారిజీవితాల్లో వెలుగులు నింపింది చంద్రబాబే అన్నారు. పేదలకు ఇళ్లప్లాట్లు అందనివ్వకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుపడినట్టు జగన్‌రెడ్డి విషప్రచారానికి తెరతీశారన్నారు.. రాజధానిలో అనేక అవసరాల కోసం చంద్రబాబు దాదాపు21 జోన్లు ఏర్పాటుచేసి , 53,677 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. ప్రధానమైన ఆర్-3 జోన్‌లో నివాసాల కోసం 11,861 ఎకరాలు కేటాయించారని తెలిపారు.. దానిలో రాజధానికి భూములిచ్చిన రైతులకు, గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన వారికి ప్లాట్లు, ఇతర అవసరాలకు పోగా ఇంకా 1675 ఎకరాల భూమి మిగిలి ఉందన్నారు. గతంలో ఇదే ఆర్3 జోన్‌లోని భూమిలో 44 ఎకరాల్లో చంద్రబాబు 5,024 ఇళ్లను పేదల కోసం నిర్మించారని అన్నారు.

# శాస్త్రోక్తంగా చెంగల్వరాయస్వామి ధ్వజారోహణం ఆడికృత్తిక ఉత్సవాలకు శ్రీకారం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగాసాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వరాయస్వామి ఉత్సవమూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చారు.ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ సారథ్యంలో పూజా కార్యక్రమాలను ఆలయ సంప్రదాయం మేరకునిర్వహించారు. హోమాలు, కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణలతో చెంగల్వరాయస్వామి ఎదురుగా ధ్వజపతాక ముగ్గను తీర్చిదిద్ది ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్చారణలతో శా స్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమపూజలను జరిపి హోమగుండంలో పూజద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి గావించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి చెంగల్వరాయస్వామి మూలవిరాట్టుకు విశేషపూజలను జరిపి పూర్ణహారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కెవి.సాగర్‌బాబు దంపతులు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపులుఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు ,ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి రాయల్, జయశ్యాం రాయల్, కొండూరు సునీత, రమాప్రభ,పసల సుమతి, లక్ష్మీ,జయమ్మ,వైకాపా నాయకులు కోళ్ళూరు హరినాయుడు, సెన్నీర్‌కుప్పం శేఖర్, కంఠా ఉదయ్‌భాస్కర్‌నాయుడు, బాలాగౌడ్, సునీల్, తేజ తదితరులు పాల్గొన్నారు.వేద పండితులు అర్ధగిరి,గోవిందు వేదమంత్రాలు పఠిస్తుండగాఆలయ ఆర్చకులు పూజలు నిర్వహించారు. సూపరింటెండెంట్‌లు. ఎఇఓ, ఆలయ ఇన్స్పెక్టర్లు, పిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6, 7, 8 తేదీల్లో టిడిపి నేతల బృందం ప్రాజెక్టుల సందర్శన

## - ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని నిర్ణయం.. బికె.పార్థసారధి

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేతలు మరో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొన్ని ప్రాజెక్టులను సీమ జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. చంద్రబాబును మార్గదర్శకంగా చేసుకుని పలు సాగునీటి ప్రాజెక్టులను పలు సాగునీటి పథకాలను పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నేతలు నిర్ణయానికి వచ్చారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో పలు ప్రాజెక్టులను సందర్శించాలని ప్రణాళిక రూపొందించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పరిశీలన, ఆగిపోయిన పనులు, రైతులకు నష్ట పరిహారం చెల్లించని విషయాలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర నాయకులు, ముఖ్య నాయకులు మూడు రోజులపాటు హంద్రీనీవా ప్రాజెక్టులను సందర్శిస్తారని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బికె.పార్థసారధి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 6వ తేదిన పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన జిల్లేడుబండ ప్రాజెక్టును సందర్శించి ఉంటుంది అని చెప్పారు. ఆగస్టు 7వ తేదిన మడకశిర నియోజకవర్గంలో జరిగిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు పరిశీలన ఉంటుంది అని, మడకశిర, అగళి, రొళ్ల, గుడిబండ, అమరాపురం మండలాల్లో పర్యటన ఉంటుంది అని ఆయన తెలిపారు. ఆగస్టు 8వ తేదిన పేరూరు, హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పరిశీలన ఉంటుందని బికె.పార్థసారధి తెలిపారు.

# నేడు ఎస్ఆర్ఎంలో దౌత్య,విద్యావేత్తల సమావేశం

## - అంతర్జాతీయంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చాగోష్టి

**మంగళగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు,దౌత్య,విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరగనుంది.యూనివరి ్సటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడిస్ విభాగం ఈ సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.13దేశాల నుంచి రాయబారులు,విద్యా నిపుణులు సమావేశానికి హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా రాష్ట్ర సమాచార కమీషనర్ పి.శామ్యూల్ జొనాథన్ గౌరవ అతిధిగా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యావకాశాలు,విద్యా సంబంధ అభివృద్ధిపై ప్రత్యేక చర్చాగోష్టి నిర్వహించనున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని,యూనివరి ్సటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పేరున్న విద్యా నిపుణులు కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత పేర్కొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చేస్తున్న తప్పులపై యుద్ధం

## -ప్రజా జీవితాన్ని వైఎస్సార్సీ అపహాస్యం - నా పర్యటనను అడ్డుపడిన ఉన్మాది

## -ప్రాజెక్టుల సందర్శనలో నిప్పులు చెరిగిన చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చేస్తున్న తప్పులపై యుద్ధాన్ని ప్రకటించానని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పూతలపట్టులో యుద్ధభేరి బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మూడు జిల్లాల్లో తన పర్యటనలో ఎవరూ నాకు అడ్డురాలేదని, కానీ నేను పుట్టిన ఈ జిల్లాలో ఒక ఉన్మాది నాకు అడ్డుపడ్డాడని అన్నారు.. ప్రజాజీవితాన్ని అపహాస్యం చేస్తున్న ఒక అహంకారి నన్నుఅడ్డుకునే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయనలాంటి వారిని చాలా మందిని చూశానన్నారు. దోచుకున్న డబ్బు ఉందని పెద్దిరెడ్డి అహంకారంతో ఎగిసిపడుతున్నారని అన్నారు. అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయటానికనిన, దోచుకోవటానికి కాదన్నారు. వైకాపా ఇచ్చిన ఒక ఛాన్స ..ఆఖరి ఛాన్స్ అవుతుందన్నారు. ఇదే చివరి ఎన్నిక ఆపార్టీకి అని పేర్కొన్నారు. నిన్న పులివెందులకు పోతే వైనాట్ పులివెందుల ..అనే స్లోగన్ విన్పించిందన్నారు.. సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చేసిన తప్పులపై యుద్ధాన్ని ప్రకటించానని అన్నారు. హంద్రీనీవాఫౌండేషన్ వేసింది అన్న ఎన్టీఆర్ అని అన్నారు.. రాబోయే రోజుల్లో ఈ ఐదు మండలాలకు హంద్రీనీవా నుంచి నీరు ఇచ్చే బాధ్యత నాది..అని అన్నారు. తాను అంగళ్ల గ్రామానికి వస్తే.. నన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.. మనవాళ్ల తరిమితే పారిపోయారన్నారు. అక్కడ నుంచి పుంగనూరు వస్తే గొడవలు చేశారని అన్నారు. రౌడీ మూకలను అడ్డుపెట్టుకుని పెద్దిరెడ్డి మాపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. సిగ్గులేకుండా మళ్లీ చిత్తూరు బంద్ అని పిలుపునిచ్చారన్నారు. బుద్ధి ఉన్నవాళ్లు అయితే వాళ్లే దాడిచేసి .వాళ్లే బంద్‌కు పిలుపునిస్తారా? అని ప్రశ్నించారు. తాను పర్యటనకు వచ్చినపుడు వైకాపా వాళ్లు రోడ్డుమీదకు రాకుండా ఎస్పీఎందుకు నివారించలేదని అన్నారు. వారిని ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు. దీంతో తెదేపా సానుభూతిపరులు రోడ్లమీదకు వచ్చారని అన్నారు. అలాంటి సమయంలో ఇద్దరినీ పంపాలనిన, కానీ తెదేపా వారిపై ఎస్పీ ఎందుకు లాఠీచార్జి చేయించారని అన్నారు. తనకు కేంద్రం ఇచ్చిన ఎన్ఎస్జీ భద్రత ఉందని వాళ్ల లేకపోతే నాపైనా గొడ్డలి వేటు వేసేవాల్లు ఏమో అని అన్నారు. తనను కట్టడి చేయటం సైకో వల్ల కాదన్నారు. బొబ్బిలి పులిలా అవుతానని, కొదమసింహంలా ఉంటానన్నారు. మీరు కర్ర తీసుకువస్తే నేను నేను కర్రతోనే సమాధానం చెబుతానని అన్నారు. హంద్రీనీవాకు చుక్కనీరు తేలేదని, రూ,5,036 కోట్లతో పనులు అని దోచుకున్నారని అన్నారు.. పుంగనూరు పుడింగ్ మంత్రవా? కాంట్రాక్టరువా అని అన్నారు. అవులపల్లిలో రైతులకు పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టు కడతారట,రైతుల జోలికి వస్తే తాట తీస్తా..అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టటానికి నిబంధనలు ఉంటాయని, పెద్దిరెడ్డి చేసిన తప్పుడు పనికి ..ఆవులపల్లి కాంట్రాక్టర్‌పై రూ.100 కోట్ల జరిమానా వేశారని అన్నారు. నా ప్రయత్నాన్ని, సంకల్పాన్నిఎవరూ దెబ్బతీయలేదని, నా ఆలోచన రాష్ట్రం నష్టపోయిందన్నారు.

# వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు అభినందనీయులు - సిఎం జగన్

## జర్నలిస్టు రెహనా రచించిన టీర్కీ ఎట్‌దయేట్ 7.8 పుస్తకాన్ని ఆవిష్కరించిన జగన్



**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతికూల పరిస్థితులను సైతం ఎదురించే క్షేత్ర స్థాయిలో సాహసోపేతంగా వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు అబినందనీయులను ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వ్యాఖ్యానించారు. నిజాలను నిర్భయంగా ప్రజలకు వివరించే అక్షరయోధులు చిరస్థాయిగా ఉంటారన్నారు,వర్తమాన పాత్రికేయ వ్యవస్థలో మహిళా జర్నలిస్టులు సత్యశోదనకు ఇస్తున్న ప్రాధాన్యతను మెచ్చుకోకుండా ఉండలేమన్నారు.సీనియర్ జర్నలిస్టు రెహన రచించిన టీర్కీ ఎట్‌దయేట్ 7.8 పుస్తకాన్ని సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో భూకంప తీవ్రతకు అతలాకుతలం అయిన టర్కీలో రెహనా క్షేత్రస్థాయిలో పర్యటించి రిపోర్టింగ్ చేసారు.ఈ సందర్భంలో తీవ్ర సం క్షోభ సమయంలో క్షత్రస్థాయిలో రిపోర్టింగ్ కష్టమని,రెహనా అక్కడి పరిస్థితులను,తన అనుభవాలు,అనుభూతులను పుస్తక రూపంలో తీసుకుని రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహదారు (ప్రజావ్యవహరాలు) సజ్జల రామకృష్ణుడు మాట్లాడుతూ జర్నలిస్ట్ జీవితంలో సత్యశోధన కీలకమైందన్నారు.రెహనా వంటి జర్నలిస్టులు అరుదగా ఇప్పుడున్నారన్నారు.తాను జర్నలిస్టు ఎంతో సంతృప్తిగా ఎంతో మనోసంతృప్తితో పనిచేసేవాడినన్నారు. పాత్రికేయులకు క్షేత్ర స్థాయి అనుభవాలను ఎన్నో ఉంటాయని వాటిని అక్షరాలు మలిచి పుస్తకాలుగా ప్రచురిస్తే భవిష్యత్తు తరాలకు మార్గదర్శినిలుగా ఉంటాయని సమాచార శాఖ కమీషనర్ తుమ్మావిజయకుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# వైభవ్ జ్యూయలర్స్‌కు మరొక అరుదైన గుర్తింపు

**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త** శ్రీ విపుల్ షా అధ్యక్షతన రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) ఈనెల 3న ముంబైలో జరిగిన ఐఐజెఎస్ ప్రీమియర్ షో సందర్భంగా ఇండస్ట్రీ లెజెండ్ అవార్డులతో భారతదేశం అంతటా 20 మంది రిటైలర్లను పరిశ్రమలో వారి వృద్ధి, విజయాలను గుర్తించి సత్కరించిందని మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేటు లిమిటెడ్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జె.రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంకు చెందిన వైభవ్ జ్యూయలర్స్ సిఎండి, గ్రంధి భారత మల్లికా రత్నకుమారి ఈ ఇండస్ట్రీ లెజెండ్లలో ఒకరుగా గుర్తించబడ్డారు.

# కొత్తగా కమిషనర్ బాధ్యతలు: పాత సమస్యలు శాఖల మధ్య సమన్వయంతో పరిష్కారమయ్యేనా?

**శ్రీకాళహస్తి,ఆగస్టు 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని సమర్ధవంతంగా పరిపాలిస్తూ,అభివృద్ధి పథంలో నడుపుతూ,ఎన్నో పథకాలను అమలు చేస్తూ,రెవెన్యూ, దేవాదాయశాఖలో సమన్వయంగా పని చేసి పట్టణాన్ని క్లీన్ సిటిగా రూపొందించిన కమిషనర్ రమేష్‌బాబు కొత్తగా రెండవ సారి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన మళ్ళీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పట్టణాభివృద్ధిని కాంక్షించే పలువురు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవను ప్రసంశించారు.వైకాపా అధికారం చేపట్టిన తరువాత శ్రీకాళహస్తి మున్సిపాలిటికి కౌన్సిల్ ఎన్నికలు జరగలేదు. దాంతో ప్రత్యేకాధికారుల పాలనలో సాగింది. అంతేకాక ఇక్కడ రెగ్యూలర్ కమిషనర్లు పని చేయలేకపోవటంతో మండల పరిషత్ నుంచి డెప్యూటేషన్‌మీద ఓ కమిషనర్‌ను ఎంఎల్ఏ తెచ్చుకున్నారు. ఆయన డెప్యూటేషన్ కాల పరిమితి ఈనెల 4తో ముగిసింది. దాంతో రాబోవు ఎ న్నికలను దృష్టిలో ఉంచుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడుపుతూ అందరిని కలగొలుపుగా నడిపించే కమిషనర్‌గా మంచి పేరు ఉన్న రమేష్‌బాబును నియమించుకున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యలు చేపట్టిన వవెంటనే రమేష్‌బాబు శానిటేషన్ మీద దృష్టి పెట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావును సూచించారు. అలాగే మున్సిపల్ రాబడిని పెంచుకొనుటకు, సకాలంలో పన్నులు వసూలు చేయటానికి రెవెన్యూ అధికారి పిఎంవి నారాయణరెడ్డితో సమీక్షించుకున్నారు. కాళహస్తి మున్సిపాలిటి అభివృద్ధికి రమేష్‌బాబు 2017-2019లో బాధ్యతా యుతంగా జవాబుదారితనంతో పని చేసారు. ప్రభుత్వాలు మంజూరు చేసే పథకాలను సకాలంలో సద్వినియోగం చేసుకోవటంలో ఆయన ప్రణాళికా బద్దంగా పని చేసారు. నిధులు సాధించటం నాయకుల పని కాగా వాటిని బాధ్యతా యుతంగా సద్వినియోగం చేయటంలో కమిషనర్‌గా రమేష్‌బాబు పరుగులు తీసారు. ఆయన పని చేసినపుడు టిడ్కో ఇళ్ళు 6వేలు మంజూరు అయ్యాయి. వాటి నిర్మాణం, లబ్దిదారుల ఎంపిక, వారికి కేటాయింపులు చేసారు. పనులను కాంట్రాక్టర్లు పూర్తి చేయుటకు వారి వెంట పడి పరుగులు తీయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన అమృత పథకంలో మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేయటంలో ఆయన కృషి ప్రసంశనీయంగా చెప్పవచ్చు.స్వర్ణముఃఖ నదిలోని మురుగునీటిని ఊరుబయటకు పంపి శద్ధి చేసి మంచినీటిగా పంటపొలాలలకు వాడుకునేందుకు రచించిన పథకాన్ని అమలు చేయటంలో ఎంతో కృషి చేసారు.రూ.26కోట్లతో అమృతపథకంలో సెవెరేజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటుకు శంకుస్థాపనలు చేయించారు. కాంట్రాక్టర్లను పరుగులు తీయించి పనులు ప్రారంభించుటకు సన్నాహాలు చేసారు. కాగా అయ్యలనాడు చెరువును ఆధునీకరించుటకు అక్కడ బోట్ క్లబ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేసారు.ఇక్కడ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో నిధులుచాలకుండా ఆ నిధులతో మున్సిపల్ ఆవరణను ఆధునీకరణ పనులు చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణం పుణ్యక్షేత్రం కాబట్టి ఇక్కడకు ప్రతి రోజూ వేలాది మంది అతిదులు వస్తుంటారు. కాబట్టి టెంపుల్‌టౌన్‌లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.గతంలో పని చేసినపుడు అలాగగే శ్రద్ధ వహించారు. ప్రస్తుతం వస్తూనే ఈ అంశంపై స్పందించారు. గతంలో దేవస్థానం నాలుగుమాడావీధులను శుభ్రం చేయటానికి 54 మంది మహిళను కేటాయించారు. వారితో సమన్వయం చేసి పనులు చేయించుకుని క్లీన్ సిటిగా తీర్చి దిద్దారు.



నాలుగుమాడావీధుల్లో పారిశుద్ధ్య కార్మికులు చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

# పెద్దిరెడ్డి అండతో పేట్రేగిన వైఎస్సార్సీ గూండాలు

## - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ గూండాలు చంద్రాబునాయుడుపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. అంగల్లు, పుంగనూరుల్లో శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి పథకం ప్రకారం దాడులు చేయించారని ఆరోపించారు. జెడ్‌ప్లస్ రక్షణ ఉన్న చంద్రబాబుపై దాడికి తెగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న వారే భౌతిక దాడులు చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారన్నారు. శుక్రవారం నాటి ఘటనలకు సీఎం జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రాజకీయాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అతని జాగీరు కాదని కాలవ హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటనలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను విస్మరించిన జగన్ ప్రభుత్వంపై కేంద్రం దృష్టి పెట్టాలన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ వైసీపీ అరాచకాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.



# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల కుటుంబాలకు జీవన భరోసా

## -తెలంగాణా బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పేద,మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు జీవన భరోసాను కల్పిస్తోందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం అన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే వెయ్యిఏనుగుల బలం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్‌కు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బిసి కమిషన్ చేస్తున్న అధ్యయనంకు స్వామివారిదీవెనలు కోరానన్నారు. తెలంగాణా బిసిల అభివృద్ధికి ,ప్రజల సంక్షేమానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు డాక్టర్ వకుళాభరణం తెలిపారు. ప్రజల జీవనప్రమాణాల మెరుగుదలకు పలు సిఫార్సులను ప్రభుత్వానికి త్వరలో అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు, అనుచరులతో కలసి డాక్టర్ వకుళాభరణం తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళారు. టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లుచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అప్పాజా రాష్ట్ర అధ్యక్షునిగా సీనియర్ ఫోటో గ్రాపర్ చలసాని విజయభాస్కర్ ఎన్నిక



**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్సు అసోషియేషన్(అప్పాజా) అధ్యక్షునిగా సీనియర్ ఛాయాగ్రహకుడు డాక్టర్ చలసాని విజయభాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హిందు ఫోటో గ్రాఫరుగా సుదీర్ఘకాలం పనిచేసి సీహెచ్‌వివిఎస్ విజయభాస్కరరావు ప్రసు ్తతం ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నారు.పలు రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ అవార్డులను ఎన్నుకున్నారు.అప్పాజా ఎపీయు డబ్ల్యుజెకు అనుబంధ సంస్థగా ఉంది. ప్రధాన కార్యదర్శిగా వి.రూబెన్ బెసాలియల్(విజయవాడ), కోశాధికారిగా జి.మహేష్(విజయవాడ), ఉపాధ్యక్షులుగా ఎన్.సాంబశివరావు(విజయవాడ), వి.పెద్దిరాజు(వైజాగ్),.షేక్ రియాజుద్దీన్(ఏలూరు), జి.గిరిబాబు(తిరుపతి).సంయుక్త కార్యదర్శులుగా సిహెచ్‌మస్తాన్(విజయవాడ), కె.విక్టర్ డేనియల్(అనంతపూర్). దూదేకుల హుస్సేన్(కర్నూల్) విఆర్ ఉమామహేశ్వరరావు(గుంటూరే) ఎన్నియ్యారు.పలువురు వివిద ప్రాంతాలనుంచి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటాం

- పక్కా సమాచారం అందాక సిఎం నిర్ణయం
- పోలవరం బ్యాక్ వాటర్‌పై ఎపితో కలిసి పరిష్కారానికి కృషి
- రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష
- వరద నష్టాలపై మంత్రి ప్రశాంతరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా తెలంగాణలో ఇటీవల జరిగిన నష్టాలకు సంబంధించి బాధితులను అన్ని రకాలుగానూ ఆదుకుంటామని శాసనసభా వ్యవహారాల మంత్రి వి ప్రశాంతరెడ్డి స్పష్టం చేశారు. వరదలపై పూర్తిగా పక్కాగా సమాచారం రావాల్సి ఉందని, అది అందిన తదుపరి ముఖ్యమంత్రి కేసీఆర్ తగు నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. శాసనసభలో వరద నష్టాలపై శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో సభ్యులు ప్రశ్నలకు ప్రభుత్వం తరపున మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలం గాణకు జరుగుతున్న నష్టంపై పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలతో వరదలు పోటెత్తాయని, అయితే సీఎం కేసీఆర్ సమయస్ఫూర్తితో, చతురతతో సకాలంతో స్పందించి అందరినీ అప్రమత్తం చేయడంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం భారీగా తగ్గిందన్నారు. వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 150 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఈ విధంగా 770 నివాసాల నుండి ప్రజలను వరద ముంపు నుండి కాపాడామని చెప్పారు. రాష్ట్రంలోని 139 గ్రామాల్లో వరదల నష్టం ఎక్కువగా జరిగిందని తెలిపారు. 419 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని, మరో 7,500 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వెల్లడించారు. కూలిన ఇళ్లకు గృహలక్ష్మి పథకంతో కలిపి 3 లక్షల రూపాయల వరకూ ఇస్తామన్నారు. అలాగే పాక్షిక నష్టం జరిగిన వాటికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా వరదలో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల వరకూ పరిహారం ఇస్తామని తెలియచేశారు. వర్షాల కారణంగా జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. వరద నష్టంపై అంచనాలు వేయకుండా ప్రతిపక్ష సభ్యులు ఎలా వాటికి లెక్కకడతారని ప్రశ్నించారు. అన్ని శాఖల నుండి నివేదికలు వచ్చిన తర్వాత పంట నష్ట పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని తెలియచేశారు. మిషన్ కాకతీయ వల్ల వరద ప్రమాద తీవ్రత తగ్గిందని పేర్కొన్నారు. గతంలో ఏటా వేల సంఖ్యలో చెరువులకు గండ్లు పడేవని, అయితే మిషన కాకతీయ వద్ద చెరువుల వ్యవస్థ బలపడిందని వెల్లడించారు. గత మూడేళ్లుగా గ్రేటర్ హైదరాబాద్‌లో వరదల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి వల్ల నష్టం తగ్గిందని చెప్పారు. అంతేకాకుండా నాలాల అభివృద్ధి వల్ల జీహెచ్ఎంసీలో నూ నష్టం తగ్గించగలిగామన్నారు.

### కేంద్ర సాయంపై ఎదురుచూడలేదు

వరదలు, వడగండ్ల వానలు తదిర ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రంలో జరిగిన నష్టాలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సహాయంపై ఎప్పుడూ ఎదురు చూడ లేదని తెలిపారు. కేంద్రం సాయం చేసినా, చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు పరిహారం ఇచ్చామని వెల్లడించారు. కేంద్రం ఎన్‌ఆర్‌డిపి నుండి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి ఇవ్వ లేదన్నారు. 2018 నుండి 2022 వరకూ ప్రకృతి వైపరీత్యాలు జరిగిన వివిధ రాష్ట్రాలకు 44,290 కోట్ల రూపాయలు ఇస్తే, ఇందులో తెలంగాణ పట్ల వివక్షత చూపి రూపాయి కూడా ఇవ్వకుండా సున్నా చేసిందని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కేంద్రం సహాయం చేయకపోయినా 1,450 కోట్ల రూపాయల మేర రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చినట్లు వివరించారు. రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత చూపుతోందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న పసల్ బీమా వల్ల రైతులకు ఉపయోగం ఏదీ లేదని వ్యాఖ్యానించారు. మూడు గంటలు ఇస్తామని కాంగ్రెస్, మోటార్లకు మీటర్లు పెడతామని బిజెపిలు చెబుతున్నాయని, ఇవి తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తాయని నిలదీశారు.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో విద్యుత్ సరఫరా మెరుగు

శాసనమండలిలో మంత్రి జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** హైదరాబాద్ ఓల్డ్ సిటీలో 1404.58 కోట్ల రూపాయలతో నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఇందనశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సమాధానం తెలిపారు. మీర్జా రియాజల్ హసన్, మిర్జా రహమత్ బేగ్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ పాత నగరంలో ఏలాంటి అనధికార విద్యుత్ కోతలు లేవని ఆయన తెలిపారు. టిఎన్‌పిడిసిఎల్ 447.29 కోట్ల రూపాయలతో మౌళిక వసుతులు కల్పి స్తున్నదని తెలిపారు. ట్రాన్స్‌కో 957.29 కోట్లతో మౌళిక వసతులు అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. ఏదైనా మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు కానీ కోతలు లేవని అన్నారు. అండర్‌గ్రౌండ్ కేబుల్ పై విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని ప్రస్తుతం ఆ విధమైన ఆలోచన లేదని ఎంఎల్‌సిలు అడిగిన ప్రశ్నకు జగదీశ్వర్ తెలిపారు.

## డబుల్‌బెడ్ ఇంటిపట్టా కోసం హల్‌చల్

ప్రధాన రహదారిపై పెట్రోల్ బాటిల్‌తో ఒకరి ఆత్మహత్యాయత్నం

**పుల్కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** డబుల్‌బెడ్ ఇంటి కోసం ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో ప్రధాన రహదారిపై హల్‌చల్ చేస్తూ ఆర్టీసి బస్సు ఢీకొనడంతో అతడి కాలు నుజ్జునుజ్జయిన ఘటన పుల్కల్‌లో శుక్రవారం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గంలోని మండల కేంద్రమైన పుల్కల్‌కు చెందిన బట్టి చిరంజీవిరాజుకు డబుల్‌బెడ్ ఇల్లు మంజూరయింది. ఇల్లు మంజూరు అయినా ఇంటి పట్టా సర్టిఫి కెట్‌ను ఇవ్వడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాప్యం చేస్తున్నారని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పెట్రోల్ బాటిల్ పట్టుకుని రోడ్డుపై అటూ ఇటు వెళుతున్న వాహనాలను అడ్డుకుంటూ హల్‌చల్ చేస్తున్నాడు. అదే తరుణంలో అటుగా వస్తున్న ఆర్టీసి బస్సుకు అడ్డుగా వెళ్లడంతో చిరంజీవి కాలిపై నుంచి బస్సు పోయిందన్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పుల్కల్‌కు 48 డబుల్‌బెడ్ ఇండ్లు నిర్మించి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. క్షతగాత్రుడి భార్య బట్టి మమత పేరిట డి-1 సెక్షన్‌లో ఇంటిని కేటాయించారు. లబ్ధిదారులందరూ ఆ ఇండ్లలోనే నివాసం ఉంటున్నారు. ఇంటి సర్టిఫికెట్లను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఆలస్యం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని తహసీల్దార్ రాజయ్య దృష్టికి 'ప్రభాతవార్త' తీసుకుపోగా బట్టి మమత కూడా కుటుంబసభ్యులతో డబుల్‌బెడ్ ఇంట్లోనే నివాసం ఉంటున్నారని, ఇంటి సర్టిఫికెట్ ఇంకా జారీ చేయలేదన్నారు.

## సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రొఫెసర్ హరగోపాల్




కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన కార్మిక గర్జన ర్యాలీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** సంఘటిత, అసంఘటిత రంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సామాజిక వేత్త ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక గర్జన పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్‌లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికరంగాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆ ఊసే ఎత్తటం లేదని ఆరోపించారు. 2016లో సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన 5 జీవోలకు నేటికీ గెజిట్ ముద్రించలేదని గుర్తు చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణ, కే.సూర్యంలు మాట్లాడుతూ కనీసవేతనాల 5 జీవోలను గెజిట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత కార్మికులకు కనీస పెన్షన్, బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాధర్నాలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా కార్యదర్శి పి.రంగారావు, ఐఎఫ్‌టియూ ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.హన్మేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ వివిధ కార్మిక సంఘాల నేతలు, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రాష్ట్రంలో గురుకుల విద్యార్థులకు కార్పొరేట్ విద్య

- ఎనిమిదేళ్లలో 731 గురుకులాలు
- రూ.13,528 కోట్లు వ్యయం చేశాం
- మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అంతేకాకుండా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 8 సంవత్సరాలలో 731 గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. గురుకులాల నిర్వహణకు రూ.13,528కోట్ల రూపాయలను ఖర్చుచేశామన్నారు. గురుకుల విద్యా సంస్థలు సాధించినటువంటి విజయాలు దేశానికి గర్వకారణం అన్నారు. ఏ ప్రాంతమైతే విద్యావ్యవస్థలో ఉన్నతంగా ముందుకు వెళ్తుందో ఆ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని సిఎం నమ్మారన్నారు. ఈక్రమంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు గురుకులాలు స్థాపించారన్నారు. విద్యకు దూరంగా ఉన్న వీరందరిని నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గురుకులాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. 1971లో నల్గొండ జిల్లాలో సర్వేల్‌లో గురుకుల పాఠశాలలను స్థాపించారన్నారు. ఆ గురుకులంలో చదువుకున్న వారు ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. గత ప్రభుత్వాలు గురుకులాలు స్థాపించినప్పటికీ వాటిని అభివృద్ధి చేయలేదన్నారు. పట్టించుకోలేదన్నారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత గురుకులాకు కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 731 గురుకులాలను ప్రారంభించి, సకల సౌకర్యాలు కల్పించారన్నారు. పాతవి, కొత్తవి మొత్తం 1022 గురుకుల పాఠశాలలను అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వాటిని అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. డిగ్రీస్థాయిలో గురుకులాలను స్థాపించడం జరిగిందన్నారు. ప్రత్యేక కోర్సులను డిగ్రీ కళాశాలల ద్వారా అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గురుకులాల్లో చదివిని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించి, మంచి జీవితాన్ని గడుపుతున్నారన్నారు. సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వర్గాల వారీగా అందరికి గురుకులాలు ఉన్నాయని, కానీ మైనార్టీలకు డిగ్రీ విద్యను అందించేందుకు కళాశాల లేదని, ఈ విషయంలో మంత్రి చొరవ తీసుకోవాలన్నారు.

### ఆరోగ్య లక్ష్మి పథకంతో 1.93 కోట్ల మందికి లబ్ధి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్‌ల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకం అద్భుతంగా అమలవుతుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో కోటి 93లక్షల 60వేల 944 మంది లబ్దిపోందుతున్నారన్నారు. వీరిలో 20,67,055 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, 19,26,388 మంది పాలిచ్చే తల్లులు ఉన్నారన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు 97,44,438 ఉండా, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల మధ్య ఉన్న వారు 54,59,211 మంది ఉన్నారన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలు 1,77,852 మంది ఈ పథకం ద్వారా లబ్దిపొందుతున్నారన్నారు. జనవరి 2015 నుంచి జూన్ 30, 2023 వరకు 16 వందల 33కోట్ల 26లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యలక్ష్మి గొప్పగా అమలవుతుందన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. గర్భిణీలు, పిల్లలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్స్ మెడిసిన్స్ అందించి రక్తహీనతను నివారిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా ఈ పథకం అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రారంభమైన మెడికల్ కౌన్సెలింగ్ ప్రక్రియ

ఆదివారం వరకు కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌ఆప్షన్ల అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరం ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం వరకు కన్వీనర్ కోటా సీట్లకు అర్హులైన వారు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన విద్యార్థులకు కళాశాలల వారీగా ఆప్షన్లను నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. మెరిట్ జాబితా, మెడికల్ కాలేజీల వారీగా సీట్ల వివరాలను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు ప్రకటించింది. రాష్ట్రంలోని కన్వీనర్ కోటా సీట్లతోపాటు యాజమాన్య కోటా సీట్లకు కూడా దరఖాస్తులకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందుకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 12వ తేది వరకు అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. నీట్-2023లో అర్హత సాధించిన వారు యాజమాన్య కోటా సీట్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ యూనివర్సిటీ ప్రకటించింది. దరఖాస్తుల అనంతరం మెరిట్ జాబితాను ప్రకటిస్తారు. కన్వీనర్ కోటా ఫీజును పెంచకుండా యధావిధిగా కొనసాగించనున్నారు. గత బ్లాక్ పిరియడ్‌లో ఉన్న రూ. 12,000 ఫీజునే రానున్న బ్లాక్ పిరియడ్ 2023-24 నుంచి 2025-26 వరకు కొనసాగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కూడా కన్వీనర్ కోటాలో సీటు పొందిన వారు కూడా ఇదే ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవేటు, మైనారిటీ, నాన్‌మైనారిటీ, ఈఎస్‌ఐ కాలేజీలోలన ఏ కేటగిరికి చెందిన కన్వీనర్ కోటా సీట్ల ఫీజును గతంలో రూ. 60,000 ఉండగా.. రానున్న మూడేళ్లపాటు కూడా ఫీజును పెంచకుండా యథాతథంగా కొనసాగించనున్నారు.

## నేడు ఎంసెట్ కౌన్సెలింగ్ తుదివిడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

ఆదివారం వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం చేపట్టిన కౌన్సెలింగ్ తుది విడత శుక్రవారం ప్రారంభమైంది. నేడు(శనివారం) సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. ఇప్పటికే దరాఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమకు కావల్సిన కాలేజీలను ఎంపిక చేసుకోవడానికి నేటి నుంచి ఆదివారం వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 9న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఇదే ఎంసెట్-2023కి సంబంధించిన తుది విడత కౌన్సెలింగ్. ఇప్పటికే రెండు విడతల్లో కౌన్సెలింగ్ ముగియగా.. ఇది తుది విడత కౌన్సెలింగ్ అని అధికారులు ప్రకటించారు.

## ఫలక్‌నుమాలో టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూదాన్ని సర్కారు నిషేధించినా అనేకచోట్ల చాటుమాటున ఇ ది ఇంకా కొనసాగుతూనే వుంది. పాతబస్తీలోని ఫలక్‌ను మాలో ఓ ఇంట్లో జూదం ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేయగా మొత్తం తొమ్మిది మంది పేకాటరాయుళ్లు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 17,840 రూపాయలరు, 104 పేక ముక్కలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

# ఉస్మానియాలో బాలుడికి కాలేయ మార్పిడి విజయవంతం




కోలుకున్న బాలుడు, అతడి తండ్రితో ఆసుపత్రి వైద్య బృందం

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** అవయ దానంపై ప్రజలకు అనేక అపోహలు ఉన్నాయని, అవి సరికావని, జీవన్మృతుల్లో ఒకరి నుంచి సేకరించిన 9 అవయవాల ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చునని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నాగేందర్ వెల్లడించారు. ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆరేళ్ల బాలుడికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులు చేసిన కాలేయ మార్పిడి శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. కుల్కచర్ల మండలం, చెల్లాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య, యశోద దంపతుల కుమారుడు సాయి ప్రణీత్(6) రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. స్థానిక వైద్యుల సూచనల మేరకు నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లగా రోగనిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు నెల రోజుల క్రితం ఉస్మానియా ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్.మధుసూదన్ నేతృత్వంలోని వైద్యుల బృందం బాలుడికి కాలేయం దెబ్బతిన్నట్లు గుర్తించి, కాలేయ మార్పిడి అవసరమని నిర్ధారించారు. కుమారుడికి కోసం కాలేయం ఇచ్చేందుకు తండ్రి ముందుకు రావడంతో అతడి నుంచి 250 గ్రాముల కాలేయాన్ని సేకరించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, నిలోఫర్ వైద్యులు, నెఫ్రాలజీ, అనస్తీషియా తదితర విభాగాల సమన్వయంతో దాదాపు 20 గంటలపాటు శ్రమించి బాలుడికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు బి.నాగేందర్ తెలిపారు. తండ్రి, కొడుకు కోలుకోవడంతో వారిని డిశ్చార్జి చేశారు. నగరంలో ఎక్కడా చిన్న పిల్లలకు కాలేయ మార్పిడి చేసే సౌలభ్యం లేదని, ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్యుల సమన్వయంతోనే ఇది సాధ్యమయిందన్నారు. కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలకు సాధారంగా 20 యూనిట్ల రక్తం అవసరమవుతుందని, కాని ఈ బాలుడికి ఎక్కువ రక్తం అవసరం లేకుండా పోయిందని, విజయ వంతంగా కాలేయ మార్పిడి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్, పాండు నాయక్, పావని, మనీషాసహాయ్, ఆర్ఎంఒలు డాక్టర్లు శేషాద్రి, సాయిశోభా, ఎండి.రఫీ, విజయ్, భాస్కర్, నర్సింగ్ సూపరింటెం డెంట్ సుజాత రాథోడ్‌లతోపాటు అవయవదాతలు పాల్గొన్నారు. మరోసారి తమకు సాటి లేరని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు నిరూపించుకున్నారు.

# హరితహారంతో పర్యావరణ ప్రియంగా తెలంగాణ

- పెరిగిన 7.7 శాతం పచ్చదనం
- సాగు యోగ్యంగా 67 వేల ఎకరాల గిరిజన భూములు
- దేవాదాయ భూముల్లో 40శాతం ఆక్రమణ
- 6,541 గుళ్లకు ధూపదీప నైవేద్యం కింద రూ. 10,000లకు పెంపు
- అటవీ పర్యావరణ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** హరితహారంతో పర్యావరణ ప్రియంగా తెలంగాణ రూపొందినదని 2015-16లో ఈ కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి రూ.11,095 కోట్లు వ్యయంతో 283.82కోట్ల మొక్కలు నాటినామని అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మరియు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శాసనమండలిలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, రవీందర్‌రావు అడిగిన ప్రశ్నంకు సమాధానం తెలిపారు. ఇండియా స్టేట్‌ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్స్ శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగించి భారత అటవీ సర్వే చేసిన ద్వైవార్షిక మదింపు నివేదిక ముద్రించిన సమాచారం ప్రకారం 2015 నుంచి 2021 వరకు తెలంగాణలో 7.70శాతం పచ్చదనం పెరిగిందని శాస్త్రీయంగా వెల్లడైనదని ఆయన తెలిపారు. సిఎం గిరి వికాస పథకం కింద రూ.126 కోట్లు వ్యయం చేసి 23082 గిరిజనులకు సంబంధించిన 66,664.28 ఎకరాల భూమిని సాగుయోగ్యంగా చేశామని ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలో గిరిజనుల జీవనోపాధికి అటవీ ఉత్పత్తులు కూడా ప్రభుత్వం సేకరించి 4205 కుటుంబాలకు రూ.38.44 కోట్ల వారికి చెల్లించామని తెలిపారు. నిర్మల్‌లో 120 మందికి తేనే తీసేవారికి జీవనోపాధి కల్పించామని ఆయన చెప్పారు. 1161 గిరిజనులకు లబ్ది చేకూర్చే రూ.29.60 కోట్ల రూపాలతో 173 ఎం ఎస్ ఎం ఇ యూనిట్లు మంజూరు చేశామని ఆయన వివరించారు.ఇందులో రూ. 17.76 కోట్లు ట్రైకార్ సబ్సిడీ ఇచ్చింది. రూ. 8.88కోట్లు బ్యాంకు రుణం కల్పించింది. జెఎల్ జి పథకం కింద రూ 2.96 కోట్లు తొడ్పాటు కలిగించారు. ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అడిగిన ప్రశ్నకు ఇంద్రకరణ్ రెడ్డి సమాధానం ఇస్తూ దేవాదాయశాఖకు 82వేల ఎకరాల భూములు ఉండేవని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందే దేవాదాయ భూముల్లో 40శాతం మేరకు ఆక్రమణకు గురయ్యాయని ఆయన తెలిపారు,దేవాదాయశాఖకు అయితే తెలంగాణ ఏర్పాటు అయ్యాక అందులో 20,000 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 6541 దేవాలయాలకు ధూపదీపనైవేద్యం కోసం ముఖ్యమంత్రి ఇటీవల అర్చకులకు 10వేల రూపాయలు పెంచారని మంత్రి తెలిపారు.

బీరప్ప దేవాలయాలు 46 అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఇందులో 19 దేవాలయాలు 7.96 కోట్లతో నిర్మాణాలు పూర్తైయినవని ఆయన తెలిపారు. 11దేవాలయాల పనులు పురోగతిలో వున్నాయని వాటికి 2.49 కోట్లు వ్యయం చేశామని చెప్పారు. గజ్వేల్‌లో అటవీ పునర్జీవ పథకం చూసి దేశం మొత్తం ఆశ్చర్యం చెందినదని ఆయన తెలిపారు. 36 రకాల పండ్ల మొక్కలను కూడా రహదారులకు ఇరువైపులా మరియు అడువుల్లో పెంచాలని తద్వారా కోతులను వూళ్ళలోకి రాకుండా నివారణ చేయాలనే సంకల్పం వుందని ఆయన తెలిపారు.

### వెదురుకు ప్రాధాన్యత ఇవ్వండి

**కాంగ్రెస్ శాసనమండలి పార్టీ నేత జీవన్‌రెడ్డి**

హరితహారంలో వెదరు విస్తీర్ణం పెంచడంకు ప్రాధాన్యత ఇవ్వాలని దీనితో మెదర కులస్తులకు జీవనోపాధి పెంపొందిచే వీలు వుంటుందని కాంగ్రెస్ శాసనమండలి నాయకుడు టి జీవన్‌రెడ్డి అన్నారు. పచ్చదనం పర్యావరణ హితంగా వుండాలని కోతుల బెడదతో వ్యవసాయం కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల్లో, రోడ్డుకు ఇరువైపుల సీతాఫలాలు, మామిడి, చింత, రేగు, పనస, జామ అల్లనేరడి, తునికి, వంటి పండ్ల మొక్కలు పెట్టాలని ఆయన సూచించారు. ముదిరాజ్, బెస్త ఇతర కులస్తులకు ఈ పండ్ల చెట్లతో ఉపాధి కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హరితహారంలో నాటే మొక్కలు నీడను కానీ ఫలాలు కానీ ఇవ్వని పెడుతున్నారని ముఖ్యంగా కోనాకార్పస్ మొక్కల వల్ల శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం వుందని అన్నారు. కోనాకార్పస్ చెట్లను తొలగించి వాట స్థానంలో కానుగ చెట్లను నాటాలని ఆయన కోరారు. కోతులు చంపాలంటే ధైర్యం రాదు కనీసం వాటికి పునరుత్పత్తిని తగ్గించేలా చేయండి అని జీవన్‌రెడ్డి కోరారు. నిర్మల్‌లో ఒక్కటే స్టెర్‌లైజ్ కేంద్రం వుందని ఇది అన్ని కోతులకు చేయడం సాధ్యం కాదని వాటిని విస్తరించాలని కోరారు.

# ఒప్పోకు సుప్రీం ఝలక్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పేటెంట్ ఉల్లంఘన కేసులో చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఒప్పోకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నోకియా దాఖలుచేసిన ఈ కేసులో గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన మొత్తంలో 23 శాతం నగదును డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలు పాటించేందుకు ఒప్పోకు మూడు వారాలు గడువు ఇచ్చింది. పది రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. నోకియా పేటెంట్ టెక్నాలజీని వినియోగించుకునేందుకు ఒప్పో ఆ సంస్థతో 2018లో మూడేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. అయితే 5జి డివైజులకు టెక్నాలజీని వాడుకునేందుకు అనుమతి లేదు. దీనికి తోడు ఒప్పందం గడువు ముగిశాక కూడా టెక్నాలజీని ఒప్పో వినియోగించుకుందని నోకియా పేర్కొంది. ఇలా దాదాపు 7 కోట్ల డివైజులను దేశీయంగా విక్రయించినా, ఆ సంస్థ ఒక్క రూపాయి కూడా




తమకు రాయల్టీ రూపంలో చెల్లించలేదని పేర్కొంది. ఇదే విషయమై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన 23శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోర్టు ఒప్పోనుఆదేశించింది. దీనిపై ఒప్పో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నోకియా పేర్కొంటున్న మూడు పేటెంట్లలో రెండు పేటెంట్లు వేరే జురిడిక్షన్లలో రిజెక్ట్ అయ్యాయని పేర్కొంది. అయితే తమ టెక్నాలజీ ఆధారంగానే హార్డ్‌వేర్ ప్రొడక్షన్ చేపట్టిందంటూ నోకియా పేర్కొని ఒప్పో వాదనలను తిప్పి కొట్టింది. ఇప్పటికే ఐటి శాఖ, డిఆర్ఐ పరిశీలనలో ఉన్న ఒప్పో సంస్థ సొమ్ము డిపాజిట్ చేయడం ముఖ్యమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు వాదనలను సమర్థిస్తూ ఒప్పో పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చింది.

## సహారా డిపాజిటర్లకు నిధులు విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** సహారా గ్రూప్‌నకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో ప్రజలు దాచుకున్న సొమ్మును తిరిగి ఇచ్చే ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు కేంద్రం ఏర్పాటు చేసిన సహారా రిఫండ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న వారిలో 112 మంది డిపాజిటర్లకు తొలి విడతలో భాగంగా రూ.10వేలను వారి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు ఈ పోర్టల్ ద్వారా 18 లక్షల మంది రిఫండ్ కోసం నమోదు చేసుకున్నారు. సహారాకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో డబ్బు పోగొట్టుకున్న డిపాజిటర్లకు తిరిగి ఆ సొమ్ము ఇవ్వాలని ప్రధాని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. కోపరేటివ్‌ల లక్ష్యాన్ని బలోపేతం చేయాలంటే, వాటిపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం దేశ ప్రజలు కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును కాపాడడం ప్రభుత్వం బాధ్యత' అని షా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో డిపాజిటర్లు క్లెయిమ్ చేసిన మొత్తం నగదును పొందుతారని తెలిపారు.




సహారా గ్రూప్ సంస్థ సెబి వద్ద డిపాజిట్ చేసిన రూ.24చ979 కోట్ల నుంచి రూ.5వేల కోట్లను సహారా గ్రూప్ కో-ఆపరేటివ్ సొసైటీస్ డిపాజిటర్లకు చెల్లించడానికిసుప్రీం కోర్టు ఈ యేడాది మార్చిలో అనుమతిచ్చింది. ఆ మొత్తం సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ ఖాతాలో జమఅయ్యింది. ఈ మొత్తాన్ని రానున్న 9 నెలల్లో 10 కోట్ల మంది ఇన్వెస్టర్లకు తిరిగి చెల్లిస్తామని కేంద్రం అప్పట్లో తెలిపింది. ఇందులో భాగంగా గత నెల 18న అమిత్ షా రిఫండ్ పోర్టల్‌ను ప్రారంభించారు. రూ.10వేల వరకు డిపాజిట్లు చేసిన వారికి తొలుత చెల్లింపులు చేశాక క్రమంగా ఆ మొత్తాన్ని పెంచుకుంటూ వెళతామని అప్పట్లో అమిత్ షా చెప్పారు.

## ఎస్‌బిఐ లాభం రూ.16,884.29 కోట్లు

**ముంబై, ఆగస్టు 4:** ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన మొదటి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో విశ్లేషకుల అంచనాలకు మించిన పనితీరును కనబరచింది. జూన్ త్రైమాసికంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.16,884.29 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6,068.08 కోట్ల లాభం కంటే ఇది 178.24 శాతం అధికం. వరుసగా నాలుగో త్రైమాసికంలో ఇదే రికార్డు నికర లాభం. ఇది మార్కెట్ విశ్లేషకుల అంచనా కంటే అధికం. ఈ క్రమంలో నికర వడ్డీ ఆదాయం రూ.38,905 కోట్లుగా నమోదైంది. గత యేడాది కంటే ఇది 24.71 శాతం అధికం. ఇదే




క్రమంలో నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) గత యేడాది త్రైమాసికంలో 3.23 శాతం నుంచి జూన్ త్రైమాసికంలో 24 బేసిస్ పాయింట్లు పెరిగి 3.47 శాతానికి మెరుగుపడింది. అయితే మార్చి త్రైమాసికంలో ఎన్ఐఎం 3.84 శాతం కంటే 37 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇదే క్రమంలో ఎసెట్ క్వాలిటీ మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.76 శాతంగా ఉంది. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకు ఈ త్రైమాసికానికి రూ.2,501.31 కోట్ల విలువైన కేటాయింపులు చేసింది. జూన్ 30, 2022 నాటికి రూ.29,00,636 కోట్లతో పోలిస్తే స్థూల అడ్వాన్సులు 13.90శాతం పెరిగి రూ.33,03,731 కోట్లకు చేరాయని బ్యాంకు నివేదించింది. అలాగే డిపాజిట్లు 45,31,237 కోట్ల రూపాయల నుంచి 45,31,237 కోట్ల రూపాయలకు పెరిగాయి. క్రెడిట్ ఖర్చు 0.32శాతం ఉండగా, గత యేడాది ఇదే సమయంలో 0.61 శాతంగా నమోదైంది.

# వాణిజ్యం

## చమురు ధరలపై సౌదీ, రష్యా కోతల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** చమురు ధరలు మరోసారి మంటపుట్టిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొంటున్న పరిణామాలలో చమురు ధరలు వరుసగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, రష్యా విధిస్తున్న సరఫరా కోతలతో భారత్ సహా పలు దేశాల్లో చమురు ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 2శాతం మేర పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే చమురు మంట ప్రభావం భారత్‌పైనా తీవ్రంగా పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వచ్చే నెల వరకూ చమురు సరఫరాలోకోతలు విధించాలని సౌదీ అరేబియా, రష్యా తీసుకుంటున్న నిర్ణయాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతానికి సెప్టెంబరు వరకూ చమురు సరఫరా ఆంక్షలు కొనసాగించాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అయితే ఆ తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగవచ్చని అంతర్జాతీయంగా పలు దేశాలు భావిస్తున్నాయి. దీంతో భారత్‌పైనా ఈ ప్రభావం పడేలా కనిపిస్తోంది. తాజాగా ఫ్యూచర్స్ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 1.94 డాలర్లు పెరిగింది. యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడాయిల్ ధర 2.06 డాలర్లు పెరిగింది. అయితే చివరికి 81.55 డాలర్ల వద్ద స్థిరపడింది. ఇటీవల పెద్దగా ధరల్లో మార్పు లేకపోవడం వల్ల బ్రెంట్ చారిత్రాత్మక లేదా వాస్తవమైన 30 రోజుల క్లోజ్-టు-క్లోజ్ ఫ్యూచర్స్




అస్థిరత ఫిబ్రవరి 2022 నాటి కనిష్ట స్థాయికి మరింత తగ్గించింది. ఇతర చమురు మార్కెట్‌ల లో యుఎస్ డీజిల్ ఫ్యూచర్‌లు జనవరి 2023 నుంచి అత్యధికంగా 2శాతం పెరిగాయి. సౌదీ అరేబియా సెప్టెంబరు వరకూ రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ స్వచ్ఛంద చమురు ఉత్పత్తి కోతను పొడిగించనున్నట్లు తెలిపింది. దానిని అంతకు మించి పొడిగించవచ్చు లేదా కొనసాగించవచ్చని తెలుస్తోంది. సెప్టెంబరులో సౌదీ ఉత్పత్తి సుమారు 9 మిలియన్ బిపిడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో రష్యా చమురు ఎగుమతులను 3,00,000పిడి తగ్గించనున్నట్లు ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడించారు. అయితే సౌదీ, రష్యా ఇలాగే తమ చమురు సరఫరాల్లో కోతలు విధిస్తూ పోతే మాత్రం భారత్‌పై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందని అంచనా వేస్తున్నారు. అసలే వచ్చే యేడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో చమురు ధరలు పెరిగితే మాత్రం కేంద్రంలో అధికార బిజెపితో పాటు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలపై ఒత్తిడి అంతకంతకూ పెరిగే అవకాశముంది.

## సుప్రీంలో రాణా కపూర్‌కు చుక్కెదురు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఎస్ బ్యాంకు సహ-వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. దీంతో ఆయన తన బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నుంచి ఉపసంహరించుకున్నారు. అంతకుముందు రాణా కపూర్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కుదిపేసిందని న్యాయస్థానం పేర్కొంది. ఎస్ బ్యాంకు ఎటి1 బాండ్లను రిటైల్ ఇన్వెస్టర్లకు తప్పుగా విక్రయించిన కేసుకు సంబంధించి రూ.2.2 కోట్లు చెల్లించాలని గత నెలలో రాణా కపూర్‌ను సెబి ఆదేశించింది. ఆగస్టు 8లోపు ఈ మొత్తాన్ని చెల్లించని పక్షంలో ఆయనకు చెందిన స్థిర, చరాస్తుల ద్వారా ఆ మొత్తాన్ని రికవరీ చేస్తామని హెచ్చరించింది. డిహెచ్ఎఫ్ఎల్ మనీలాండరింగ్ కేసులో మార్చి 2020 నుంచి రాణా కపూర్ జైలులో ఉన్నారు. 2020లో హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రమోటర్లు రాకేష్ వాధ్వన్, ఆయన కుమారుడు సారంగ్‌లకు జారీచేసిన రూ.900 కోట్ల రుణాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాణా కపూర్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం పలు మనీ లాండరింగ్‌కు సంబంధించిన పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

## తండ్రిని మించిన తనయ ఇషా అంబానీ

**ముంబై, ఆగస్టు 4:** తండ్రికి తగ్గ తనయగా ఇషా అంబానీ సంచనాలు సృష్టిస్తోంది. పగ్గాలు చేపట్టిన తక్కువ కాలంలోనే రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దిగ్గజ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ తన వారసులకు కంపెనీల బాధ్యతలను అప్పగించిన విషయం విదితమే. ఈ క్రమంలో ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ విలువను రూ.9,26,055 కోట్లుగా నివేదిక అంచనా వేసింది. ఇషా అంబానీ నడిపిస్తున్న రిలయన్స్ రిటైల్ విలువ రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారం రూ.4,71,295 కోట్ల కంటే విలువైనదని కూడా ఆ నివేదిక వెల్లడించింది. రిలయన్స్ రిటైల్‌లో కొత్త భాగస్వామ్యాలు, విస్తరణ విషయంలో అంబానీలు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. కొన్నినెలలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ రిటైల్ విభాగం ఆఫ్‌లైన్‌స్టోర్లు, జియోమార్ట్,కొత్త కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై భారీగా పెట్టుబడి పెట్టింది. రిలయన్స్ ఎబిటా భారీగా పెరుగుదలకు డిజిటల్ రిటైల్, న్యూ ఎనర్జీ వల్ల జరిగినట్లు బ్రోకరేజ్ వెల్లడించింది. 2027 నాటికి రిలయన్స్ రిటైల్ వ్యయం రూ.18,900 కోట్లకు చేరుకుంటుందని, ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్ మొత్తం మూలధన వ్యయంలో 19శాతం వాటాను కలిగి ఉంటుందని కూడా అంచనా వేసింది. రిలయన్స్ రిటైల్‌తో పాటు కంపెనీ ఇ-కామర్స్ సెగ్మెంట్ అయిన జియోమార్ట్ ప్లాట్‌ఫారమ్‌లను 77 బిలియన్ డాలర్లు, వర్ధమాన పునరుత్పాదక ఇంధన వ్యాపారం 17 బిలియన్ డాలర్లుగా విలువ కట్టింది. ఆగస్టు 2022లో రిలయన్స్ రిటైల్ కొత్త లీడర్‌గా వారసురాలు ఇషా అంబానీని ముఖేష్ అంబానీ నియమించారు.

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో శుక్రవారం సెన్సెక్స్ 65,453.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. లాభాల పరంపర రోజంతా కొనసాగిం ది. ఇంట్రాడేలో 65,799.27 వద్ద గరిష్టానికి చేరిన సెన్సెక్స్, చివరికి 480.57 పాయింట్లు లాభపడి 65,721.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 135.35 పాయింట్లు పెరిగి 19,517 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఎన్టీపిసి, మారుతి సుజుకి, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol & AGS 1.0L & 1.2L- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative Visualization. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. Black Glass Shade on the vehicle is due to the lighting effect. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st August 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14